thechurakalu@gmail.com
www.churakalu.com
editor@churakalu.com

RNI. NO. TEL TEL/2006/16536
Postal Regd. No. H/KAR/90/06-08

# చురకలు

సాయంకాల దినపత్రిక

Published from Karimnagar, Hyderabad, Adilabad, Warangal

సంపుటి - 20 సంచిక - 339 కరీంనగర్ శనివారం, 14 ఫిబ్రవరి 2026 ఎడిటర్ - మొహ్మద్ ఇమ్రాన్ పేజీలు - 12 + 8 జిల్లా అనుబంధం వెల - 1.00

### ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదు.. బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్

శ్రీనగర్: ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా తీవ్రస్థాయిలో సమాధానమిస్తామని సరిహద్దు భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ అశోక్ యాదవ్ తెలిపారు. శ్రీనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎల్‌ఓసీ వెంబడి పలు లాంచిం గ్ ప్యాడ్లు, ఫార్వార్డ్ లొకేషన్లను ధ్వంసం చేశామని, అయితే కొన్ని యథాతథంగా ఉన్నాయని చెప్పారు. ఉగ్రవాదులు ఇప్పటికీ అక్కడ ఉన్నట్టు చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆర్మీ, సరిహద్దు భద్రతా దళాలు పాకిస్థాన్ లోని అనేక లాంచింగ్ ప్యాడ్లు, ఫార్వార్డ్ లొకేషన్లపై విరుచుకుపడి ధ్వంసం చేశాయి. అయితే కొన్ని మాత్రం ఎల్‌ఓసీ వెంబడి అలాగే ఉన్నాయి. కొందరు ఉగ్రవాదులు అక్కడ సంచారం సాగిస్తున్నారు. అయితే ఉగ్రవాదులు ఎలాంటి చొరబాటు యత్నాలు చేసినా వాటిని తిప్పికొడ తాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, పాకిస్థాన్ ఎలాటి దుస్సాహసానికి పాల్పడినా చాలా తీవ్రమైన స్పందన ఉంటుంది' అని అశోక్ యాదవ్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కొత్త తలనొప్పి..

## మద్దతు ఇచ్చేందుకు ఇండిపెండెంట్ల...

# గొంతెమ్మ కోర్కెలు!




హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి. ఆ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఓటర్లు అటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా.. ఇటు బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోవడంతో.. సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ మున్సిపాలిటీల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు ఇప్పుడు తప్పనిసరిగా మారింది. తమ మద్దతు అవసరం కావడంతో.. స్వతంత్ర అభ్యర్థులకు భారీగా డిమాండ్ నెలకొంది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, మరీ ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ మద్దతు కావాలంటే.. తామే మున్సిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చుంటామని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆయా పార్టీలు తలలు పట్టుకుంటున్నాయి. ఇన్ని రోజులు తమ పార్టీ కోసం పనిచేసి.. తమ పార్టీ గుర్తు మీద ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్లుగా గెలిచిన వారిని కాదని.. ఇప్పుడు మద్దతు తెలిపిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎలా కట్టబెడతామని అయోమయంలో పడ్డాయి. అంతేకాకుండా ఒకవేళ వారికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని అప్పగించినా.. ఆ తర్వాత తమ పార్టీ నుంచి జంప్ అయితే పరిస్థితి ఏంటి అనేది కూడా ఆలోచన చేస్తున్నాయి. అంతమందిని గెలిపించుకున్నా.. మెజార్టీ మార్కును అందుకోకపోవడంతో.. ఆయా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా మారింది. దాదాపు ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా 12 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా అభ్యర్థులను కొనుగోలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 11 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ధీటుగా ప్రచారం చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్.. తన సీటులో గెలుపొందారు. అలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు.. బీఆర్ఎస్ 7 వార్డులు, బీజేపీ 3 వార్డులు.. ఒక వార్డులో బీఎస్పీ విజయం సాధించాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గాదె వెంకటేష్ మద్దతు కీలకంగా మారింది. దీంతో ఆయనను ఒప్పించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నాలు చేయగా.. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తనకు ఏ పార్టీ ఇస్తే వారికే తాను మద్దతు తెలుపుతానని గాదె వెంకటేష్ తేల్చి చెప్పడంతో పార్టీలకు పెద్ద షాక్ తగిలినట్లయింది. మరోవైపు.. జనగామ మున్సిపాలిటీలోనూ ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాన వార్డుల్లో విజయం సాధించగా.. 15వ వార్డులో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పాండు మద్దతు రెండు పార్టీలకు కీలకంగా మారింది. దీంతో అతడి మద్దతు పొందేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు ఘర్షణకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది. అయితే తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటేనే ఏ పార్టీకైనా మద్దతు పలుకుతానని చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు.




న్యూఢిల్లీ: భారత రక్షణ రంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధి లో వైమానిక ముప్పును సమర్ధవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది.

## బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయం.. తారిఖ్ రెహ్మాన్‌కు మోదీ అభినందనలు




న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ మూడింట రెండు వంతుల సీట్లు గెలుచుకొని ఘన విజయం సాధించింది. 299 పార్లమెంటు స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మిత్రపక్షాలతో కలిపి 212 స్థానాల్లో గెలుపు సాధించినట్టు బీఎన్‌పీ ప్రకటించింది. దీంతో బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్‌పీ ఘనవిజయం సాధించడంతో తారిఖ్ రెహ్మాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది నిర్ణయాత్మకమైన గెలుపుగా అభివర్ణించారు. రెహ్మాన్ నాయకత్వంపై ప్రజలు విశ్వాసం కనిపించారనడానికి బీఎన్‌పీ ఘన విజయం నిదర్శనమని, రెహ్మాన్‌తో కలిసి పనిచేయడానికి, ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాల దిశగా రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు తాము ఎదురు చూస్తున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. బంగ్లా పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్‌పీతో పాటు ఎన్నికల బరిలో పోటీపడిన జమాతే-ఇ-ఇస్లామి సారథ్యంలోని 11 పార్టీల కూటమి 70 సీట్లు గెలుచుకుని అధికారానికి దూరంగా ఉండిపోయింది. బీఎన్‌పీ సారథ్యంలోని కూటమి ఘనవిజయంతో బంగ్లాదేశ్ తదుపరి ప్రధాని తారిఖ్ రెహ్మాన్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 17 ఏళ్ల ప్రవాసం తరువాత గత డిసెంబర్‌లో స్వదేశానికి వచ్చిన రెహ్మాన్ గెలుపుదిశగా పార్టీని నడిపించారు. తాను పోటీ చేసిన ఢాకా-17, బోగ్రా-6 నియోజకవర్గాలు రెండిట్లోనూ భారీ మెజారిటీతో ఆయన విజయం సాధించారు.

బీఎన్‌పీ కూటమి అధికారంలోకి వస్తే రెహ్మాన్ తదుపరి ప్రధానమంత్రి అవుతారని ఆ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. బీఎస్‌పీ ఘన విజయంతో 18 నెలలుగా బంగ్లాలో అధికారంలో ఉన్న మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి తెరపడింది. బీఎన్‌పీ గెలుపుతో ఆ పార్టీ కార్యకర్తలు విజయ సంబరాలు జరుపుకొంటున్నారు. మసీదుల్లో ప్రత్యేక కృతజ్ఞతా ప్రార్థనలు జరుగుతున్నాయి.

# జమిలి దిశగా అడుగులు!

## నియోజకవర్గాల పెంపుకు కూడా ముహూర్తం ఫిక్స్!!

# ఢిల్లీ మార్క్ రాజకీయం..!!




జమిలి ఎన్నికల పై స్పష్టత వచ్చింది. ముహూర్తం దాదాపు ఫిక్స్ అయింది. నియోజకవర్గాల పెంపు పైనా ఢిల్లీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సీట్లలో మహిళా రిజర్వేషన్ అమలుకు కేంద్రం సిద్ధమైంది. జనగణన పూర్తవుతూనే బీజేపీ మార్క్ ప్లాన్ అమలు దిశగా కసరత్తు జరుగుతోంది. దీంతో, తెలంగాణలో 2028 చివర్లో జరగాల్సిన ఎన్నికల షెడ్యూల్ మారనుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు కేంద్రం తాజా లెక్కలతో కొత్త రాజకీయం తెర మీదకు రానుంది. హోరా హోరా పోరు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో.. వచ్చే ఎన్నికల పై పార్టీల్లో కొత్త టెన్షన్ మొదలైంది. కేంద్రం సంచలన నిర్ణయాలకు సిద్దం అవుతోంది. కొంత కాలంగా జరగుతున్న జమిలి ఎన్నికల నిర్వహణ పైన ఒక నిర్ణయానికి వచ్చింది. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లోనే జమిలి బిల్లును ప్రవే పెట్టేందుకు కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉంది. ఈ మేరకు కేంద్రం నుంచి సంకేతాలు అందుతున్నాయి. తాజాగా సీఎం రేవంత్ సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. 2029లో జమిలి ఎన్నికలు జరగడం ఖాయమని.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సైతం అప్పుడే ఉంటాయని పేర్కొన్నారు. దీనివల్ల తాను ఐదున్నరేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని.. తనకు ఆరు నెలలు సీఎం పదవి బోనస్ అని చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కచ్చితంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉంది. దీని ద్వారా తెలంగాణలో 34, ఏపీలో 50 అసెంబ్లీ సీట్లు పెరగనున్నాయి.

**బీజేపీ మార్క్ రాజకీయం...** జమిలి ఎన్నికల కు సాంకేతిక అడ్డంకులు లేకపోతే... 2029 లోనే జరిగేలా కేంద్రం ప్లాన్ చేస్తోంది. దీంతో, ఏపీలో ఎన్నికల షెడ్యూల్ లో ఎలాంటి మార్పు ఉండదు. అయితే.. లోక్ సభ నియోజక వర్గాలను సైతం పునర్విభజన కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల మేరకు సీట్ల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. 2029 ఎన్నికలు బీజేపీ నాయకత్వానికి జీవన్మరణ సమస్య కావటంతో.. పక్కా వ్యూహాత్మకంగా ఈ నిర్ణయాల అమలు ద్వారా ఎన్నికలకు వెళ్లేందుకు సిద్దం అవుతున్నట్లు సమాచారం. ఇక.. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రెండు రాష్ట్రాల్లోని ప్రతీ పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. అదే విధంగా మహిళలకు లోక్ సభ సీట్లు ప్రత్యేకంగా రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెలలో ప్రారంభం కానున్న జనగణన పూర్తి అయిన తరువాత ఖరారు చేసే లెక్కల ఆధారంగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న వేళ.. కేంద్రం తాజా ప్రణాళికలు.. రాజకీయ లెక్కలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్నాయి.




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ముఖ్యమంత్రిని అభినందించిన ప్రియాంక

ఢిల్లీ, ఫిబ్రవరి 13 : దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. హస్తినలో సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా సాగుతోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు నేతలతో రేవంత్ సమావేశమవుతున్నారు. ఇవాళ(శుక్రవారం) ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయంపై చర్చ జరిగింది.

**మున్సిపల్ ఎన్నికల విజయంపై హర్షం..** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ సాధించిన విజయంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పార్టీకి వచ్చిన మద్దతు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయంతో పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం నెలకొన్నదని, భవిష్యత్తు ఎన్నికల కోసం ఇది బలమైన పునాది అని ఆమె అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రియాంక గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. పార్టీ శ్రేణులతో సమన్వయం, ఎన్నికల వ్యూహరచన, స్థానిక స్థాయిలో బలమైన ప్రచారం ఇవి విజయానికి దోహదపడ్డాయని ఆమె అభిప్రాయపడ్డారు.

**సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ..** ఈ సందర్భంగా సీఎం రేవంత్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రియాంక గాంధీకి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్లే పట్టణ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావడం, పారదర్శక పాలన అందించడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా ఉన్నారని ఆయన వివరించారు.

**కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి...** ఈ భేటీలో తెలంగాణలో హస్తం పార్టీ బలోపేతం కావడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ శక్తిని మరింత పెంచే దిశగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ విజయవంతమైన పాలన కొనసాగించేందుకు కేంద్ర నాయకత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. మున్సిపల్ ఎన్నికల విజయంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచినట్లు సంకేతాలు అందుతున్నాయి. మొత్తంగా, ఢిల్లీలో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని నింపినట్లుగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.




## ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ?

సూర్యాపేట, ఫిబ్రవరి 13 : తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఒక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓ పెన్షనర్ తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం న్యాయం చేయాలని కోరుతూ ఓ లేఖను బ్యాలెట్ బాక్స్‌లో వేయడం సంచలనంగా మారింది. ఈ ఘటన సూర్యాపేట పట్టణంలోని 47వ వార్డులో చోటుచేసుకుంది. ఓటింగ్‌లో పాల్గొన్న ఓ వ్యక్తి తన ఓటుతో పాటు ఒక లేఖను కూడా బ్యాలెట్ బాక్స్‌లో వేయడం ఎన్నికల సిబ్బందిని ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ.?' అని ఆ లేఖలో ప్రశ్నించడం జరిగింది. తనకు న్యాయంగా రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు ఇప్పటికీ అందలేదని.. సదరు వ్యక్తి లేఖ ద్వారా ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

**ఆ చిట్టీలో ఏముందంటే.?...** బ్యాలెట్ బాక్స్‌లో బయటపడిన లేఖలో పెన్షనర్ తన సమస్యలను వివరంగా ప్రస్తావించినట్లు సమాచారం. తన ఉద్యోగ జీవితమంతా ప్రభుత్వానికి సేవలు అందించినప్పటికీ, రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన గ్రాట్యుటీ, పెన్షన్ బకాయిలు, ఇతర ప్రయోజనాలు ఇంకా అందలేదని పేర్కొన్నారు. ఎన్నిసార్లు అధికారులను కలిసినా.. సరైన స్పందన రాలేదని, ఫిర్యాదులు చేసినా పరిష్కారం కాలేదని లేఖలో పేర్కొన్నారు. తన సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలని, తనలాంటి వారు ఎందరో పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేయడం ప్రజాస్వామ్య హక్కు అయినప్పటికీ, అదే సమయంలో తన బాధను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు సమాచారం.

**ఎన్నికల కేంద్రంలో కలకలం..** సూర్యాపేటలోని 47వ వార్డులో ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాధారణంగా ఓటర్లు బ్యాలెట్ పేపర్ లేదా ఈవీఎం ద్వారా ఓటు వేస్తారు. అయితే ఈ సందర్భంలో ఓ లేఖ బ్యాలెట్ బాక్స్‌లో కనిపించడం ఎన్నికల సిబ్బందికి షాక్‌కు గురిచేసింది. ఈ విషయం బయటకు రావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎన్నికల ప్రక్రియలో ఇలాంటి సంఘటనలు అరుదుగా జరుగుతాయని, అయితే ఈ ఘటన ద్వారా ఓ వ్యక్తి ఆవేదన బయటపడిందని పలువురు భావిస్తున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై పెన్షనర్ ప్రశ్న....** లేఖలో ప్రత్యేకంగా 'కాంగ్రెస్ ప్రభుత్వం' అనే పదాలు ఉండటంతో ఇది రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న Indian National Congress ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ ఆ వ్యక్తి ప్రశ్నించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఆలస్యమెందుక జరుగుతోందో స్పష్టతనివ్వాలని, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తన సమస్య వ్యక్తిగతమైనదే అయినప్పటికీ, వేలాది మంది ఉద్యోగ విరమణ చేసినవారికి ఇదే పరిస్థితి ఉందని లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

**సోషల్ మీడియాలో వైరల్..** ఈ లేఖ బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. 'బ్యాలెట్ బాక్స్‌లో లేఖ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం వినూత్న నిరసన, పెన్షనర్ ఆవేదన వంటి కామెంట్లను సోషల్ మీడియాలో పలువురు పోస్టు చేయడం వైరల్ అయ్యాయి. కొందరు నెటిజన్లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుండగా, మరికొందరు పెన్షనర్ ధైర్యాన్ని ప్రశంసిస్తున్నారు.

**పెన్షనర్లలో పెరుగుతున్న అసంతృప్తి...** తెలంగాణలో ఇటీవలి కాలంలో పలు విభాగాల ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గ్రాట్యుటీ, కమ్యూటేషన్, పెన్షన్ రివిజన్, అరియర్స్ వంటి అంశాల్లో ఆలస్యం జరుగుతోందని పలువురు పేర్కొంటున్నారు.




## సీఎం రేవంత్ ఇలాకా కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం

తెలంగాణ రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఈ రోజు(శుక్రవారం 13-02-2026) ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ.. తెలంగాణలోని అత్యధిక మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. కొడంగల్ మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ ఏకంగా 10 స్థానాలను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కేవలం ఒక్కో వార్డు కే పరిమితం కాగా, ముఖ్యమంత్రి సొంత గడ్డపై కాంగ్రెస్ భారీ మెజారిటీ సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఓటర్లు నీరాజనం పట్టారని ఈ ఫలితం స్పష్టం చేస్తోంది. ఇదిలా ఉంటే రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మాత్రం అధికార కాంగ్రెస్ కు షాక్ తగిలింది. హోరాహోరీగా సాగిన ఎన్నికల పోరులో మెజారిటీ వార్డులను గెలుచుకుని ఇక్కడ గులాబీ జెండాను ఎగురవేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, ఇబ్రహీంపట్నం వంటి కీలక పట్టణాల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం గమనార్హం. మొత్తంగా మధ్యాహ్నం వరకు వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ మెజారిటీ మున్సిపాలిటీలపై పట్టు సాధించే దిశగా సాగుతుండగా, బీఆర్ఎస్ కొన్ని కీలక స్థానాల్లో తన ఉనికిని చాటుకుంది.




జోగులాంబ గద్వాల జిల్లా: తెలంగాణలో 116 మున్సిపల్, 7 కార్పొరేషన్ల ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నువ్వా.. నేనా అంటూ ముందంజలో సాగుతున్నారు. అయితే జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో మాత్రం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సత్తా చాటింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలిపిన ఫార్వర్డ్ బ్లాక్.. 10 వార్డులకు గానూ ఏకంగా 8 వార్డులు కైవసం చేసుకుంది. దీంతో మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ సొంతమైంది. మరో రెండు స్థానాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానం చొప్పున గెలుచుకున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా.. నల్గొండలో క్లీన్ స్వీప్




నల్గొండ, ఫిబ్రవరి 13: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇప్పటికే అన్ని జిల్లాల్లోనూ అత్యధిక స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. ఇక, నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. 6 స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది.

**కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసిన 6 మున్సిపాలిటీలు...** చండూరు మున్సిపాలిటీ, చిట్యాల మున్సిపాలిటీ, దేవరకొండ మున్సిపాలిటీ, హాలియా మున్సిపాలిటీ, మిర్యాలగూడ మున్సిపాలిటీ, నందికొండ మున్సిపాలిటీ.

## సిరిసిల్లలో ఎగిరిన బీఆర్ఎస్ జెండా




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 13: సిరిసిల్ల మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో మొత్తం 39 వార్డులు ఉండగా.. 27 వార్డులను బీఆర్ఎస్ దక్కించుకుంది. బీజేపీ 5 వార్డుల్లో, కాంగ్రెస్ 6 వార్డుల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

**గెలుపొందిన అభ్యర్థులు...** 1వ వార్డు: బీఆర్ఎస్ - బూర బాలరాజు 2వ వార్డు: బీఆర్ఎస్ - వేముల రాములు 3వ వార్డు: బీఆర్ఎస్ - జిందం కళా 4వ వార్డు: కాంగ్రెస్ - లాయక్ సుల్తానా 5వ వార్డు: బీఆర్ఎస్ - దార్నం అరుణ 6వ వార్డు: బీఆర్ఎస్ - దూడం రజని 7వ వార్డు: బీజేపీ - ఎర్రం వెంకట్రాజం 8వ వార్డు: బీఆర్ఎస్ - లింగంపల్లి భాగ్యలక్ష్మి 9వ వార్డు: బీఆర్ఎస్ - దొంతినేని కళ్యాణి 10వ వార్డు: ఇండిపెండెంట్ - బొల్గం వైష్ణవి 11వ వార్డు: బీజేపీ - మామిడాల మహేశ్ 12వ వార్డు: బీఆర్ఎస్ - మొగిలి నాగరాజు 13వ వార్డు: బీఆర్ఎస్ - బుర్ర నారాయణ 14వ వార్డు: కాంగ్రెస్ - వెంగళ లీల 15వ వార్డు: బీఆర్ఎస్ - కూర లావణ్య 16వ వార్డు: బీఆర్ఎస్ - గుడ్లు శ్రీనివాస్ 17వ వార్డు: బీఆర్ఎస్ - గుండ్లపల్లి నీరజ 18వ వార్డు: బీజేపీ - మేర్గు మంజుల 19వ వార్డు: కాంగ్రెస్ - బొద్దుగా శ్రీనివాస్ 20వ వార్డు: బీఆర్ఎస్ - సాగాల హరిప్రసాద్ 21వ వార్డు: బీఆర్ఎస్ - ఎలుక వెంకటేశం 22వ వార్డు: కాంగ్రెస్ - ఎల్.గంగరాజు 23వ వార్డు: కాంగ్రెస్ - ఆడెపు చంద్రకళ 24వ వార్డు: బీఆర్ఎస్ - బుర్ర మల్లికార్జున్ 25వ వార్డు: బీఆర్ఎస్ - బింగి రాంబాబు 26వ వార్డు: బీఆర్ఎస్ - నెల్లుట్ల నరేశ్ 28వ వార్డు: బీఆర్ఎస్ - అడిశర్ల రూపా 29వ వార్డు: బీఆర్ఎస్ - గెంట్యాల శ్యామల 30వ వార్డు: బీఆర్ఎస్ - మంచె రేణుక 31వ వార్డు: బీఆర్ఎస్ - పాశికంటి రమ్య 32వ వార్డు: కాంగ్రెస్ - కూరపాటి శ్రీశైలం 33వ వార్డు: బీజేపీ - కొండ వర్షిణి 35వ వార్డు: బీఆర్ఎస్ - బత్తుల రమేశ్ 36వ వార్డు: బీఆర్ఎస్ - కల్లూరి రేణుక 37వ వార్డు: బీజేపీ - ఊరగొండ లక్ష్మి 38వ వార్డు: బీఆర్ఎస్ - రిక్కుమల్లె రజిత 39వ వార్డు: బీఆర్ఎస్ - ఆకుల కృష్ణ.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ముందు ఇండిపెండెంట్ 'డిమాండ్'

జనగామ, ఫిబ్రవరి 13: తెలంగాణలోని జనగామ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫలితాలు సమానంగా రావడంతో, స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు మద్దతు కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నడుస్తోంది. ఇరు పార్టీల నాయకులు స్వతంత్ర అభ్యర్థి పాండును తమ వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాటలు జరిగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని.. పరిస్థితి దిగజారకుండా ఇరు పక్షాలను చెదరగొట్టారు. దీంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. అయితే స్వతంత్ర అభ్యర్థి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతిస్తానంటూ పాండు స్పష్టం చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థి డిమాండ్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.




## నాలుగు నెలలు వరుస ముహూర్తాలు.. 19 నుంచి పెళ్లి సందడి

అమరావతి : ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక వివాహాలు జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి.


మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరిలో 19, 20, 21, 24, 25, 26, మార్చిలో 1, 3, 4, 7, 8, 9, 11, 12, ఏప్రిల్‌లో 15, 20, 21, 25, 26, 27, 28, 29, మేలో 1, 3, 5, 6, 7, 8, 13, 14, 21, 22, 23, 24, 25, 26, 27, 29 తేదీల్లోను ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.

**మౌఢ్యమితోనే ముహుర్తాలు లేవు..** మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. - **మేడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి**

చురకలు



# నవ్వుల రారాజు రాజబాబు - ఫిబ్రవరి 14...రాజబాబు వర్ధంతి



పుణ్యమూర్తుల అప్పలరాజు అనగానే ఎవరా అని ఆలోచించవచ్చు. రాజబాబు అంటే హాస్య నటునిగా తెలియని తెలుగు వారుండరు. రేలంగి, రమణారెడ్డి తరవాత అంతకు మించిన ప్రేక్షక ఆదరణ పొందిన నటునిగా గుర్తింపు పొందారు. తెలుగు సినిమా చరిత్రలోనే అత్యంత గొప్ప హాస్య నటుల్లో ఒకరు రాజబాబు. రెండు దశాబ్దాల తక్కువ వ్యవధిలో ఆయన శిఖర స్థాయిని అందుకున్నారు. దాదాపు 600 చిత్రాల్లో నటించిన రాజబాబు.. తెలుగు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తారు. అప్పట్లో ఆయన దక్షిణాదిన అత్యంత డిమాండ్ ఉన్న కమెడియన్లలో ఒకరు. రోజుకు రెండు మూడు షిఫ్టుల్లో విరామం లేకుండా పని చేసిన ఘనత ఆయనది. తెలుగు చలనచిత్ర రంగంలో రెండు దశాబ్దాలు హాస్యనటునిగా వెలిగిన రాజబాబు (అక్టోబరు 20, 1935 – ఫిబ్రవరి 14, 1983) "శతాబ్దపు హాస్య నటుడి"గా ప్రసంశలు అందుకొన్న గొప్ప వ్యక్తి. అక్టోబరు 20, 1935 తేదీన పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం లో పుట్టిన రాజబాబు పూర్తి పేరు పుణ్యమూర్తుల అప్పలరాజు. తల్లిదండ్రులు శ్రీ పుణ్యమూర్తుల ఉమామహేశ్వర రావు , శ్రీమతి రవణమ్మ. నిడదవోలు లోని పాఠశాల చదువు చదువుతూనే బుర్రకథ నేర్చుకోవడానికి శ్రీ అచ్యుత రామయ్య గారి దగ్గర చేరారు. ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత ఉపాధ్యాయ శిక్షణ కోర్సు ముగించి తెలుగు ఉపాధ్యాయునిగా కొద్దికాలం పని చేశారు. ఉపాధ్యాయునిగా పనిచేసేటప్పుడే నాటకాలలో పాలుపంచు కొనేవారు. రాజబాబు డిసెంబరు 5, 1965 తేదీన లక్ష్మీ అమ్మలు ను వివాహమాడాడు. వారికి నాగేంద్రబాబు, మహేశ్ బాబు అనే ఇద్దరు సంతానం కలిగారు. ఒక సారి నాటకంలో రాజబాబును చూసిన గరికపాటి రాజారావు (పుట్టిల్లు సినిమా దర్శకుడు) సినిమాలలో చేరమని ఉత్సాహ పరిచారు. దాంతో చెప్పా చెయ్యకనే ఫిబ్రవరి 7, 1960 రోజున మద్రాసు చేరుకొన్నారు. పూట గడవడానికి హాస్య నటుడు అడ్డాల నారాయణరావు పిల్లలకు ప్రైవేటు చెప్పేవారు. కొన్నాళ్ళ తరువాత అడ్డాల నారాయణరావు రాజబాబుకి సమాజం సినిమాలో అవకాశం కల్పించారు. మొదటి సినిమా తరువాత "తండ్రులు-కొడుకులు","కులగోత్రాలు","స్వర్ణగౌరి","మంచి మనిషి" మొదలగు చిత్రాలలో అవకాశాలు వచ్చాయి. స్వర్ణగౌరి చిత్రానికి గాను 350 రూపాయలు మొట్టమొదటి పారితోషికంగా స్వీకరించారు. మొదటి చిత్రం విడుదల తరువాత వచ్చిన చిన్న చిన్న పాత్రలలో నటిస్తూనే "కుక్కపిల్ల దొరికిందా", "నాలుగిళ్ళ చావిడి", "అల్లూరి సీతారామరాజు" మొదలగు నాటకాలు వేశారు. జగపతి ఫిలింస్... వి.బి.రాజేంద్రప్రసాద్ చిత్రం "అంతస్తులు" చ్రిత్రంలో నటించినందుకు గాను మొట్ట మొదటి సారిగా పెద్దమొత్తం 1300 రూపాయల్ని పారితోషికంగా పొందారు. ఇక వెనక్కు తిరిగి చూసుకో వలసిన అవసరం లేకుండా వరుసగా నిర్మాణ సంస్థలు నిర్మించిన ఎన్నో చిత్రాలలో నటించారు. ఆకాశ రామన్న, సతీ శబరి, ప్రచండ భైరవి, సత్య హరిశ్చంద్ర, సంగీత లక్ష్మి, పరమానందయ్య శిష్యుల కథ, ఉమ్మడి కుటుంబం, విచిత్ర కుటుంబం లాంటి చిత్రాలలో నటించారు. రాజబాబుకు జంటగా లీలా రాణి, మీనా కుమారి, ప్రసన్న రాణి, గీతాంజలి లాంటి వారు నటించినా, ప్రేక్షకాదరణ పొందిన జోడీ మాత్రం రమాప్రభ అని చెప్పాలి. ఇద్దరు అమ్మాయిలు, ప్రేమనగర్, ఇల్లు ఇల్లాలు, పల్లెటూరి బావ, సెక్రెటరి, జీవన జ్యోతి, కార్తీక దీపం, అడవి రాముడు, సోగ్గాడు లాంటి చిత్రాలు రాజబాబు – రమాప్రభ జోడీకి మంచి హాస్య జంటగా పేరు తెచ్చాయి. రాజబాబు తాతా మనవడు, పిచ్చోడి పెళ్ళి, తిరుపతి, ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు లాంటి సినిమాలలో హీరోగా నటించారు. ఈ సినిమాలలో ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు సినిమాలను స్వయంగా బాబ్ ఉ బాబ్ ప్రొడక్షన్స్ అన్న నిర్మాణ సంస్థ పేరుతో నిర్మించారు. సినిమాలో ప్రేక్షకులను తన అద్భుత నటనతో కడుపుబ్బ నవ్వించిన రాజబాబు నిజ జీవితంలో గొప్ప తాత్విక ఆలోచనలు గలవారు. ప్రతి ఒక్క సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా పాతతరం నటుల్ని, నటీమణుల్ని సత్కరించే వాడు. ప్రత్యేకంగా హాస్యంలో తనకు స్ఫూర్తిని ఇచ్చిన బాలకృష్ణను సత్కరించారు. రాజబాబుచే సత్కారం పొందిన వారిలో ఇంకా డా. శివరామ కృష్ణయ్య, సూర్యకాంతం, సావిత్రి, రేలంగి మొదలగు ప్రముఖులు ఉన్నారు. ఎన్నో సంస్థలకు ఎన్నెన్నో విరాళాలిచ్చిన దాత రాజబాబు. రాజమండ్రిలో చెత్తా చెదారం శుభ్రపరిచే వాళ్ళకు అదే ఊరిలో దానవాయి పేటలో భూమి ఇచ్చారు. అంతే కాక కోరుకొండలో జూనియర్ కాలేజీ కట్టించారు. దాని పేరు కూడా ఆయన పేరు మీదే "రాజబాబు జూనియర్ కళాశాల"గా ఉంది. వరుసగా ఏడు సార్లు ఫిలింఫేర్ అవార్డు పొందిన మొట్ట మొదటి హాస్య నటుడు రాజబాబు. ఆయన జీవితంలో మొత్తం తొమ్మిది ఫిలింఫేర్ అవార్డులు, మూడు నంది బహుమతులు, ఎన్నెన్నో అవార్డులు రివార్డులూ పొందారు. "చెన్నై ఆంధ్రా క్లబ్బు" వారు వరుసగా ఐదు సంవత్సరాలు "రోలింగ్ షీల్డు"ని ప్రధానం చేసారు. అంతే కాక శతాబ్దపు హాస్య నటుడిగా అవార్డు పొందారు. రాజబాబుకు ఘంటసాల పాటలంటే ఎంతో ఇష్టం. మహా శివరాత్రి రోజు, ఘంటసాల వర్ధంతి అయిన ఫిబ్రవరి 11 రోజున మొత్తం ఘంటసాల పాటలు వింటూనే ఉన్నారు. అదే రోజు రాత్రి గొంతులో ఏదో ఇబ్బంది వచ్చి హైదరాబాదు లోని థెరెసా ఆసుపత్రిలో చేరాడు. ఆ ఆసుపత్రి లోనే ఫిబ్రవరి 14, 1983 రోజున తెలుగు సినీ అభిమానుల్ని శోక సముద్రంలో ముంచి స్వర్గస్తుడయారు. అనుకరించడానికి అసాధ్యమైన ప్రత్యేకమైన శైలి రాజబాబుది. ఆయన మరణంతో తెలుగు చిత్రసీమకు కలిగిన లోటు ఎప్పటికి తీర్చలేనిది. **రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# వాలంటైన్ డే: భావోద్వేగాల నుంచి వ్యాపార ప్రపంచం వరకు


## ప్రేమోత్సవం: సంప్రదాయం నుంచి ఆధునిక సంస్కృతి వరకు.....




ప్రేమ అనే భావన మానవ నాగరికతంతా వ్యాపించిన శాశ్వత అనుభూతి. కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, స్నేహ సంబంధాలు, సామాజిక అనుబంధాలు–ఇవన్నింటికీ ప్రేమే పునాది. ఈ ప్రేమను ప్రత్యేకంగా స్మరించుకునే రోజు ప్రపంచవ్యాప్తంగా "వాలంటైన్ డే"గా గుర్తింపు పొందింది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న జరుపుకునే ఈ దినోత్సవం కేవలం యువజనోత్సాహానికి పరిమితమైన పండుగ కాదు; ఇది చరిత్ర, మతం, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ, ఆధునిక సామాజిక సంబంధాల మధ్య ఏర్పడిన ఆసక్తికరమైన పరిణామాల సమాహారం. వాలంటైన్ డే వెనుక ఉన్న పూర్వాపరాలను పరిశీలిస్తే, ఇది అనేక శతాబ్దాల చారిత్రక పరిణామాల ఫలితమని స్పష్టమవుతుంది. వాలంటైన్ డే మూలాలు ప్రాచీన రోమన్ చరిత్రలో కనిపిస్తాయి. ఈ దినానికి సంబంధించి ప్రముఖంగా వినిపించే కథనం క్రైస్తవ మతగురువైన ెుఖఅత్ ఖశ్రీవత్ఱఅవ జీవితానికి సంబంధించినది. క్రీస్తు శకం మూడవ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యంలో సైనికులకు వివాహం నిషేధించబడిందనే కథనం ప్రసిద్ధి. యువకులు వివాహం చేసుకుంటే యుద్ధస్ఫూర్తి తగ్గుతుందని భావించిన పాలక వర్గం ఆంక్షలు విధించిందని చెబుతారు. ఈ పరిస్థితుల్లో ప్రేమికులకు రహస్యంగా వివాహాలు జరిపించినందుకు వాలంటైన్‌కు శిక్ష విధించబడిందనే గాథ విస్తృతంగా ప్రచారంలో ఉంది. చారిత్రక ఆధారాలపై పరిశోధనలు చూస్తే, కథనం పూర్తిగా పురాణగాథలా ఉన్నప్పటికీ, ప్రేమకు అంకితమైన ఒక క్రైస్తవ మతపెద్దను స్మరించుకునే సంప్రదాయం మాత్రం యూరప్‌లో బలంగా ఏర్పడింది. ఈ దినోత్సవానికి మతపరమైన గుర్తింపు లభించడంలో Pope Gelasius I కీలక పాత్ర పోషించినట్టు చరిత్రకారులు పేర్కొంటారు. ఐదవ శతాబ్దంలో ఫిబ్రవరి మధ్యలో జరుపుకునే కొన్ని ప్రాచీన రోమన్ ఉత్సవాలకు ప్రత్యామ్నాయంగా ప్రేమ, పవిత్రత, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే దినంగా ఈ రోజును గుర్తించినట్లు చారిత్రక రచనల్లో సూచనలు కనిపిస్తాయి. ప్రాచీన రోమన్ సమాజంలో వసంతఋతువు ఆరంభాన్ని సూచించే ఉత్సవాలు, సంతానోత్పత్తి ప్రతీకలు, సామూహిక వేడుకలు ఉండేవి. కాలక్రమేణా అవి క్రైస్తవ సంస్కృతితో మిళితమై కొత్త అర్థాన్ని సంతరించుకున్నాయి. మధ్యయుగ యూరప్‌లో ప్రేమను కవిత్వం, సాహిత్యం, రాజసభ సంస్కృతితో అనుసంధానించడం వాలంటైన్ డేకు మరింత సాంస్కృతిక గౌరవాన్ని తెచ్చింది. ఇంగ్లీషు కవి +వశీటటతీవఎ జష్ట్రుబఎవతీ రచనల్లో ప్రేమికులు ఫిబ్రవరి మధ్యలో జంటలుగా కలుస్తారని సూచించిన వర్ణనలు కనిపిస్తాయి. ఇది ప్రకృతి చక్రం, పక్షుల సంభోగ కాలం, వసంతానికి ముందు వచ్చే మార్పులతో అనుసంధానించబడింది. ఈ సాహిత్య ప్రభావం కారణంగా ప్రేమను కవితాత్మకంగా వ్యక్తీకరించే సంప్రదాయం బలపడింది. చేతిరాత ప్రేమలేఖలు, కవితలు, చిన్న బహుమతులు ఇవ్వడం వంటి ఆచారాలు అరిస్టోక్రాటిక్ వర్గాల నుంచి సాధారణ ప్రజల జీవితాల్లోకి ప్రవేశించాయి. ఆధునిక యుగంలో వాలంటైన్ డే వాణిజ్యపరంగా విశేష విస్తరణ పొందింది. పారిశ్రామిక విప్లవం తర్వాత ముద్రణా సాంకేతికత అభివృద్ధి చెందడంతో రెడీమేడ్ గ్రీటింగ్ కార్డులు అందుబాటులోకి వచ్చాయి. 19వ శతాబ్దంలో యూరప్, అమెరికాలో ప్రేమ సందేశాల మార్పిడి విస్తరించింది. 20వ శతాబ్దానికి వచ్చేసరికి చాక్లెట్లు, పూలు, ఆభరణాలు, వ్యక్తిగతీకరించిన బహుమతులు వాలంటైన్ మార్కెట్‌లో ప్రధాన భాగమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కోట్ల సంఖ్యలో గ్రీటింగ్ కార్డులు మార్పిడి అవుతాయని వ్యాపార వర్గాల అంచనాలు సూచిస్తున్నాయి. పుష్పాల విక్రయం, రెస్టారెంట్ బుకింగ్స్, ఆన్‌లైన్ గిఫ్టింగ్ సేవలు ఈ రోజున గణనీయంగా పెరుగుతాయి. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సందేశాలు, వర్చువల్ గిఫ్టులు, వీడియో శుభాకాంక్షలు ప్రేమ వ్యక్తీకరణకు కొత్త రూపాలు ఇచ్చాయి. సామాజిక దృక్కోణంలో వాలంటైన్ డే అనేక చర్చలకు దారితీసింది. ఒకవైపు ఇది ప్రేమ, పరస్పర గౌరవం, భావోద్వేగ వ్యక్తీకరణకు వేదికగా నిలుస్తుండగా, మరోవైపు అతిగా వాణిజ్యీకరణ, వినియోగ సంస్కృతి పెరుగుదలపై విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు సామాజిక విశ్లేషకులు ప్రేమను ఒకే రోజుకు పరిమితం చేయడం కన్నా దాన్ని జీవన విలువగా ఆచరించడం ముఖ్యమని పేర్కొంటారు. కుటుంబ బంధాలు, తల్లిదండ్రులు--పిల్లల అనుబంధం, స్నేహం వంటి విభిన్న ప్రేమ రూపాలను కూడా గుర్తించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నారు. భారతదేశంలో వాలంటైన్ డే ప్రవేశం గ్లోబలైజేషన్, మీడియా విస్తరణ, పట్టణ జీవనశైలి మార్పులతో ముడిపడి ఉంది. 1990ల తర్వాత ఉపగ్రహ టెలివిజన్, అంతర్జాతీయ బ్రాండ్ల ప్రవేశం, యువజన సంస్కృతిలో వచ్చిన మార్పులు ఈ దినోత్సవాన్ని విస్తృతంగా పరిచయం చేశాయి. పట్టణ ప్రాంతాల్లో గిఫ్ట్ షాపులు, పుష్పాల దుకాణాలు, రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లతో ముందుకు వస్తున్నాయి. అదే సమయంలో భారతీయ సంప్రదాయ విలువలతో దీనిని ఎలా సమన్వయం చేయాలనే చర్చలు కొనసాగుతున్నాయి. కొందరు దీనిని పాశ్చాత్య ప్రభావంగా విమర్శిస్తే, మరికొందరు ప్రేమ అనేది సార్వత్రిక మానవ విలువ అని వాదిస్తున్నారు. మనోవిజ్ఞాన పరంగా చూస్తే, ప్రేమ వ్యక్తీకరణ వ్యక్తుల భావోద్వేగ ఆరోగ్యానికి సహకరిస్తుంది. కృతజ్ఞత, ఆప్యాయత, పరస్పర గౌరవం వంటి భావాలు సంబంధాలను బలపరుస్తాయి. వాలంటైన్ డే సందర్భంలో బహుమతులకంటే భావోద్వేగ అనుబంధానికి ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. చిన్న మాట, ఒక లేఖ, ఒక జ్ఞాపకం–ఇవి సంబంధాల్లో దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపగలవు. సమాజ శాస్త్రవేత్తలు కూడా వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్న సమాజాలు సామూహికంగా మరింత స్థిరంగా ఉంటాయని సూచిస్తున్నారు. ఆర్థిక కోణంలో ఈ దినోత్సవం రిటైల్, ఈ–కామర్స్, పర్యాటక రంగాలకు ఊతమిస్తుంది. ప్రత్యేక ప్రయాణ ప్యాకేజీలు, హోటల్ ఆఫర్లు, ఆన్‌లైన్ విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. చిన్న వ్యాపారులు కూడా చేతిపనుల బహుమతులు, వ్యక్తిగతీకరించిన ఉత్పత్తులతో మార్కెట్‌లో నిలదొక్కుకుంటున్నారు. ఇది సృజనాత్మక రంగాలకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశంగా కూడా పరిశీలించబడుతోంది. కాలానుగుణంగా వాలంటైన్ డే భావన విస్తరించింది. ప్రేమికుల మధ్య సంబంధానికి మాత్రమే కాకుండా, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గురువులు, సమాజానికి సేవ చేసినవారిని స్మరించుకునే సందర్భంగా కూడా కొందరు దీన్ని ఉపయోగిస్తున్నారు. పాఠశాలలు, కార్యాలయాలు, సామాజిక వేదికల్లో కృతజ్ఞతా సందేశాల మార్పిడి పెరుగుతోంది. ప్రేమను పరస్పర గౌరవం, సమానత్వం, బాధ్యతతో అనుసంధానించే దిశగా కొత్త భావనలు రూపుదిద్దుకుంటున్నాయి. మొత్తానికి వాలంటైన్ డే అనేది చరిత్ర, మతపరమైన సంప్రదాయం, సాహిత్య ప్రభావం, వాణిజ్య విస్తరణ, ఆధునిక సామాజిక పరిణామాల కలయిక. ప్రేమను ఒక ఉత్సవంగా గుర్తించడమే కాకుండా, దాన్ని రోజువారీ జీవన విలువగా ఆచరించాలనే సందేశాన్ని ఈ దినోత్సవం అందిస్తుంది. సంబంధాల్లో పరస్పర అవగాహన, గౌరవం, ఆప్యాయత పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తిగత జీవితాలు మాత్రమే కాదు, సమాజం కూడా మరింత మానవీయంగా మారుతుంది. ప్రేమను కేవలం బహుమతుల రూపంలో కాకుండా భావోద్వేగ అనుబంధంగా చూడగలిగితే, వాలంటైన్ డే అసలైన సారాన్ని మనం అనుభవించినట్టే అవుతుంది. **రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# నరకాన్ని దూరం చేసే కాళేశ్వర, ముక్తీశ్వరులు మహా శివరాత్రి సందర్భంగా





అవిభక్త కరీంనగర్, నేటి జయ శంకర్ భూపాల్ పల్లి జిల్లాలోని మారుమూల ఆటవీ ప్రాంతమయమైన మహదేవ్ పూర్ మండలం పరిధిలోని గోదావరీ తీరస్థ అత్యంత ప్రాచీన కాళేశ్వర దేవస్థానం బహువిధ ప్రత్యేకతలకు నిలయంగా ఉంది. తెలుగు నేలపై ప్రముఖ త్రిలింగమనే పదం నుండి "తెలుగు" పదం రూపు దిద్దుకున్నదని చారిత్రక పరిశోధకుల భావన. గోదావరి తీరాన ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు మహారాష్ట్ర ఉండగా, మహారాష్ట్ర సరి హద్దున సిరోంచ తాలూకాకు 4కిలోమీటర్ల దూరానే కాళేశ్వరం ఉంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ లోని శైవ క్షేత్రాలైన శ్రీశైలం మల్లికార్జునుడు, ద్రాక్షారామం లోని భీమేశ్వరుడు, కాళేశ్వరం లోని లోని కాళేశ్వర, ముక్తీశ్వరులు మహిమాన్వితులు. దేశంలో సరస్వతీ ఆలయాలు మూడు మాత్రమే ఉండగా, ఆదిలాబాద్ జిల్లాలోని 'బాసరలో జ్ఞాన సరస్వతి, 'కాశ్మీర్'లో బాలస రస్వతితో పాటు 'కాళేశ్వరం'లో మహా సరస్వతి ఉన్నాయి. అలాగే సూర్య దేవాలయాలు మూడే ఉంటే వాటిల్లో ఒరిస్సాలోని 'కోణార్క్', శ్రీకాకుళం లోని 'అరిసెవెల్లి'తో కూడి 'కాళేశ్వరం' ఒకటిగా ఉంది. కాళేశ్వరం బ్రహ్మతీర్థం, నర సింహ తీర్థం, హనుమత్ తీర్థం, జ్ఞాన తీర్థం, వాయు తీర్థం, సంగమ తీర్థాదులకు నెలవై ఉంది. కాళేశ్వర దేవాలయంలో దేశంలో మరె చ్చటనూ కానరాని విధంగా "ఒకే పానవట్టంపై శివుడు, యముడు" వెలసి ఉన్నారు. ఇక్కడ గోదావరి, ప్రాణహిత" నదులతో పాటుగా అంతర్వాహినిగా సరస్వతీ నది" ప్రవహించడం మూలాన "త్రివేణీ సంగమ తీరం"గా దక్షిణ కాశీగా ప్రసిద్ధి నొందుతున్నది. ఈ క్షేత్రంలో శుభానంద దేవి, శ్రీ సరస్వతి – శ్రీరామ, శ్రీ ఆదిముక్తీశ్వర, శ్రీసంఘమేశ్వర, దత్తాత్రేయ, ఆంజనేయ, సూర్య దేవాలయాలు ఉన్నాయి. ప్రధానాలయంలో ఒకే పానవట్టం పైన కాళేశ్వర, ముక్తీశ్వరులు వెలసి ఉండగా, ముక్తీశ్వరునికి రెండు నాసికా రంధ్రాలున్నాయి. ఈ రంధ్రాలలో ఎంత నీరు పోసినా, పైకి రాదు త్రివేణీ సంగమంలో అట్టి నీరు కలుస్తుందని చారిత్రక ఆధారాలు స్పష్టపరుస్తున్నాయి. కాళేశ్వరుని ముందు పూజించి, తర్వాత ముక్తీశ్వరుని పూజిస్తే, స్వర్గప్రాప్తి తప్పక కలగగలదని భక్తుల విశ్వాసం. కాళేశ్వర ప్రధానాలయానికి పశ్చిమ దిశన యమగుండం మీద సుమారు ఒక కిలోమీటరు దూరాన ఆది ముక్తీశ్వరాలయం ఉంది. దానికి చుట్టూరా ప్రకృతి సిద్ధంగా విభూతిరాళ్ళు లభించడం విశేషం. కాళేశ్వర తీర్థ, క్షేత్రం శిల్ప కళా నిలయం. బయట పడిన అనేక శిల్పాలు గత వైభవ చిహ్నాలుగా నిలిచాయి. పురావస్తు శాఖ తవ్వకాలలో బౌద్ధ విహారాల పునాదులు, గోడలు, మహా స్థూపాలు, కంచు సంబంధిత బుద్ధ భగవానుని విగ్రహాలు లభించాయి. ఆలయ ప్రవేశ ప్రదేశంలో ఉన్న యమకోణం నుండి బయటకు వెళితే యమదోషం పోగలదని భక్తుల నమ్మకం. ఇక్కడ హిందూ ముస్లింలు సోదర భావంతో సహజీవనం చేసినట్లు కాకతీయుల శిలా ఫలకాలు తెలుపు తున్నాయి. కలియుగ ప్రారంభం నుండీ ప్రసిద్ధ శైవ క్షేత్రమని కాళేశ్వర ఖండంలో పేర్కొబడింది. క్రీ.శ.1140లో చాళక్య జగదేక మల్లుని అధికార సుస్థిర ప్రయత్నంలో మంథెనను ఏలుతున్న గుండరాజును ఓడించి, కాకతీయ రెండవ ప్రోలరాజు ఈ ప్రాంతాన్ని తన రాజ్యంలో అంతర్భాగంగా చేసుకున్నాడు. అంతకు ముందు ఈ ప్రాంతం వేములవాడ చాళుక్య రాజుల పాలనలో ఉండినట్లు చెన్నూరు శాసనం ద్వారా తెలుస్తున్నది. తర్వాత కాలాన పశ్చిమ చాళుక్యుల రాజ్యంలో మంత్రపురి (మంథని) ప్రాంతాధిపతుల పాలన కింద ఉండేదని, కాకతీయుల పాలనలో చేరిన అనంతరం, కాకతి రుద్రదేవుడు, తన మంత్రియైన ఎల్లంకి గంగాధరుని పాలకునిగా నియమించినట్లు చారిత్రిక ఆధారాలున్నాయి. గంగాధరుడు కాళేశ్వరంలో శివాలయమును నిర్మించినట్లు క్రీ.శ.1171 నాటి నగునూరు శాసనంలో పేర్కొనబడింది. ఫిబ్రవరి 14 నుండి 16 వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు ఈఓ ఎస్. మహేశ్, ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది నిర్వహించిన సమన్వయ సమావేశ నిర్ణయాలకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. 14న ఉదయం దీపారాధన, గణపతి పూజ, స్వస్తి పున్యాహవాచనం, రక్షా బంధనం, దీక్షా వస్త్ర ధారణ, రుత్విగ్వరణ, మృత్సంగ్రహణం, దేవత ఆహ్వానం, నవకలశా రాధన, నవగ్రహాల ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, ఊరేగింపు, ఎదురుకోలు; 15న సాయంత్రం ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త కర్కాటక లగ్న మందు శ్రీ ముక్తేశ్వర శుభానందల కళ్యాణం, అక్షతా రోహణం, రాత్రి 12కు మహాభి షేకం, లింగోద్భవ పూజ, కాళరాత్రి చండీ హవనం, 16న ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పూర్ణాహుతి, సదస్యం, మహదా శీర్వచనం, పండిత సన్మానం, సాయంత్రం 4కు శ్రీ ఆది ముక్తీశ్వర స్వామి కళ్యాణం, నాకబలి, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# భక్తుల కొంగు బంగారం... శాతవాహనుల శివాలయం - శివరాత్రి సందర్భంగా



గోదావరీ నదీ దక్షిణ తీరమున పరివ్యాపితమైయున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భార తీయులకు సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత కాల ప్రవాహంలో కొట్టు కొని పోయినా, ఔత్సాహికులైన చారి త్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలి తంగా కథలుగా, గాధలుగా, నోళ్ళలో, రాళ్ళలో, ఆకులలో, రేకు లలో, అక్కడక్కడా నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రా గలిగింది. శాతవాహన వంశానికి మూలపురుషుడని భావింపబడే శ్రీముఖుడు కోటిలింగాలను రాజధా నిగా చేసుకుని పాలించాడనడానికి ఆధార భూతమైన, ఆయన నాణాలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. అవిభక్త కరీంనగర్, ప్రస్తుత జగిత్యాల జిల్లాలో ధర్మపురి నియోజక వర్గంలో, ధర్మపురి క్షేత్రానికి 19కి.మీ.ల దూరాన వెల్లటూరు మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాలలోని పుట్టుకోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకు లైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. హాల చక్రవర్తిగాధా సప్తశతిలోని గోదావరీ వర్ణన ఆధారంగా, లభ్యమైనట్టి సిముఖ నాణాలను బట్టి కోటిలింగాల శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టమైంది. కోటిలింగాల సమీపమునగల గుట్ట జైనము నుల కావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. ఒకనాడు ఇక్కడి గోదావరి ఓడరేవు ద్వారా వాణిజ్య సరుకులు బంగాళాఖాతం తద్వారా ఇతర ప్రాంతాలకు రవాణా జరిగేదని చారిత్రక పరిశోధకులు తేల్చారు. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపుబౌద్ధ స్తూపం పాషాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్యయుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటప ముంది. ప్రతి గర్భ గృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగరూపుడుగా ప్రతిష్ఠితు డుకాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో సిద్ధేశ్వరుడు లింగరూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య కళారీతులలో నుండి గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమలున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది. ప్రస్తుతం పర్యాటక శాఖ పక్షాన రెండు బోట్లు జల విహారానికి కేటాయించారు. స్థానికుల, దాతల చేయూతతో, ధర్మకర్తల మండలుల కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచు కున్నారు. ఇటీవలి గోదావరి పుష్కరాలలో లక్షలాది భక్తులు దర్శించాక, మిగుల ప్రచారం పొందిందీ తీర్థం , క్షేత్రం. ధర్మపురి శాసనసభ్యులుగా, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్, మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ చొరవతో ఇక్కడ గత పుష్కరాల సందర్భంగా అనేక పనులతో అభివృద్ధి పరిచి పుష్కరాలను ఘనంగా నిర్వహింప చేశారు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్...రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ హయాంలో మరింత అభివృద్ధి పనులను చేపడుతూ, పర్యాటక శోభను సంతరించుకునే విధంగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది. **రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# చురకలు

## సంపాదకీయం

### రాహుల్ కి సింపతీ పెంచేస్తున్నారా ?

లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ తన ఫైర్ ని అంతా బడ్జెట్ సెషన్ లో చూపిస్తున్నారు. పప్పు అని ఒకనాడు అన్న వారు అంతా నిప్పుగా మారిన రాహుల్ ని చూసి షాక్ తినే పరిస్థితి ఉంది. ఆయన నేరుగా అధికార పార్టీ మీద చేస్తున్న విమర్శలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆయన తన ప్రసంగంలో వాడి వేడిని జోడిస్తూ నేరుగా ఎన్డీయే కూటమి మీద తన ఫోకస్ పెట్టి మరీ గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. బడ్జెట్ చర్చలో సైతం : ఇదిలా ఉంటే లోక్‌సభలో 2026-27 కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో నిర్దిష్టంగా ఏ వర్గానికి ప్రయోజనాలు లేవని విమర్శించారు. ఇంజనీరింగ్ ఐటీ రంగంలో ఆఈ వల్ల చాలా ఉద్యోగాలు పెను సవాళ్లను ఎదుర్కొంటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఆయన అమెరికా భారత్ ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడం దాని వెనక ఉన్న విషయాలను కూడా చెబుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏకంగా భారత మాతను అమ్మేశారు అంటూ ఆయన చేసిన సీరియస్ వ్యాఖ్యల మీద ఎన్డీయే పక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**యాక్షన్ కి రెడీ :** ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మీద సీరియస్ యాక్షన్ కి ఎన్డీయే సర్కార్ రెడీ అవుతోంది అని అంటున్నారు. లోక్ స్సభలో బడ్జెట్ పైన చర్చ సందర్భంగాలో అధికార పార్టీ నాయకుల మీద నిరాధారమైన ప్రకటనలు చేసిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపైన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పడం విశేషం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపైన, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరిపైన రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన హక్కుల ఉల్లంఘన అని ఆయన చెప్పుకొచ్చారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ స్పందిస్తూ అన్ని నిర్ణయాలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నామని చెప్పారు. వారి ప్రయోజనాలకు భద్రత కల్పిస్తున్నామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. కేంద్ర మంత్రి పూరీ అయితే రాహుల్ కి నిరాధారమైన విమర్శలు చేయడం అలావాటే అని మండిపడ్డారు.

**ఏమి జరుగుతుంది :** ఇదిలా ఉంటే సభా హక్కుల నోటీసు ఇస్తే ఏమి అవుతుంది అన్న చర్చ మొదలైంది. పార్లమెంట్ లేదా శాసనసభ సభ్యుల విశేషాధికారాలను ఉల్లంఘించినప్పుడు సభ గౌరవానికి భంగం కలిగించినప్పుడు ప్రవేశపెట్టే ఒక ముఖ్యమైన నోటీసుగా దీనిని పేర్కొంటారు. పార్లమెంట్ లేదా శాసనసభ సభ్యులు తమ విధులు నిర్వర్తించడానికి రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు కలిగి ఉంటారు. ఉదాహరణకు సభ్యులు ఎవరైనా సభలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కలిగి ఉంటారు. అయితే తప్పుడు సమాచారం ఇవ్వకపోవడం సభ్యులను గౌరవించడం వంటివి చేయాల్సి ఉంటుంది.

**హక్కుల ఉల్లంఘన:** ఇదే సమయంలో ఒక సభ్యుని హక్కులకు భంగం కలిగించినా లేక సభను తప్పుదారి పట్టించినా లేదా సభ గౌరవాన్ని తగ్గించేలా ప్రవర్తించినా దానిని సభా హక్కుల ఉల్లంఘన గా పరిగణిస్తారు. దీనిని ఎదుర్కోవడానికి సభ స్పీకర్ లేదా చైర్మన్‌కు ఇచ్చే లిఖితపూర్వక ఫిర్యాదును సభా హక్కుల నోటీసు అని అంటారు. సభా హక్కుల నోటీసు ఎప్పుడు ఇస్తారు అన్నది చూస్తే సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు తప్పుడు సమాచారం లేదా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చినప్పుడు అని చెప్పాల్సి ఉంటుంది. అలాగే సభలో సభ్యులకు లేదా సభకు అవమానం జరిగినప్పుడు కూడా నోటీసు ఇస్తారు. సభ ప్రొసీడింగ్స్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినప్పుడు, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత మంత్రులు సరైన సమాధానం ఇవ్వకపోయినా లేక సమాచారాన్ని దాచిపెట్టినా, అమర్యాదగా ప్రవర్తించినా, ప్రివిలేజ్ మోషన్ తీసుకువస్తారు.

**ఈ ప్రక్రియ ఎలా అంటే :** సభా హక్కుల ఉల్లంఘన జరిగిందని భావించే సభ్యుడు లోక్ సభ స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్ కు లిఖితపూర్వకంగా నోటీసు ఇవ్వాలి. ఆ మీదట స్పీకర్ అనుమతితో సభలో చర్చ జరుగుతుంది. నోటీసు ఆమోదం పొందితే దానిని సభా హక్కుల కమిటీకి రిఫర్ చేస్తారు. ఈ కమిటీ ఆ అంశాన్ని విచారించి ఒక నివేదిక ఇస్తుంది. ఆ నివేదిక ప్రకారం హక్కుల ఉల్లంఘన నిజమని తేలితే, సభ సంబంధిత సభ్యుడిని హెచ్చరించవచ్చు లేదా శిక్షించవచ్చు.

**రాహుల్ దూకుడు :** అయితే సభా హక్కుల నోటీసు ఇచ్చినా రాహుల్ గాంధీ అండ్ ఇండీ కూటమి ఎంపీలు వెనక్కి తగ్గేది లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మీద నోటీసు ఇచ్చి సభలో చర్చించి అనంతరం ప్రివిలేజ్ కమిటీ సిఫార్సు చేసే యాక్షన్ ని అమలు చేసినా రాహుల్ కి సానుభూతి వస్తుందని అంటున్నారు. మొత్తానికి రాహుల్ గాంధీ ఈసారి బడ్జెట్ సెషన్ లో మాత్రం తనలోని రెండవ కోణం చూపిస్తున్నారు. మరి సభలో ఏమి జరుగుతుంది అన్నది చూడాల్సి ఉంది.

## తెలంగాణ ఏర్పాటులో సుష్మా కీలక పాత్ర - సుష్మా స్వరాజ్ మద్దతు తోనే తెలంగాణ బిల్లు ఆమోదం - ఫిబ్రవరి 14... సుష్మా స్వరాజ్ జయంతి



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది.. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హోం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకురావాలనుకుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా(2004-2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009-2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేకపోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేకపోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేకపోయారు. అధ్యక్ష జీ, ఏ సభ ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలిలోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హోం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళ్లు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హోం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్యనాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హోం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు. ఆగస్టు 6వ తేదీ రాత్రి సుష్మా స్వరాజ్ మృతి చెందిన సందర్భంగా, తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... "కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆమె ఇచ్చిన మద్దతును తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. చిన్నమ్మా, మీ ఆత్మకకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. అంటూ ట్విటర్ ద్వారా సుష్మాకు నివాళులర్పించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

## అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య - ఫిబ్రవరి 14... దామోదరం సంజీవయ్య జయంతి



దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు. 1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు. సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు. లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు. సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరఫున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయీకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. 1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి 1970 ఫిబ్రవరి 18 – 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు. 1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకో లేకపోయారు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు. **రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# పర్యవేక్షణ కరవు.. మొక్కలు కనిపించవు..

నిర్మల్ : నిర్మల్‌లోని కంచరోని కట్టపై ఒక వైపు భాగంలో పచ్చదనం పెంపునకు రక్షణగా జాలీలు అమర్చి అందమైన మొక్కలు నాటారు. మొక్కలు తొలగించి, రక్షణ కంచె నామరూపాల్లేకుండా చేసి కొందరు తమకు సంబంధించిన ఇసుక, కంకర నిల్వ చేసి వ్యాపారం చేస్తున్నారు. వాహనాలు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు.
నిర్మల్– భైంసా ప్రధాన రహదారి మంజులాపూర్ శివారులో రెండేళ్ల క్రితం ఇరువైపులా మొక్కలు నాటారు. రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. వాటిని పట్టించుకునే వారు లేక, నీళ్లు లేక మోడు వారి ఎండిపోయాయి. వన మహోత్సవంలో ఈ ఏడాది మరోసారి చదును చేసి మళ్లీ నాటారు. పర్యవేక్షణ లేక మళ్లీ పరిస్థితి మొదటికొచ్చింది.
పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం వెల్లివిరియాలన్న ఉద్దేశంతో గత సర్కారు హరితహారం, ప్రస్తుత ప్రభుత్వం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. నర్సరీల్లో పెంచి ఆయా చోట్లలో నాటారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటాలని



నిర?యించారు. కొన్నిచోట్ల నాటారు. ప్రస్తుతం ఎక్కడా వాటి జాడే లేకుండా పోయింది. జిల్లా కేంద్రంలో రెండేళ్లలో 75 వేలకుపైగా మొక్కలు రహదారుల పక్కన, విభాగినుల మధ్య నాటారు. ఒక్కో మొక్కకు వ్యయం రూ.25 వరకు అవుతుంది. వాటి పర్యవేక్షణ, నిర్వహణను పట్టించుకునే వారే లేకపోవడంతో మోడువారుతున్నాయి. కొన్ని చోట్ల ఏకంగా మైదానాలనే తలపిస్తున్నాయి. కొందరు మొక్కలు, జాలీలు తొలగించి మరీ స్థలాలను తమ వ్యాపారాలకు అనువుగా మార్చుకున్నారు. నిర్మల్– భైంసా మార్గంలోని విభాగిని మధ్యలోని మొక్కల పాదులు సైతం తీసిన దాఖలాలు లేకపోగా నీళ్లు ఇంకని పరిస్థితి. నీళ్లు లేక ఎండిపోతున్నాయి. నటరాజ్‌మిల్ ఎదుట ఇరువైపులా మొక్కలు చాలా బాగా పెరిగినా నీళ్లు లేక కొన్ని ఎండిపోతున్నాయి. కింది భాగంలో శుభ్రత లేక కళావిహీనంగా మారుతున్నాయి.
ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌ను సంప్రదించగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. కంచరోని చెరువు కట్టపై సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మొక్కలకు నీళ్లు పట్టించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# తండాలకు వెళ్లాలంటే తండ్లాట

సంగారెడ్డి : ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా కంగ్టి నుంచి పొట్‌పల్లి తండా మీదుగా సిర్గాపూర్‌కు వెళ్లే మార్గాన్ని తారు రోడ్డుగా మార్చేందుకు 2021–22లో రూ.4.37 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారు ఆ దారిపై కంకర పరిచి వదిలేశారు. ఇప్పటికీ తారు పనులు పూర్తి చేయలేదు. ఆ మార్గంలో వెళ్లే తండాలు, గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతు న్నారు. నాగల్‌గిద్ద నుంచి కరాస్‌గుత్తి మీదుగా కరా?టక సరిహద్దుకు చేరుకోవడానికి ఆ దారిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.20 కోట్ల నిధులు కేటాయించింది. పిల్లర్ల నిర్మాణం చేపట్టి పనులను అసంపూర్తిగా వదిలేశారు. చేపట్టిన పనులు నాణ్యతగా లేవని అధికారులు నిర్ధారించారు.
ఈ రెండు పనులే కాదు.. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా జిల్లాలో చేపట్టిన పలు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
రూ.106 కోట్ల నిధులు మంజూరు
మారుమూల తండాల నుంచి జిల్లా, మండల కేంద్రాలకు చేరుకునేలా రహదారుల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజలకు రవాణా మార్గం సాఫీగా సాగడానికి రూ.కోట్లలో నిధులు మంజూరు చేస్తోంది. పనులు దక్కించుకున్న గుత్తేదార్లు అసంపూర్తిగా వదిలేయడం తో.. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నా రు. నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నప్పటికీ.. కొన్ని చోట్ల ఇంకా పనులు ఆరంభించలేదు. జిల్లాకు పీఎంజీఎస్‌వై ద్వారా 2021, 2022, 2023 సంవత్సరాల్లో 29 పనులు మంజూరు చేసి.. రూ.106 కోట్లు మంజూరు చేశారు. అందులో 16 చోట్ల మాత్రమే పూర్తి చేశారు. ఎనిమిది పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మిగిలిన ఐదు చోట్ల తట్టెడు మట్టి కూడా తీయలేదు. ఏళ్లుగా తాత్సారం సాగుతోంది. ఆయా పనులకు ఎప్పుడు మోక్షం లభిస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. పనులను వేగవంతం చేస్తామని పీఆర్ ఈఈ యుగంధర్ తెలిపారు.
జిల్లాలో పీఎంజీఎస్‌వై పనులిలా..
మంజూరైనవి... 29
నిధుల అంచనా: రూ:106 కోట్లు
పూర్తయినవి: 16 ఇప్పటి వరకు వ్యయం: రూ.53.27 కోట్లుప్రగతిలో ఉన్నవి: 8 ఆరంభించనివి: 5

# సంపదకు ఆపద

నల్గొండ : సంపద వనాల్లో మొక్కల జాడ కనిపించడం లేదు. అధికారు ల నిర్లక్ష్యంతో లక్ష్యం నీరుగారుతోంది. జలవనరుల శాఖకు చెందిన విలువైన స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండటానికి, ఆదాయం సమకూరే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మిగులు స్థలాలు, జలాశయాల కింద సంపద వనాలను ఏర్పాటు చేశారు. మూడు జిల్లాలోని 19 ప్రాంతాల్లోని వంద ఎకరాల విస్తీర్ణంలో వీటిని ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. అయితే నిర్వహణ కొరవడటంతో గడ్డి, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. **లక్ష్యం గొప్పదే:** నల్గొండ జిల్లాలో నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలో 2, కొండపాకలో 1, కనగల్ మండలం జి.ఎడవెల్లి లో 1, పెద్దవూర మండలం చలకుర్తిలో 3, సాగర్ తిరుమలగిరి మండలం అల్వాలలో 1, గుర్రంపోడు మండలం తాందార్‌పల్లిలో 1, అనుముల, నిడమనూరు, త్రిపురారంలో ఒకొక్కటి చొప్పున ఏర్పాటు చేశారు. కనగల్ మండలంలో ఏఎమ్మార్పీ ప్రాజెక్టు వారు 53 ఎకరాల భూమిని సేకరించారు. మరోవైపు అదే భూమిలో కొందరు రైతులు పట్టాలు పొందారు. ఆ తర్వాత అధికారులు రైతుల పట్టాలను రద్దుచేసి సంపదవనానికి కేటాయించారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు సంపదవనం భూములను వశపర్చుకొని అందులో ఉన్న మొక్కలను తొలగించడంతో ప్రస్తుతం అక్కడ మొక్కలు కనిపించడం లేదు. మిగతా ప్రాంతాల్లోనూ జలవనరులశాఖ విలువైన స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండటానికి ప్రభుత్వం దృష్టిసారించడంతో అధికారులు సంపద వనాలు పెంచాలని నిర్ణయించారు. **ఎండిపోయి:** అధికారుల పర్యవేక్షణ లోపం, నాటిన మొక్కల గురించి పట్టించుకోకపోవడంతో సంపద వనాల్లో పండ్ల మొక్కలు ఎండిపోయి పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగింది. ఎండిపోయిన మొక్కల స్థానాల్లో వేరే వాటిని నాటకుండా వదిలేశారు. పిచ్చి మొక్కలు పెరిగినా వాటిని తొలగించడం లేదు. దీంతో అధికంగా సంపద మొక్కలు ఎండిపోయా యి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. **ఆహ్లాదంతోపాటు ఆదాయం:** మొక్కలు నాటడం వల్ల జలాశయ పరిసర ప్రాంతాలు, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూముల్లో పచ్చదనం సంతరించుకోవడంతో పాటు అక్కడికి వచ్చే సందర్శకులకు ఆహ్లాదం పంచుతుందని, పండ్ల మొక్కలతో సంపద సమకూరుతుందని అధికారులు భావించారు. ఇందులో భాగంగా జలవనరుల శాఖకు చెందిన స్థలాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఈజీఎస్ అధికారులకు నివేదిక ఇచ్చారు.


# నంబరు 'ప్లేటు ఫిరాయిస్తే'.. తప్పదు భారీ మూల్యం




హైదరాబాద్: : బంజారాహిల్స్‌లో పోలీసులు తనిఖీ చేస్తుండగా.. నంబరు ప్లేటు లేకుండా వస్తున్న వాహదారుడిని గమనించారు. తనిఖీ చేయగా ప్లేటును డిక్కీలో దాచినట్లు గుర్తించారు. వాహనంపై ఇప్పటికే 22 చలాన్లు ఉన్నట్లు తేలింది. పలు సెక్షన్ల కింది కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబరు ప్లేటును మార్చేస్తున్న వాహనదారులపై నగర ట్రాఫిక్ పోలీసులు నిఘా పెట్టారు. అంకెలు మార్చడం, నంబరు ప్లేటుపై మాస్కులు తగిలించడం, అంకెలు కనిపించకుండా రంగు పూయడం వంటి చర్యలకు పాల్పడితే భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**అంకె మార్పుతో**
ఇటీవల మలక్‌పేటలో వెలుగుచూసిన ఓ ఘటన పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఒక వ్యక్తి తన ద్విచక్రవాహనం నంబర్ ప్లేటులోని '9' అంకెను '8'గా మార్చి ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించాడు. దీనివల్ల 23 చలాన్లు వేరే వ్యక్తి వాహనంపై పడ్డాయి. బాధితుడు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకుని క్రిమినల్ కేసు నమోదు చేశారు. వీటితో పాటు స్టిక్కర్ల సాయంతో '1'ని '7'గా.. '0'ని '8'గా.. '3'ని '9'గా మార్చేస్తున్నారు. సీసీటీవీ, ట్రాఫిక్ పోలీసుల కెమెరాలకు చిక్కకుండా నంబరు ప్లేటు కనిపించకుండా వెనక్కి, కిందికి వంచుతున్నారు. ఉద్దేశపూర్వకంగా మాస్కులు తగిలిస్తున్నారు. అంకెలు అస్పష్టంగా కనిపించేలా గ్రీజు, బురద పూస్తున్నారు.
**తీవ్రమైన నేరం** నగరవ్యాప్తంగా అక్రమ నంబరు ప్లేట్లు, రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారు. నంబరు ప్లేట్లను మార్చడం కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడమే కాకుండా.. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌కు దారితీసే ప్రమాదం ఉంది. వాహన నంబరు ప్లేటు ట్యాంపరింగ్ చేస్తే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318(4), 319(2) కింది మోసం, ఫోర్జరీ కేసులు నమోదు చేస్తారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం రూ.1,000 నుంచి రూ.5,000 వరకు జరిమానా విధిస్తారు. వాహనంపై తప్పుడు చలాన్లు వస్తున్నట్లు గమనిస్తే వెంటనే ట్రాఫిక్ పోలీసు వెబ్‌సైట్, 87126 61690 వాట్సప్ నంబర్‌లలో ఫిర్యాదు చేయవచ్చు.

# మన్యం విద్యకు పూర్వ వైభవం




భద్రాచలం : భద్రాచలం ఏజెన్సీలో డీఈఓ వ్యవస్థ ఒకప్పుడు వెలుగులీనింది. డీడీ కార్యాలయం గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని పరిశీలించగా.. మన్యం డీఈఓ గిరిజన విద్యను పర్యవేక్షించేవారు. రాష్ట్ర విభజన సమయంలో మన్యం డీఈఓ పోస్టు రద్దయ్యింది. తాజాగా ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల నిర్ణయాలతో మళ్లీ డీఈఓ హోదాకు మహర్దశ చేకూరనుందా? అనే చర్చ సాగుతోంది. ప్రస్తుతానికి స్పష్టత లేనప్పటికీ ఏటూరునాగారం, ఉట్నూరు, మన్ననూరు, భద్రాచలం ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ విద్యను పర్యవేక్షించేందుకు ఉప విద్యాధికారుల నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**మరింత ప్రగతి సాధించేలా..**
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 58 ఆశ్రమ పాఠశాలలు, రెండు క్రీడా పాఠశాలలు, వసతిగృహాలు పాఠశాల స్థాయిలో 21, కళాశాల స్థాయిలో 34 ఉన్నాయి. ఒక వికాసం పాఠశాల, 233 గిరిజన ప్రాథమిక పాఠశాలలుఉన్నాయని అధికారులు చెబుతున్నారు. మొత్తం 349 విద్యాలయాల్లో 28,621 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఐటీడీఏ పీఓ రాహుల్ ఆధ్వర్యంలో డీడీలు పని చేస్తున్నారు. డీడీల నేతృత్వంలో ఏసీఎంఓలు, ఏటీడీఓలు గిరిజన విద్యను పర్యవేక్షిస్తుంటారు. అకడమిక్ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారులు (ఏసీఎంఓ) విద్యాలయాలను సందర్శించి బోధన తీరును పరిశీలిస్తారు. ఉపాధ్యాయులకు అవసరమైన వృత్తి నైపుణ్య శిక్షణలు ఏర్పాటు చేస్తారు. పదోతరగతి విద్యార్థులకు వందశాతం ఫలితాల సాధన, 'ఉద్దీపకం' ప్రయోజనాలపై సర్వే, హాజరు శాతం, కెరీర్ గైడెన్స్ వంటి వాటి గురించి పరిశీలించి డీడీకి నివేదిక అందిస్తే అక్కడి నుంచి పీఓకు చేరుతుంది. దాదాపు ఇదే డ్యూటీ ఛార్టుతో ఇప్పుడు డిప్యూటీ డీఈఓలను నియమించేందుకు సర్క్యులర్ జారీ అయింది. ఐటీడీఏ పరిధిలో సీనియర్ ప్యానెల్ గ్రేడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసుకుంటే అర్హతల ఆధారంగా డిప్యుటేషన్ ద్వారా ఉప విద్యాధికారి పోస్టును కేటాయిస్తారు. ఐటీడీఏ పరిధిలో ఇద్దరు ఏసీఎంఓలకు.. ఈ రెండు జిల్లాల్లో ఒక్కరే డిప్యూటీ డీఈఓ ఉంటారు. ఉప విద్యాధికారి హోదా పెరిగే ఆస్కారముందని సమాచారం.
**నాణ్యమైన విద్యకు ఆస్కారం**
–అశోక్, డీడీ, భద్రాచలం ఐటీడీఏ
ఉన్నతాధికారుల సూచన మేరకు త్వరలో ఉప విద్యాధికారిని డిప్యుటేషన్ ద్వారా నియమిస్తాం. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్యనందించేందుకు సీనియర్ గెజిటెడ్ హెచ్ఎం సేవలు ఉపయోగపడతాయి. కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు కల్పించటంతో పాటు ప్రతి విద్యార్థి ఉత్తమంగా తయారవ్వాలన్నదే ప్రభుత్వ సంకల్పం.

# మత్తు వీడరు.. కట్టడి చేయరు



జగిత్యాల : నిజామాబాద్ జిల్లాలో ఇటీవల గంజాయి స్మగ్లర్ల దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ వీర మరణం పొందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జిల్లాలోనూ గంజాయి రవాణా, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నా ఆబ్కారీ శాఖ లెక్కలు మాత్రం ఆ ఆనవాళ్లే లేనట్లు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భవించి దాదాపు 12 ఏళ్లు గడుస్తుండగా ఎక్సైజ్ శాఖ పరిధిలో ఇప్పటివరకు 7 కేసులు మాత్రమే నమోదయ్యాయి. అందులో చివరగా 2024 డిసెంబర్ 31న ధర్మపురి ఎక్సైజ్ పోలీసులు ఒకరిని పట్టుకున్నారు. అది కూడా 150 గ్రాములు మాత్రమే. అప్పటి నుంచి ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం ఆ శాఖ నిద్ర మత్తుకు నిదర్శనంగా నిలుస్తోంది.
**జోరుగా నాటుసారా విక్రయాలు**
జగిత్యాల పట్టణం సమీపంలోని టీఆర్‌నగర్, నూకపల్లి అర్బన్‌కాలనీ ప్రాంతాల్లో ఉండేది పేదలే. సమీపంలో ఇటుక బట్టీల కూలీలు ఉండటంతో నాటుసారా విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో నామమాత్రంగా తనిఖీ చేస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి గంజాయి, నాటుసారా అమ్మకాలను, మద్యం బెల్టు దుకాణాలను నియంత్రించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.
**మద్యం అమ్మకాలు పెంచేందుకేనా!**
2025లో పోలీసులు 86 కేసులు నమోదు చేసి 203 మందిని అరెస్టు చేసి 24 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అడపాదడపా కేసులు నమోదు చేస్తున్నా అన్ని ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు సాగుతున్నాయి.
వాస్తవానికి గంజాయి నియంత్రణ బాధ్యత ఆబ్కారీ శాఖదే. కాగా ఆ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు కేవలం మద్యం అమ్మకాలు పెంచేందుకు మాత్రమే పని చేస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
జిల్లాలో 2025లో 6,94,458 మద్యం, 15,55,410 బీర్ల కార్టన్లు అమ్మి రికార్డు సాధించారు. వీటి విలువ అక్షరాలా రూ.853 కోట్లకు పైమాటే. అంటే ప్రతి రోజూ రూ.3.5 కోట్ల మద్యం, ప్రతి నెలా రూ.70 కోట్ల మద్యం విక్రయిస్తున్నారు.
జిల్లాలోని 385 పంచాయతీల పరిధిలో 1,925కు పైగా బెల్టు దుకాణాలున్నాయి. వీటిని మూసివేయకపోగా అమ్మకాలు పెరిగేలా అధికారులే ప్రోత్సహిస్తున్నారు.
ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆబ్కారీ శాఖలో ఓ అధికారికి, ఇద్దరు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అయితే మద్యం అమ్మకాలు పెంచినందుకా? గంజాయిని వదిలేసినందుకా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
**ప్రత్యేక దృష్టి సారిస్తాం**నూకపల్లి అర్బన్‌కాలనీ, టీఆర్‌నగర్‌ల్లో నాటుసారా విక్రయాలకు సంబంధించి ఇప్పటికే పలు కేసులు నమోదు చేశాం. ప్రత్యేక నిఘా ఉంచి మరిన్ని దాడులు చేస్తాం. ప్రజలు మాకు సమాచారం ఇవ్వాలి. గంజాయి సరఫరాపైనా దృష్టి సారిస్తాం.సర్వేశ్వర్, ఎక్సైజ్ శాఖ సీఐ, జగిత్యాల

# సామాజిక బాధ్యత.. అభివృద్ధికి బాసట

భద్రాచలం : కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యత కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ శాఖలకు సహకారం అందించేందుకు ప్రణాళిక సిద్ధమైంది. మన్యంలోని విద్య, వైద్య విభాగాలకు ప్రాధాన్యం కల్పించేలా అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. గిరిజన సంక్షేమం, అభ్యున్నతికి చేయూత లభించనుందని భావిస్తున్నారు. 20 సంస్థల ప్రతినిధులతో ఐటీడీఏ కార్యాలయంలో కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఇటీవల నిర్వహించిన సమావేశం విజయవంతమైంది. సంస్థల నిర్వాహకులు హాజరై తాము సైతం సమాజాభివృద్ధిలో భాగమవుతామని హామీ ఇచ్చారు. మన్యంలోని పరిస్థితులను ఐటీడీఏ పీఓ రాహుల్ విశ్లేషించారు.
**ముఖ్యమైన ప్రతిపాదనలు**
మహిళాశిశు అభివృద్ధికి రూ.12.97 కోట్లు, వైద్యారోగ్యశాఖకు రూ.24.03 కోట్లు, విద్యాశాఖకు సుమారు రూ.70 కోట్లు, వ్యవసాయం–ఉద్యానవన శాఖలకు రూ.37.78లక్షలు, పశు సంపదకు రూ.19.60 లక్షలు, జీవనోపాధికి రూ.7.52కోట్లు, నీటి పారుదల రంగానికి రూ.6.80 లక్షలు, క్రీడలకు రూ.90 లక్షలు, పారిశుద్ధ్యానికి రూ.5 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. ఈ నిధులు సీఎస్ఆర్ ద్వారా మంజూరైతే ప్రధాన శాఖలకు కళ రానుంది.
**పర్యాటక సొబగులు.. పరిశ్రమలు..**
సీఎస్ఆర్ సమావేశంలో భద్రాచలం పుణ్యక్షేత్రానికి ప్రాధాన్యం కల్పించారు. పర్ణశాల ఆలయ చరిత్రను ప్రత్యేక పుస్తకంలో పొందుపర్చారు. ఏరు మహోత్సవం గురించి వివరించారు. దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్ప గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కిన్నెరసాని, పాల్వంచ, చంద్రుగొండ మండలంలోని కనకగిరి గుట్టల చిత్రాలను



ముద్రించారు. ఐటీసీ పీఎస్‌పీడీ, సింగరేణి, బీటీపీఎస్, కేటీపీఎస్, భారజల ప్లాంట్, నవభారత్ వంటి సంస్థల ప్రాథమిక సమాచారాన్ని అందుబాటులో ఉంచారు.
**జిల్లా స్వరూపం ఇలా..**
భౌగోళిక విస్తీర్ణం: 7,483 చ.కి.మీ.
అటవీ విస్తీర్ణం: 4,101 చ.కి.మీ.
అటవీ విస్తీర్ణ శాతం: 54
మొత్తం జనాభా: 10.69 లక్షలు
రిజన జనాభా: 3.92 లక్షలు
అక్షరాస్యత శాతం: 66
సగటు వర్షపాతం: 1,199.5 మి.మీ,
వాస్తవ వర్షపాతం: 1,351.4 మి.మీ

# జల విహారం.. ప్రతిపాదనలకే పరిమితం

ముథోల్ : బాసరకొచ్చే పర్యాటకులను ఆకట్టుకునే ఎస్సారెస్పీ బాసర బోటు విహారం ప్రతిపాదన దశలోనే నిలిచిపోయింది. రానున్న పుష్కరాల సందర్భంగా నిధులు మంజూరైతే గోదావరి పరీవాహక ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారనున్నాయి. ఈ సారి ప్రభుత్వం బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించింది. ఇందులో అభివృద్ధి జరిగేనా అన్నది వేచి చూడాలి. బాసర నుంచి ఎస్సారెస్పీ వరకు బోటు నడపాలనే యోచన చాలాకాలంగా ఉంది. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం శంకుస్థాపనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం అంశాన్ని ప్రస్తావించారు. పథకం పూర్తయితే కాళేశ్వరం జలాలతో ఎస్సారెస్పీ నిండాక బాసర –ఎస్సారెస్పీ మధ్య పడవలో వెళ్లవచ్చని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో సాగునీటి, పర్యాటకశాఖ అధికారులు బోటింగ్‌పై దృష్టి సారించారు. 2019లో ప్రయోగాత్మకంగా నడిపారు. త్వరలో సర్వీసులు ప్రారంభిస్తామని పర్యాటక శాఖ పేర్కొన్నా ఆ దిశగా కార్యాచరణకు నోచుకోలేదు.
**భక్తులకు ఆహ్లాదం**
ఆహ్లాదం, మధురానుభూతిని కలిగించేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టు సాకారమైతే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎస్సారెస్పీకి చేరుకొని అక్కడి నుంచి బాసరకు, బాసర నుంచి తిరిగి



శ్రీరామసాగర్‌కు పడవల ద్వారా ప్రయాణించే అవకాశం లభిస్తుంది. ఎస్సారెస్పీని ఆనుకుని ఉన్న నిజామాబాద్ జిల్లాలోని బస్వాపూర్, నాగాపూర్ గ్రామాల దగ్గర బోటింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేసి బాసర వరకు పడవలను నడపాలని గతంలో అధికారులు నిర్ణయించారు. కానీ కార్యరూపం దాల్చలేదు.
**అనుకూలతలు అనేకం**
పర్యాటకశాఖ చొరవ చూపి గోదావరిలో బోటు ప్రయాణాలను ప్రారంభిస్తే ఇరువైపులా రెండున్నర గంటల వ్యవధిలో గమ్యం చేరుకోవచ్చు. సుమారు 60 కిలోమీటర్ల మేర ఈ ప్రయాణం సాగుతుంది. మధ్యలో బ్రహ్మేశ్వరం, నిజామాబాద్ జిల్లాలోని ఉమ్మెడ, తుంగేన, తదితర పర్యాటక ప్రాంతాల వద్ద బోట్లు నిలిపినా మూడు గంటల్లో బాసరకు చేరుకోవచ్చు. వేసవి మినహా 8 నెలల పాటు పడవలను నడుపుకోవచ్చు.

## జన గణనకు ఏర్పాట్లు!

ఖమ్మం : జన గణన- 2027 నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా జన గణన రెండు దశల్లో చేపడుతున్నారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు హౌస్ లిస్టింగ్ (గృహాల జాబితా) బ్లాక్‌ల వారీగా లెక్కించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డిజిటల్ విధానంలో ఎన్యూమరేషన్ (జనాభా లెక్కల సేకరణ) చేస్తారు. జన గణనకు సంబంధించి జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలాల వారీగా అధికారులను కలెక్టర్ అనుదీప్ ఇటీవలే నియమించారు.

కలెక్టర్ జిల్లా స్థాయిలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా వ్యవహరిస్తారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అదనపు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా, డీఆర్ఓ జిల్లా సెన్సస్ అధికారిగా నియమితులయ్యారు. సీపీఓ, డీఈఓ, జడ్పీ సీఈఓ, డీపీఓ, డీఎఫ్ఓ, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి, ఏడీ, ఎస్ఓలు జిల్లా అదనపు సెన్సస్ అధికారులుగా వ్యవహరిస్తారు.

జనగణన నిర్వహణకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల వివరాలు (డేటా బేస్) జిల్లా ప్రణాళిక విభాగం అధికారులు సేకరిస్తున్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో సేకరించిన ఉద్యోగుల వివరాలను



నవీకరిస్తున్నారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నవారికి జన గణన విధులకు దూరంగా ఉంచుతారని సమాచారం.

కల్లూరు రెవెన్యూ డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఖమ్మం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీఓ సబ్ డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులుగా ఉంటారు. 20 మండలాల్లో తహసీల్దార్లు ఛార్జ్, ఎంపీడీఓలు అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమితులయ్యారు.

ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీల్లో కమిషనర్లు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా వ్యవహరిస్తారు. మేనేజర్లు అదనపు అధికారులుగా ఉంటారు. ఖమ్మం మున్సిపల్ పరిధిలో కమిషనర్ ప్రిన్సిపల్ సెన్సస్, అదనపు కమిషనర్ అదనపు ప్రిన్సిపల్ సెన్సస్, డిప్యూటీ కమిషనర్ ఛార్జ్ సెన్సస్, టౌన్ ప్లానింగ్ అధికారి అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారిగా నియమితు లయ్యారు. ఈ మేరకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తర్వులు జారీ చేశారు.

## డివిజన్లకు తుదిరూపు.. సైబరాబాద్‌లోకి మార్పు

జిన్నారం : గ్రేటర్ హైదరాబాద్ విభజనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగియ నుంది. ఈ నేపథ్యంలో నూతన కార్పొరేషన్‌లో పటాన్‌చెరు నియోజక వర్గంలోని 9 డివిజన్లు చేరనున్నాయి. స్థానిక యంత్రాంగం కూడా ఇందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి తుది రూపానికి తెచ్చారు. ప్రస్తుతం పటాన్‌చెరు నియోజకవర్గంలో 9 గ్రేటర్ డివిజన్లు ఉన్నాయి. ఇందులో అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిల్ కేంద్రాలు. పాతవి రామచంద్రాపురం, పటాన్‌చెరు, భారతీనగర్ డివిజన్‌లు కాగా నూతనంగా ఐడీఏ బొల్లారం, అమీన్‌పూర్, బీరంగూడ, తెల్లాపూర్, ముత్తంగి, జేపీ కాలనీలతో డివిజన్‌లు ఏర్పాటు చేశారు.

**నూతనంగా ఏర్పాటు చేయాలని**

సర్కిల్ మార్పుతో పాటు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని స్థానికంగా ఆందోళన నెలకొంది. కిష్టారెడ్డిపేట, పీజేఆర్ ఎంక్లేవ్‌లు డివిజన్‌లుగా చేయాలని నిరసన దీక్షలు చేశారు. అయితే అమీన్‌పూర్ లో నిర్వహిస్తున్న సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురం మార్చాలం టూ పలు వినతులు వచ్చాయి. భవన సమస్య వల్ల పటాన్‌చెరులో నిర్వహించే సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్‌లో నిర్వహిస్తున్నారు. దానిని పటాన్‌చెరులోనే నిర్వహించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు.



సైబరాబాద్ పేరుతో నూతన నగర పాలక సంస్థను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైన నేపథ్యంలో ఆ ప్రక్రియ అమలులోకి వచ్చిన తరువాతే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం దొరుకుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం అమీన్‌పూర్ సర్కిల్‌లో ఐదు డివిజన్లు, పటాన్‌చెరు లో నాలుగు డివిజన్లు ఉన్నాయి. ఇవన్నీ శేరిలింగంపల్లి జోనల్? కమిషనర్ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

**ఇప్పటికైనా పనులు జగేనా?..**

గత డిసెంబరు నుంచి గ్రేటర్‌లో విలీనమైన డివిజన్లలో వివిధరి రకాల పనులు జరగడం లేదు. ఇందుకు కారణం ఆన్‌లైన్ సేవలను నిలిపివే యడమే. పురపాలికల నుంచి గ్రేటర్‌గా మారడమే ఇందుకు కారణమని చెప్పొచ్చు. ప్రస్తుతం గ్రేటర్ నుంచి నూతనంగా ఏర్పాటవుతున్న సైబరాబాద్‌లోకి మారుతున్న నేపథ్యంలో జనన, మరణాల ధ్రువపత్రాలు, వివిధ రకాల అనుమతులు, అభివృద్ధి కార్యక్రమాలు, కార్యాలయాల్లో పన్నుల వసూలు వంటివి ఉందులో ఉన్నాయి. గత ఏడాదిగా అనేక రకాలుగా పటాన్‌చెరు నియోజకవర్గంలో మార్పులు వచ్చాయి. ఐదు పురపాలికలుగా మారడంతో పాటు 6 నూతన డివిజన్లు చేశారు. ప్రస్తుతం సైబరాబాద్‌లోకి తొమ్మిది డివిజన్లు చేరుతున్నాయి.

## కొరడా ఝులిపించి.. కబ్జాలు తొలగించి




హైదరాబాద్: నగరంలోని నాలుగు వేర్వేరు ప్రాంతాల్లోని భూ ఆక్రమణలపై హైడ్రా చర్యలు తీసుకుంది. సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలోని రూ.1,511 కోట్ల విలువైన భూములను రక్షించి కంచె ఏర్పాటు చేసింది. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కొండాపూర్‌లోని జంగంకుంట ఆక్రమణలపై ప్రచురించిన కథనంపై హైడ్రా స్పందించింది. ఆక్రమణ దారులపై రెవెన్యూ అధికారుల ద్వారా కేసు నమోదు చేయించారు. కుంట చుట్టూ మంగళవారం కంచె ఏర్పాటు చేశారు. రికార్డుల ప్రకారం కుంట 4 ఎకరాల్లో ఉండేదని, బహిరంగ మార్కెట్లో రూ.700 కోట్ల విలువ ఉంటుందని హైడ్రా వెల్లడించింది.

అల్వాల్ కొత్త చెరువులోని 8 ఎకరాల ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, నిర్వహణ కేంద్రం నడుస్తోందని, దాని వల్ల చెరువు కలుషితం అవుతోందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి.. ఆయా షెడ్లు, నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు.

**1,100 గజాల పార్కుకు రక్షణ..**

వనస్థలిపురం సాహెబ్‌నగర్ కలాన్‌లోని జక్కిడినగర్ కాలనీలో 650 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 132, 133లోని 12 ఎకరాల్లో 1982లో జక్కిడి కుటుంబం లేఅవుట్ చేసింది. అందులో పార్కుకు కేటాయించిన స్థలాన్ని లేఅవుట్ అభివృద్ధి చేసిన వ్యక్తులే ఇతరులకు విక్రయించారని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. విచారణలో పార్కు ఆక్రమణలను గుర్తించామని, ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన ప్రహరీని తొలగించి కంచె ఏర్పాటు చేశామని హైడ్రా వెల్లడించింది. మౌలాలి సర్కిల్ పరిధిలోని కాకతీయనగర్‌లోని రాధాకృష్ణ హౌసింగ్ కాలనీలో మరో 450 గజాల పార్కు స్థలాన్ని కూడా హైడ్రా అధికారులు ఆక్రమణల నుంచి రక్షించారు.

## డీట్ వేదిక.. ఉద్యోగం మీదిక..!



బాలాపూర్ : చదువుకు తగిన ఉద్యోగం.. యువత ఆకాంక్ష. ఇది నెరవేర్చేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ.. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీట్) ప్రోగ్రామ్ అందుబాటు లోకి తెచ్చింది. ఈ యాప్‌లో నమోదైన వారు తమ అర్హతలకు తగిన ఉద్యోగం పొందవచ్చు. అలాగే వయసుతో సంబంధం లేకుండా నైపుణ్య వృత్తి విద్య శిక్షణ పొంది, ఉద్యోగం సంపాదించే అవకాశం ఉంటుంది. ఈ యాప్ గతంలోనే ఉన్నప్పటికీ 2024లో మార్పులు చేర్పులు చేసి తిరిగి ప్రారంభించింది. సాఫ్ట్‌వేర్, పారిశ్రామిక రంగాల్లో... ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం సంస్థల చుట్టూ తిరుగుతుంటారు. ఎక్కడ ఖాళీలున్నాయో, ఎక్కడ లేవో తెలియక ఇబ్బం దులుపడుతుంటారు. ఈ సమస్య అధిగమించడానికి 'డీట్' ఉ పయుక్తంగా ఉంటుంది. ఇందులో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, పార్ట్‌టైమ్ ఉ ద్యోగావకాశాలుంటాయి. యాప్‌లో ఇప్పటికే వందల ప్రైవేటు కంపెనీలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి.

**మనకెలా తెలుస్తుంది..!..** అర్హతకు తగిన ఉద్యోగ సమాచారం మొబైల్‌కు నోటిఫికేషన్ వస్తుంది. దానిని పరిశీలించి దరఖాస్తు చేసుకోవచ్చు. నైపుణ్యాభివృద్ధికి అవకాశం.. ఇప్పటికే ఉద్యోగం చేస్తూ వివిధ అంశాల్లో నైపుణ్యం సాధించేందుకు యాప్‌లోని 'స్కిల్ డెవలప్‌మెంట్' విభాగంలో నమోదు చేసుకోవాలి. ఇందులో కంప్యూటర్ స్కిల్స్, సైబర్ సెక్యూరిటీ, డెటా సైన్స్, ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్, నెట్‌వర్కింగ్, యానిమేషన్, ఫ్యాషన్ డిజైనింగ్, జావా, పైథాన్, సీంం, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి అంశాల్లో ఆన్‌లైన్‌లో శిక్షణ పొంది ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించవచ్చు.

ప్రత్యేక కార్యాలయం.. డీట్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ంలో ప్రత్యేక విభాగం ఉంటుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దీనిపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం ఒక రిఫరల్ కోడ్ ఇచ్చి ఆయా కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు బడంగ్‌పేట డిగ్రీ కళాశాలలోని డీట్ కో-ఆర్డినేటర్ డా.జ్యోతి, ప్రిన్సిపల్ డా.సీహెచ్.ప్రసాద్ తెలిపారు.

ఎలా ఉపయోగించాలి? మొబైల్‌లో డీట్ యాప్ డౌన్‌లోడ్
జాబ్ సీకర్ విభాగంలో ప్రొఫైల్ నమోదు
విద్యార్హత, నైపుణ్యాల వివరాలు అప్‌లోడ్

## పేదల స్త్రీనిధి.. అక్రమార్కులకు పెన్నిధి!



కొత్తగూడెం : తక్కువ వడ్డీతో మహిళా సంఘాలకు అండగా నిలవాల్సిన స్త్రీనిధి రుణాలు పక్కదారిపట్టాయి. రుణ వాయిదాలు చెల్లించే విషయంలో కొందరు సిబ్బంది రూ.కోట్ల దుర్వినియోగానికి పాల్పడటం చర్చనీయాంశమవుతోంది. మహిళా సంఘాల సభ్యులు నేరుగా బ్యాంకులకు వెళ్లకుండా గ్రామ సమాఖ్య సహాయకురాలు (వీఓఏ) లేదా ఇతర సిబ్బంది చేతికి నగదు ఇవ్వటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. మహిళా సంఘాలు చెల్లించిన మొత్తాలను బ్యాంకుల్లో జమచేయకుండా సంబంధిత వీఓఏలు, సిబ్బంది సొంత అవసరాలకు వాడుకోవటంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 'స్త్రీనిధి' బకాయిల భారం తడిసి మోపెడైంది.

**రూ.123 కోట్లు పక్కదారి**

ఖమ్మం జిల్లాలో రూ.63కోట్లు, భద్రాద్రి జిల్లాలో రూ.60కోట్ల మేర స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టినట్లు అధికారులు చెబుతున్నారు. మహిళా సంఘాల పేరిట కొందరు మధ్యవర్తులు భారీమొత్తంలో స్వాహా చేసినట్లు తెలుస్తోంది. భద్రాద్రి జిల్లా బూర్గంపాడులో ఓ సీసీ.. సొంత అవసరాలకు రూ.45లక్షల స్త్రీనిధి సొమ్మును వినియోగించుకోగా.. ఖమ్మం జిల్లా కారేపల్లిలో ఓ వీఓఏ చేతివాటం ప్రదర్శించి రూ.17లక్షలు పక్కదారి పట్టించిన ఘటనలు ఇటీవల వెలుగుచూశాయి. ఉభయ జిల్లాల్లో సుమారు రూ.100కోట్లకు పైగా స్త్రీనిధి రుణాలను మధ్యవర్తులే పక్కదారి పట్టించినట్లు తెలుస్తుండటం గమనార్హం. స్వాహా చేసిన సొమ్ములతో కొందరు మధ్యవర్తులు వడ్డీ వ్యాపారాలు చేసి రూ.కోట్లకు పడగలెత్తినట్లు సమాచారం.

**ప్రశ్నార్థకంగా పారదర్శకత**

ఉభయ జిల్లాల్లోని 'స్త్రీనిధి'లో కొందరు ఉద్యోగుల పనితీరు ప్రశ్నార్థకం గా మారుతోంది. అక్రమాలకు పాల్పడిన వీఓఏలు లేదా సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవటంలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. సంస్థ నష్టపోయిన మొత్తాన్ని బాధ్యుల నుంచి స్వాధీనపర చుకోవటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సాధికారత కోసం కేటాయించిన స్త్రీనిధి సొమ్మును స్వాధీనపరచుకోకపోతే భవిష్యత్తులో అసలైన లబ్ధిదారులకు రుణాలందే అవకాశం లేకుండా పోతుంది. ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక బృందాలతో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**రికవరీలో అడ్డంకులు**

స్త్రీనిధి యాజమాన్యం రికవరీకి కఠిన ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయి లో ఆశించిన ఫలితాలు రావట్లేదు. భారీమొత్తంలోని బకాయిలను వసూలుచేయటానికి సరిపడా సిబ్బంది లేకపోవటం ఇబ్బందిగా మారుతోంది.

కొంతమంది రికవరీ సిబ్బంది స్థానిక ఒత్తిళ్లకు తలొగ్గి బకాయిల వసూళ్లలో మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలువినిపిస్తున్నాయి. నిధులను దారి మళ్లించిన కొందరు మధ్యవర్తులు.. అధికారుల కళ్లుగప్పి తప్పించుకోవటంతో వారిని పట్టుకోవటం సవాలుగా మారు తోంది.

భద్రాద్రి జిల్లాలో రూ.60కోట్ల బకాయిలను స్వాధీనపరచుకునేందుకు బృందాలను నియమించాం. స్త్రీనిధి రుణాలను సొంత అవసరాలకు వాడుకున్న వీఓఏలు, ఇతర సిబ్బందితో పాటు మహిళలు కిస్తీలను గడువులోగా చెల్లించేలా చూస్తున్నాం. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేస్తాం. శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్ఎం, భద్రాద్రి కొత్తగూడెం

## మేడారం... ఆర్టీసీకి బంగారం!.. జాతరకు రూ.20.24 కోట్ల ఆదాయం

హనుమకొండ : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నేపథ్యంలో ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రీజియన్ల నుంచి జనవరి 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు 4 వేల ప్రత్యేక బస్సులు నడిపించింది. వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల పరిధిలోని 51 ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు మేడారానికి రాకపోకలు సాగించాయి. దీంతో సంస్థకు రూ.కోట్లలో ఆదాయం సమకూరింది. రీజియన్‌లో మొత్తం 1,711 బస్సులు 25,027 ట్రిప్పుల ద్వారా 28.06 లక్షల కి.మీ. రాకపోకలు సాగించి రూ.20.24 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. మొత్తం 12.33 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో పురుషుల కంటే వారే ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. మొత్తం 6.80 లక్షల మంది మహిళలు ప్రయాణించగా, 5.53 లక్షల మంది పురుషులు రాకపోకలు సాగిం



చారు. అయితే తిరుగు ప్రయాణంలో భాగంగా 30, 31వ తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతర ముగిసిన అనంతరం అక్కడే మిగిలిపోయిన భక్తులను వారి ప్రాంతాలకు చేరవేయడంలో అధికారులు, ఆర్టీసీ విఫలమైంది. కేవలం జాతర వరకే బస్సులు నడిపించి చేతులు దులుపుకోవడంతో భక్తులు తిరుగు ప్రయాణానికి ఇబ్బందులు పడ్డారు.

ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు సమష్టి కృషితోనే జాతరను విజయవంతం చేశాం. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూశాం. అనుకున్న మేరకు లక్ష్యాన్ని చేరుకోగలిగాం. బస్సులు ఎక్కడా ప్రమాదాలు జరుగకుండా సేవలందించాం. ఈ జాతరలో కొన్ని లోపాలను గుర్తిం చి వాటిపై విశ్లేషణ చేస్తు న్నాం.
డి.విజయభాను, ఆర్టీసీ ఆర్ఎం, వరంగల్

## పులి చిక్కేనా? జనాల్లో భయం వీడేనా?

కోహెడ : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఆరెపల్లి పరిసరాల్లో మూడు రోజుల క్రితం పశువులపై పంజా విసిరిన పెద్దపులి ఇప్పటికీ అధికారులకు చిక్కలేదు. పులికి అనుకూలంగా అటవీ ప్రాంతం ఉ ంది. జంతువును ట్రాక్ చేయడానికి అడ్డంకిగా మారుతోంది. దానికి సరిపడా ఆహారం దొరకడంతో ఎత్తైన చెట్లు, తంగ, లోయలు దానికి స్థావరంగా మారుతోందని అధికారులు భావిస్తున్నారు. పులిని పట్టుకునేందుకు జిల్లా అటవీశాఖ అధికారిణి పద్మజారాణి, హుస్నాబాద్ రేంజ్ అధికారి సిద్దార్థరెడ్డి సంరక్షణ బృందానికి సూచనలు చేస్తున్నారు.

గుట్టల్లో బోన్లు, మోషన్ కెమెరాల ఏర్పాటు

సింగరాయ గుట్టలు, ఆరెపల్లి, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, శనిగరం, ధర్మసాగర్‌పల్లి పరిసరాల అటవీ ప్రాంతం మొత్తం 45 కి.మీ. వ్యాపించి ఉంది. నాలుగు రోజుల క్రితం పశువులను చంపింది. వాటి కళేబరాలను లాక్కెళుతూ తింటున్నట్లు కదలికలను మోషన్ కెమెరాల ద్వారా అధికారులు పసిగడుతున్నారు. సింగరాయ గుట్టల్లో బోన్లు, కెమెరాలు పెట్టారు. గతంలో ఎప్పుడూ ఈ ప్రాంతాల్లో పులి సంచరించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో దారుల వెంట ప్రయాణించాలంటే ప్రజలు భయపడుతున్నారు. జీవాలను మేతకు తీసుకెళ్లలేకపోతున్నారు. పులి రెస్క్యూ టీం నిపుణులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మత్తు ఇంజక్షన్లతో చిక్కితే తరలించడానికి వన్య ప్రాణుల రక్షణ వాహనం సిద్ధంగా ఉంచారు. అటవీ అధికారుల సూచనల మేరకు విద్యుత్తు శాఖ వారు వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్తు సరఫరాను ఉదయం మాత్రమే ఇస్తున్నారు. రాత్రి వేళ రైతులు పొలాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రజలు సహకరిస్తున్నారని.. పులి అడుగుజాడలు గమనిస్తున్నామ ని సిద్దిపేట జిల్లా అటవీ శాఖ అధికారిణి పద్మజారాణి తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలకు సూచనలు చేశామన్నారు.

## 'అంటు'కుంది.. ఉపాధి!

కూసుమంచి : కూసుమంచి మండలం లోక్యాతండాకు చెందిన పలువురు యువకులు గతంలో ఉపాధి కోసం వలస వెళ్లేవారు. రాజమహేంద్రవరం, కడియంలో మామిడి మొక్కలను అంటుకట్టే కూలీ పనులు చేసేవారు. స్వగ్రామంలో మామిడి అంటు మొక్కల నర్సరీలు ఏర్పాటుచేస్తే లాభసాటిగా ఉండటంతో పాటు వందలాది మందికి ఉపాధి కల్పించవచ్చునని భావించారు. సుమారు 15ఏళ్ల క్రితం పది మంది యువకులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. వీరిని చూసి ఇంకొందరు ముందుకొచ్చారు. ఇప్పుడు లోక్యాతండాలో సుమారు 60 నర్సరీలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి నుంచి నాణ్యమైన అంటు మొక్కలు ఎగుమతి అవుతున్నాయి.

**ఏప్రిల్ నుంచి పనులు**

నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర జిల్లాల్లో మామిడి టెంకలను ఏప్రిల్‌లో సేకరిస్తారు. ఆయా జిల్లాల్లో ఆంచూర్ కోసం మామిడి వినియోగం ఎక్కువ. అందుకే అక్కడ టెంకలు విరివిగా లభిస్తాయి. లక్ష మొక్కలు పెంచాలనుకునే నర్సరీ నిర్వాహకులు రెండు లక్షల టెంకలు సేకరిస్తారు. నర్సరీలకు చేరిన నాణ్యమైన మట్టిని ప్లాస్టిక్ సంచుల్లో నింపుతారు. ప్రతి పాకెట్‌కు 70 పైసల చొప్పున కూలీలకు చెల్లిస్తారు. లక్ష మొక్కల నర్సరీ ద్వారా కూలీలకు రూ.70వేలు సమకూరుతాయి. పాకెట్లు నింపుతున్న కూలీలకు ఎరువు కలిపిన మట్టిని చేరవేసేందుకు పురుషులను నియమిస్తారు. ఒక్కొక్కరికి రూ.800 చొప్పున రూ.20వేలు వెచ్చిస్తారు. అంటుకట్టేందుకు (గ్రాఫ్టింగ్) నిపుణులకు ప్రతి మొక్కకు రూ.2 చొప్పున నిర్వాహకులు చెల్లిస్తారు. ఈరకంగా రూ.2లక్షలు ఖర్చవుతాయి. కలుపు తీసేందుకు పది మంది చొప్పున కనీసం పది రోజుల పాటు కూలీలు అవసరం. వీరికి రూ.50వేలు చెల్లిస్తారు. టెంకల శుద్ధి, మట్టి నింపిన సంచుల్లో టెంకలు నాటేందుకు 50 పైసల చొప్పున ఖర్చవుతుంది. తద్వారా రూ.50వేలు కూలీలకు చేరుతా యి. నాణ్యమైన మొక్కలు ఎంపిక (గ్రేడింగ్) చేసి అంటుకడతారు. డిసెంబర్ చివరి నాటికి అంటు మొక్కలను లారీల్లో ఎగుమతి చేస్తారు. 60 పైసల చొప్పున లక్ష మొక్కల ఎగుమతికి రూ.60వేలు చెల్లిస్తారు. టెంకల సేకరణ నుంచి మొక్కల ఎగుమతి వరకు లక్ష మొక్కల నర్సరీకి సుమారు రూ.16-18లక్షలు పెట్టుబడి పెడతారు. ఖర్చులు పోనూ తొమ్మిది నెలలకు సుమారు రూ.6లక్షలకు పైగా ఆదాయం సముపార్జిస్తారు. ఈసారి అధిక వర్షాలతో ఆదాయం రూ.5లక్షల వరకు పరిమితమవుతోందని సమాచారం. ప్రతి సీజన్‌లో సుమారు 2వేల మందికి లోక్యాతండాలో ఉపాధి లభిస్తుండటం గమనార్హం. సుమారు లక్ష మొక్కలు పెంచే నిర్వాహకులు రూ.5.50 లక్షల వరకు కూలీలకు చెల్లిస్తున్నారు. లోక్యాతండా, సమీప గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది కూలీలు వస్తుంటారు. వడ్తియా ధర్మా, నర్సరీ నిర్వాహకుడు

# అక్షరాల నిర్లక్ష్యం.. దక్కని వ్యవసాయం

ఖమ్మం: జిల్లాలో రుణాల జారీ విషయంలో బ్యాంకర్లు ప్రాధాన్య రంగాలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 57.88 శాతం లక్ష్యం చేరారు. విద్యార్థుల ఉన్నత చదువులు, వ్యవసాయ మౌలిక వసతుల కల్పనకు కేటాయించిన రుణాల్లో పావలా వంతూ ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మిగిలిన రంగాల్లో ముందంజలో ఉంటూ.. కీలక రంగాలను వదిలేయడం విచారకరం. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు అంటే సుమారు 70 రోజుల్లో అన్ని రంగాల్లో లక్ష్యం చేరడం కష్టమేనని తెలుస్తోంది.

**ప్రాధాన్య రంగాలు.. లక్ష్యాలు**

జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం రూ.12,204.95 కోట్ల రుణాలు ఇవ్వాలని 31 బ్యాంకులకు లక్ష్యం నిర్దేశించారు. గత నెలాఖరులో అదనపు కలెక్టర్? శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రెండో త్రైమాసిక సమీక్ష సమావేశం వరకు రూ.7,064.07 కోట్లు మాత్రమే ఇచ్చారు. ప్రాధాన్య రంగాల్లో పెద్దగా పురోగతి లేదు.

వ్యవసాయ ఆధారిత రుణాలు సగం వరకే పంపిణీ చేశారు. ఇందులో ఇన్?ఫ్రా రుణాలు 19 శాతమే ఉన్నాయి. వీటి వినియోగంపై అవగాహన లేక రైతులు లబ్ధి పొందటం లేదు.

విద్యారుణాలు రూ.97కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తే..14 శాతమే పంపిణీ చేయటం విచారకరం. విద్యారుణం కోసం నేరుగా పీఎం విద్యాలక్ష్మి పోర్టర్?లో దరఖాస్తు చేసుకోవాలి. వాటిని బ్యాంకర్లు పరిశీలించి మంజూరు చేస్తారు. ఎన్ని అర్జీలు వచ్చాయి..ఎంతమందికి ఇచ్చారో సమాచారం లేదంటూ అదనపు కలెక్టర్? సమీక్షలో అధికారులు చేతులెత్తేయటం గమనార్హం. అమెరికాలో నెలకొన్న పరిస్థితుల వల్ల ఆ దేశం వెళ్లేవారు తగ్గారని, వీసాలు సకాలంలో దొరక్క లక్ష్యాన్ని చేరలేకపోయామని బ్యాంకర్లు చెబుతున్నారు. విద్యార్థులు, యువతకు అవగాహన కల్పిస్తే ప్రతిఫలం ఉంటుంది.

గృహ రుణాల్లో మాత్రం పురోగతి కనిపిస్తోంది. ఇళ్లు లేదా స్థలం తనఖా పెట్టుకోవడం, క్రెడిట్? స్కోర్, వేతనం ఆధారంగా ఈ రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా 153 శాతం ఇవ్వగలిగారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించటానికి రూ.3వేల కోట్లు కేటాయించగా.. సగం పంపిణీ చేశారు. వివిధ కారణాలతో కొర్రీలు పెడుతూ దరఖాస్తులు తిరస్కరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇతర రంగాల్లో 123 శాతం రుణాలు ఇవ్వటం, ప్రాధాన్య రంగాలను విస్మరించటం అధికారుల పర్యవేక్షణ లేమిని ఎత్తిచూపుతోంది.వచ్చే త్రైమాసిక సమావేశంలోపు ప్రాధాన్య రంగాల్లో నిర్దేశిత లక్ష్యాన్ని బ్యాంకర్లు చేరేలా చర్యలు తీసుకుంటామని లీడ్? బ్యాంక్? మేనేజర్ రవిప్రసాద్‌కు తెలిపారు.

## సొసైటీ సొమ్ము.. పోతేపోనీ లెమ్ము!

మెదక్: అన్నదాతలకు అండగా నిలిచే సహకార సంఘాల్లో అక్రమాలు జరుగుతున్నాయి. దీర్ఘకాలిక రుణాల పంపిణీ, ఎరువుల సరఫరా, ఇతర వ్యవహారాల్లో గుట్టుగా సాగిపోతోంది. నిజాలు నిగ్గుతేల్చి అక్రమార్కుల నుంచి సొమ్ము వసూలు చేయాల్సిన యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. విచారణ పేరిట ఏళ్లుగా కాలయాపన చేస్తూ, వారికే సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మెదక్? జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్? సొసైటీలో అక్రమాలు జరిగాయని 2024 డిసెంబరులో నిర్ధారణ జరగగా ఇటీవల కార్యదర్శిని సస్పెండ్? చేశారు. సొమ్ము రికవరీ అతీగతీ లేదు. ఉమ్మడి జిల్లాలోని పలు సంఘాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

**వెలుగులోకి ఇలా..**

మెదక్? జిల్లాలోని ఆరు సంఘాల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. రేగోడ్, మదూరు సంఘాల్లో విచారణ జరుగుతున్నా ఇప్పటికీ కొలిక్కి రాలేదు.

సిద్దిపేట జిల్లా నంగునూరు, దుబ్బాక సంఘాల్లోనూ ఇదే పరిస్థితి. దుబ్బాకలో సీఈఓను సస్పెండ్? చేసి మమ అనిపించారు.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు సంఘాల్లో భారీగా నిధులు దుర్వినియోగం అయినట్లు తేలింది. అయినా ఇంతవరకు చర్యలు శూన్యం.

చేతివాటం చూపుతూ..

రైతులకు చేయూత ఇవ్వాల్సిన సంఘాల్లో సిబ్బందితో పాటు పాలకవర్గాల సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులున్నాయి. సంఘాల ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట భారీగా దోపిడీకి పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపకుంటే మరింత అవినీతి పెరిగి సహకార సంఘాలు కుదేలు కానున్నాయి.

నోటీసులతోనే సరి..

సంఘంలో అక్రమాలు జరిగితే ఆ నిధులను ఆరునెలల్లో రికవరీ చేయాలన్నది నిబంధన. ఉమ్మడి జిల్లాలో నోటీసులతోనే సరిపెడుతున్నారు. రామాయంపేట మండలం కోనాపూర్?లో రూ.1.05 కోట్లు దుర్వినియోగం జరిగిందని తేలింది. దుబ్బాకలో 2022లోనే రూ.40 లక్షల నిధులు స్వాహా చేసి నాలుగేళ్లు గడుస్తున్నా రికవరీ చేయలేదు. మెదక్? జిల్లా టేక్మాల్? సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టలేదు.

| జిల్లా | సంఘాలు | సభ్యులు |
|---|---|---|
| సంగారెడ్డి | 53 | 2,13,507 |
| సిద్దిపేట | 21 | 1,21,180 |
| మెదక్? | 37 | 98,925 |

## నాలుగు పురాలు ఆమెకే..

మెదక్? అన్ని రంగాల్లో మహిళలకు అగ్రతాంబూలం ఇస్తున్నారు. ఇదే క్రమంలో రాజకీయాల్లో వారి ఆధిపత్యం పెరుగుతోంది. ఉన్నత విద్య అభ్యసించి, ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో కొందరు, వారసత్వంగా మరికొందరు ముందుకు వస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సై అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు వారికే కేటాయించడంతో వారి ప్రాతినిధ్యం పెరిగింది. ప్రస్తుత పుర పోరులోనూ వీరి ఆధిపత్యం స్పష్టంగా కనిపించనుంది.

అధ్యక్ష స్థానాలతో పాటు..జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలైన మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట అధ్యక్ష స్థానాలు అతివలకే రిజర్వ్? కావడం గమనార్హం. వార్డు స్థానాల్లో 50 శాతం వారికే కేటాయించారు. నాలుగు పట్టణాల్లోని 75 వార్డుల్లో 37 చోట్ల అతివలే పోటీ చేయనున్నారు. మరోవైపు అన్?రిజర్వ్?తో పాటు ఆయా సామాజిక వర్గాలకు కేటాయించిన జనరల్? స్థానాల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదు.

ఇప్పటికే సిద్ధం..వార్డుల నుంచి అత్యధిక మంది మహిళలు పోటీకి సిద్ధమయ్యారు. మెదక్? ఛైర్?పర్సన్? స్థానం బీసీ మహిళకు, మిగిలిన మూడు మున్సిపాలిటీల అధ్యక్ష స్థానాలు జనరల్? మహిళకు కేటాయించిన విషయం విదితమే. దీంతో ఆయా రాజకీయ పార్టీల్లో తీవ్ర పోటీ నెలకొననుంది. జిల్లా కేంద్రం మెదక్?లో 25 ఏళ్ల అనంతరం అధ్యక్ష స్థానం మహిళలకు దక్కనుంది. 2000లో ప్రత్యక్షంగా నిర్వహించిన ఎన్నికల్లో ఛైర్మన్ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ చేయగా, తిరిగి ఈ సారి బీసీ మహిళకు కేటాయించారు.

# ఆధునిక విధానం.. ఆదిలోనే గ్రహణం



హైదరాబాద్: నగరం చుట్టూ ఉన్న రూ.వందల కోట్ల భూములను కాపాడుకునేందుకు హెచ్?ఎండీఏ ప్రతిపాదించిన జియోట్యాగ్? ప్రక్రియకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. గతంలో ప్రతిపాదించినప్పటికీ ఈ అత్యాధునిక సాంకేతిక విధానం ముందుకు సాగడం లేదు. నగరం చుట్టూ ఉన్న పలు విలువైన భూములకు గతంలో కంచెలు నిర్మించేందుకు హెచ్?ఎండీఏ సిద్ధమైంది. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు కూడా. ఆక్రమణలు పకడ్బందీగా అడ్డుకునేందుకు జియోట్యాగ్ చేయాలని నిర్ణయించినప్పటికీ పూర్తి కాలేదు. 7 జిల్లాల పరిధిలో వందల ఎకరాల భూములున్నాయి. ఇప్పటికే కొన్నింటిని ఆన్‌లైన్ వేలం ద్వారా ఇదివరకే హెచ్?ఎండీఏ విక్రయించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి పరిధిలో ఇంకా వేల కోట్ల విలువైన భూములున్నాయి. వీటి రక్షణ విషయంలో పకడ్బందీ చర్యలు లేక ఆక్రమణలపాలవుతున్నాయి. శంషాబాద్, మియాపూర్‌లో ఉన్న భూములే ఇందుకు ఉదాహరణ. గతంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్?ఎండీఏకు సంబంధించి 181 ఎకరాల భూముల్లో ఏకంగా 50 ఎకరాలు ఆక్రమించారు. చివరికి సుప్రీంకోర్టు కోర్టుకు వరకు వెళ్లి ఆక్రమణదారులను అడ్డుకున్నారు.

**ప్రతిపాదించిన భూములు ఎకరాల్లో..**

జవహర్‌నగర్.. 1300, ఆరుట్ల (సంగారెడ్డి).. 106, ఇంద్రకరణ్? గ్రామం (సంగారెడ్డి).. 140, కంది గ్రామం (పటాన్?చెరు).. 50, శంకరంపేట్? (సంగారెడ్డి).. 85, చిట్కుల్? (పటాన్?చెరు).. 50, బుధేరా (సంగారెడ్డి).. 90.

**సాంకేతికతతో..** ఈ నేపథ్యంలో ప్రతి భూమికి జియోట్యాగ్? చేయడం వల్ల అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరిగినా గూగుల్? ఇమేజ్?లతో ఇట్టే తెలిసిపోతుంది. వెంటనే అధికారులకు నోటిఫికేషన్? ద్వారా సమాచారం అందుతుంది. స్థానిక అధికారులు అప్రమత్తమై అడ్డుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నిఘా లేక ఎక్కడ ఆక్రమణలు జరిగినా కొన్నిరోజుల వరకు తెలియడం లేదు. వీటిని రక్షించుకోవడం తలకు మించిన భారం అవుతోంది. తగిన ఆధారాలు కోర్టు ముందు ఉంచి స్టే తొలగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. జియోట్యాగ్? వల్ల ఇలాంటి ముప్పు తప్పుతుంది.

# వీటి ధరలు వింటే దడే!



ముత్తారం : ఒకవైపు కూరగాయల ధరలు, మరోవైపు మాంసాహార ధరలు పెరగడంతో మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర నిరాశలో ఉన్నాయి. ఆరోగ్యానికి మేలు చేసే గుడ్డు తినలేని పరిస్థితి నెలకొంది. కోడి మాంసం ధర విపరీతంగా పెరిగి సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి.

**60 శాతం పెరిగిన గుడ్డు ధర**

కొద్ది రోజుల కిందటివరకు రిటైల్ మార్కెట్‌లో రూ.5గా ఉన్న కోడిగుడ్డు ధర.. ప్రస్తుతం రూ.8కి చేరింది. దీంతో 30 గుడ్ల ట్రే ధర రూ.150 నుంచి రూ.240కి పెరిగింది. ఇది గతంతో పోలిస్తే సుమారు 60 శాతం ధర పెరుగుదల కన్పిస్తోంది. మారుమూల గ్రామాల్లో కొన్నిచోట్ల గుడ్డును రూ.9 లకు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొంది.

**కిలో రూ.320**

కోడిగుడ్ల ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని ఫారం నిర్వాహకులు చెబుతున్నారు. చలికాలంలో కోళ్ల ఫారాల్లో గుడ్ల ఉత్పత్తి సాధారణంగా తగ్గుతుంది. ఈసారి మాత్రం ఉత్పత్తి పడిపోయింది. ఫలితంగా గుడ్లకు డిమాండ్ పెరిగి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సంక్రాంతి ముగిసి మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తున్న వేళ కోడిమాంసం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే చికెన్ ధరలు కిలోకు రూ.320 ఉంది. జాతర నాటికి రూ.350 దాటే అవకాశముందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**తగ్గిన అమ్మకాలు**

మేక, గొర్రెల ధరలు అధికంగా ఉండటంతో.. మాంసాహారం కోసం కోళ్లపై ఆధారపడే పేద, మధ్యతరగతివారు ఇప్పుడు చికెన్? కొనాలంటేనే ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. కోడిమాంసం, గుడ్డు ధరలు ఆకాశాన్ని అంటడంతో వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో గుడ్ల అమ్మకాలు గణనీయంగా తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. గతంలో రోజువారీ కూలీలు విరివిగా గుడ్లు కొనుగోలు చేసేవారని.. ప్రస్తుతం ఇతర ప్రత్యామ్నాయాలను వెతుక్కుంటున్నారని చెబుతున్నారు.

# సెటిల్‌మెంట్లు.. బెదిరింపులు



మొన్నటి వరకు ప్రజాప్రతినిధులకు తమ వంతు సాయం చేస్తూ వచ్చిన కొంతమంది యువకులు ప్రస్తుతం కరీంనగర్?లో 'భాయ్'లుగా చెలామణి అవుతున్నారు. చిన్న చిన్న సెటిల్‌మెంట్లు చేసుకునే స్థాయి నుంచి దాడులు చేసే వరకు ఎదిగారు. కేసులు నమోదు చేసిన పోలీసులతోనే సన్నిహితంగా ఉంటూ పలుకుబడిని ప్రదర్శిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలున్నాయి. వారి బలం.. నేతల బలగంతో ఆగడాలు కొనసాగిస్తున్నారు.

**ఒకఒంటరిగా వచ్చి.. జట్టుగా ఏర్పడి..**

కేసులు, అనేక వ్యవహారాల సెటిల్‌మెంట్లను పరిష్కరించి వచ్చే డబ్బులతో జల్సాలు చేస్తూ.. విదేశాల్లో విహార యాత్రలకు వెళ్తున్నారు. లగ్జరీ లైఫ్? కోసం కొత్త కార్లు కొనుగోలు చేస్తూ హుందాతనాన్ని ప్రదర్శిస్తున్నారు. చిన్న కేసులతో మొదలైన చీకటి వ్యవహారం రౌడీషీటర్ల వరకు చేరుతుంది.

ముందు ఒంటరిగా వచ్చి ముఠాగా ఏర్పడి దందాలు కొనసాగిస్తున్నారు. ఇతర జిల్లాలకు చెందిన కొందరు రౌడీషీటర్లు రియల్? ఎస్టేట్ వ్యాపారం పేరుతో కరీంనగర్‌లో చెలామణి అవుతున్నారు. కేసులైతే స్థానిక పోలీసు అధికారులతో చర్చించి వారికి ముట్టజెప్పిన తర్వాతే వారి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. వారు సమస్యలను పరిష్కరిస్తునట్లుగా వీడియోలు తీసి, పది మందికి తెలిసేలా సామాజిక మాధ్యమంలో వదులుతున్నారు.

2023 నుంచి 2025 వరకు మూడేళ్లలో 600 మందిపై పోలీసులు రౌడీషీట్లు తెరిచారు. మూడేళ్లలో మరో 1030 మందిని అనుమానితులుగా గుర్తించారు. కరీంనగర్‌తోపాటు శివారు ప్రాంతాల్లోని భవనాలను అద్దెకు తీసుకొని దందా కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలను అడ్డాలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ విషయాలు కొందరు బాధితులు స్థానిక పోలీసుల దృష్టికి వెళ్లినా వారు పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

**అన్ని వ్యవహారాల్లో తలదూర్చుతూ..**

భూ వ్యవహారాలతోపాటు ఇతర అంశాల్లో తలదూర్చుతున్నారు. ఆ వ్యవహారాలను పరిష్కరించి డబ్బులు దండుకోవడం.. లేదంటే బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారు. కొంతమంది 'భాయ్?'గా చెలామణి అవుతూ ఇదే తమ వృత్తిగా మార్చుకుంటున్నారు. ఆదిలోనే అదుపు చేయకుంటే ప్రమాదకరంగా మారే అవకాశముందని బాధితులు పేర్కొంటున్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులకు అండగా ఉంటూ.. వారు చెప్పిన వ్యవహారాలను తెరవెనుక ఉండి నడిపించే కొందరు ఇష్టం వచ్చినట్లు బెదిరింపులకు పాల్పడుతున్నారు. అడ్డు చెప్పే వారిని బెదిరించడం లాంటివి చేస్తున్నారు. చిన్న చిన్న వ్యవహారాల్లో తలదూర్చి కేసులు అయినా సరే 'అన్న' ఉన్నాడనే ధీమాతో ఏమైనా చేయడానికైనా తెగిస్తున్నారు. దాడులకు పాల్పడి కొన్నాళ్లు అజ్ఞాత జీవితం గడిపి.. మళ్లీ రంగంలోకి దిగుతున్నారు.

# జలమండలికి బకాయిల భారం

రాబడి, వ్యయాల మధ్య తీవ్రమైన అంతరంతో సతమతమవుతున్న జలమండలికి మొండి బకాయిలు సమస్యగా మారాయి. అభివృద్ధి పనులకు నిధుల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీనికి తోడు ఏళ్లయినా వసూలు కాని రూ.కోట్ల బకాయిలు భారంగా మారాయి. బకాయిల వసూళ్లకు జలమండలి చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రాకపోగా.. అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. జలమండలికి రావాల్సిన బకాయిలు రూ.4800 కోట్లకుపైగా ఉండటంతో వీటిని ఎలా రాబట్టుకోవాలని జలమండలి తర్జనభర్జన పడుతోంది. వడ్డీ రాయితీ ఇచ్చి చెల్లింపులకు ప్రత్యేక గడువు ఇచ్చినా నామమాత్రంగా కూడా వసూలు కావడంలేదు. ప్రతినెలా రాబడి, వ్యయం మధ్య రూ.130 కోట్ల దాకా అంతరం ఉండటంతో కొత్తగా అభివృద్ధి పనులకు రుణాలు లేదా ప్రభుత్వంపై ఆధారపడాల్సి వస్తోంది. నీటి సరఫరా లేదా మురుగునీటి వ్యవస్థకు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులకు జలమండలి ఇబ్బంది పడుతోంది. బల్క్? కనెక్షన్లు, కాలనీల నుంచే రూ.1500 కోట్లు బకాయిలు ఉండగా గృహ, వాణిజ్య కనెక్షన్ల నుంచి రూ.1000 కోట్లకు పైగా వసూలు కావాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి భారీగా బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఈ రెండు విభాగాల నుంచి రూ.1800 కోట్లకుపైగా బకాయిలు ఉన్నాయి. వాటిని చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర సంస్థలకు లేఖలు రాస్తున్నా ప్రయోజనం ఉండటంలేదని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.

# ఇలా వదిలేస్తే 'పుట్టవా.. కుట్టవా?'

హైదరాబాద్ : గుర్రపుడెక్క.. చెరువంతా ఆక్రమించి దోమలు పెరిగేందుకు కారణమవుతోంది. నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటోంది. జలచరాలు అంతరించిపోయి దోమలు గుడ్లు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతోంది. ఫలితంగా దోమలు పెరిగి పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కంటి మీద కునుకు ఉండట్లేదు. ఏడాదిగా తొలగించే పనులు బల్దియా చేపట్టకపోవడంతో తటాకాలన్నీ గుర్రపుడెక్కతో నిండిపోయాయి. రూ.100 కోట్లతో సుందరీకరించిన దుర్గంచెరువు కూడా గుర్రపుడెక్కతో నిండిపోయిందంటే నిర్వహణ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**ఏమిటీ గుర్రపుడెక్క**

గుర్రపుడెక్క నీటిలో తేలియాడే తీగజాతి కలుపు మొక్క. మురుగునీటిలో వేగంగా పెరుగుతుంది. నీటిపై ఆకుపచ్చని తివాచీలా విస్తరిస్తుంది. దోమలు పెరుగుతాయి. ఇంతటి సమస్యాత్మకమైన ఈ కలుపు మొక్కను పలు సంస్థలు సంపదగా మార్చుతున్నాయి. తాళ్లు, బుట్టలు అల్లేందుకు, సేంద్రియ ఎరువు తయారీకి ఉపయోగిస్తుండగా బల్దియా కళ్లప్పగించి చూస్తోంది.



**మొక్కుబడిగా యంత్రాలు**

ఈ గుర్రపుడెక్కను తొలగించేందుకు జీహెచ్?ఎంసీ గతంలో 2 రకాల వ్యూహాలను అమలు చేసేది. 1–5 ఎకరాల్లోపు విస్తీర్ణం, తక్కువ లోతున్న చెరువుల్లో సిబ్బందితో ఆకును తొలగించేది. లోతైన చెరువుల్లో ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టర్లతో (ఎఫ్‌టీసీ) పనులు చేయించేది. ఏడాదిగా పనులు జరగడం లేదు. జోన్?కు 1 చొప్పున అద్దెకు తీసుకున్న 6 ఎఫ్?టీసీల్లో 3 మాత్రమే పనిచేస్తున్నాయి.

**90 శాతం చెరువుల్లో సమస్య**

హైటెక్‌సిటీలోని దుర్గం చెరువు, సికింద్రాబాద్ బోయినపల్లిలోని హస్మత్‌పేట లేక్, కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు, మూసాపేటలోని మైసమ్మకుంట, కైత్లాపూర్‌లోని కాముని చెరువు, ప్రగతినగర్?లోని అంబీర్ చెరువు, కూకట్‌పల్లిలోని పరికి చెరువు, హైదర్?నగర్?లోని ఆలి తలాబ్ చెరువు.. ఇలా చెప్పుకొంటూపోతే 185 తటాకాల్లో 90 శాతం గుర్రపుడెక్కతో నిండి ఉన్నాయి.

గతేడాది నమోదైన డెంగీ కేసులు.. 1,977

దోమల నియంత్రణకు ఏటా బల్దియా ఖర్చు.. రూ.20 కోట్లు

ఎంటమాలజీ విభాగంలో అధికారులు, సిబ్బంది సంఖ్య.. 2,250

# చిన్న తప్పిదం.. భవిత అంధకారం!

తూప్రాన్ :తూప్రాన్‌కు చెందిన ఓ యువకుడు గంజాయి సేవించే స్నేహితులతో కలిశాడు. సరఫరా చేయడం మొదలు పెట్టాడు. లాభాలు రావడంతో ఇతర రాష్ట్రాల ముఠా సభ్యులతో చేతులు కలిపి క్రయవిక్రయాలు చేయడం ప్రారంభించాడు. నిఘా పెట్టిన పోలీసులు మూడు నెలల క్రితం పట్టుకొని ఆ కేసులో సంబంధం ఉన్న నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ముగ్గురు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా చెడుదారిన వెళ్లి జైలు పాలయ్యారు.

తూప్రాన్‌తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది యువకులు ఓ హోటల్‌లో మద్యం తాగి యువకులతో గొడవపడ్డారు. తాగిన మైకంలో దాడి చేశారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. హోటల్ నిర్వాహకులు తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా 8 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఇద్దరు ఇంజినీరింగ్, మరో ముగ్గురు డిగ్రీ చదివిన వారున్నారు. ఇద్దరు విదేశాలకు వెళ్లి చదవాలని భావించినా కేసులతో వారి కల నెరవేరలేదు.

ఇటీవల తూప్రాన్ ప్రాంతానికి చెందిన ఆరుగురు యువకులు ఆన్?లైన్? గేమ్?లతో పరిచయమై రెండు నెలల క్రితం హైదరాబాద్?కు ద్విచక్ర వాహనాలపై వెళ్లారు. వివిధ ప్రాంతాల్లో సాయంత్రం సమయంలో ఫుటుగా తాగారు. తిరిగి వస్తుండగా మేడ్చల్? శివారులో ముగ్గురు యువకులు డ్రైంకెన్? డ్రైవ్?లో పోలీసులకు పట్టుబడ్డారు. ఇందులో ఒక యువకుడు రెండోసారి పట్టుబడటం గమనార్హం.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం.. చిన్న తప్పిదాలతో యువకులు వారి బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారు. ఉమ్మడి మెదక్? జిల్లాలోని ప్రధాన పట్టణాలు, గ్రామాల్లో యువకులు చెడు అలవాట్లకు దగ్గర పోలీసు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. కొందరు క్షణికావేశంలో, మరికొంత మంది మద్యం మత్తులో గొడవల్లో తలదూర్చి దాడులకు పాల్పడుతున్నట్లు పోలీసుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇంకా పలువురు యువకులు గంజాయి సేవించడం అలవాటుగా చేసుకొని వ్యాపారులుగా మారి కేసుల్లో ఇరుక్కొని కటకటాలపాలయ్యారు.

కేసులతో ఉద్యోగాలకు దూరమవుతున్న యువత నరేందర్‌గౌడ్, డీఎస్పీ, తూప్రాన్‌యువకులు చెడు అలవాట్లకు బానిసై క్షణికావేశంలో తప్పులు చేస్తున్నారు. గంజాయి తాగినా, విక్రయించినా శిక్షలు కఠినంగా ఉన్నాయి. చిన్నారుల పోర్న్? వీడియోలు చూసినా ప్రత్యేక నిఘా పెడుతున్నాం. కేసుల్లో దొరికితే జైలుకు పంపిస్తున్నాం. డ్రంకెన్? డ్రైవ్‌లో పట్టుబడిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో వేలిముద్రలతో నమోదు చేస్తున్నాం. దేశంలో ఎక్కడ కేసుల్లో



ఇరుకున్నా ఈ వివరాలు బహిర్గతమవుతాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్? ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన సమయంలో అభ్యర్థుల క్రిమినల్? వివరాలు ఆరా తీస్తున్నారు. ఆ సమయంలో ఉద్యోగాలకు దూరమయ్యే అవకాశం ఉంది.

పటిష్ఠ నిఘా..ఇటీవలి కాలంలో ఉన్నత చదువులు చదివిన యువకులు ఒక చోట చేరి చిన్నారుల పోర్న్? వీడియోలు చూసిన వారిని పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేసి రిమాండుకు పంపారు. మెదక్? జిల్లాలో ఆరు నెలల వ్యవధిలో 5 కేసుల్లో 12 మందికి పైగా యువకులను పోలీసులు రిమాండ్? చేశారు. ప్రధానంగా చదువుకునే యువకులు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్న వారే ఇంట్లో నుంచి బయటకు వచ్చి ఇలాంటి తప్పులు చేస్తున్నట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి జిల్లాలో అన్ని కేసుల్లో కలిపి యేటా సుమారు 500 మంది వరకు ఉంటారని అంచనా. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెడితేనే ప్రయోజకులుగా మారే అవకాశం ఉంది.

చురకలు



# ఆహారం సమృద్ధి.. సంతానం వృద్ధి

కైకలూరు : కొల్లేరు పరీవాహకం పరిధిలో దేశ, విదేశీ విహంగాలు సందడి చేస్తున్నాయి. ప్రతి ఏటా ఇక్కడకు వచ్చే వాటి కంటే వీటి సంఖ్య రెట్టింపైనట్లు అటవీ అధికారులు గుర్తించారు. పులికాట్ సరస్సు తరువాత కొల్లేరులోనే భారీ సంఖ్యలో పక్షులు ఉండటం విశేషం. 208 పక్షి జాతులను గుర్తించగా సుమారు 60 లక్షల విహంగాలు కొల్లేరులో సేదతీరుతున్నట్లు నిర్ధారించారు.

**అనువైన ఆవాసం**

అరుదైన చిత్తడి నేలల్లో కొల్లేరు సరస్సు ఒకటి. వర్షాకాలం ప్రారంభం నుంచి వేసవి దాకా సరస్సులో సమృద్ధిగా నీరు ఉంటుంది. దీంతో 90 రకాల చేపలు, చిట్టి నత్తలు, పీతలు, ఎన్నో రకాల కీటకాలతో ఆహారానికి కొదవ ఉండదు. 77 వేల ఎకరాల విస్తీర్ణంలో భారీ వృక్షాలు, కిక్కిస పొదలు.. ఆటపాక, మాధవపురం పక్షుల సంరక్షణ కేంద్రాల్లో చెట్లు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటుతో సంతానోత్పత్తికి అనువైన ఆవాసం కలిగి ఉండటంతో పక్షుల సంఖ్య రెట్టింపైంది.

**అరుదైన జాతుల గుర్తింపు**

అటవీ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, పర్యావరణ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పక్షి ప్రేమికులు పక్షుల గణనలో పాల్గొన్నారు.



కొల్లేరు విస్తరించిన 9 మండలాల్లోనూ అత్యాధునిక సాంకేతికత డ్రోన్ కెమెరా ద్వారా వీటిని శాస్త్రీయంగా లెక్కించి రికార్డు చేశారు. గతంలో రెండు పదుల సంఖ్యలో వచ్చిన అరుదైన పక్షి జాతులు ఈ సారి వేలాది ఉన్నట్లు గుర్తించారు. ఇందులో గ్రేటర్ ఫ్లెమింగో, నార్తర్న్ పింటైల్స్, గాడ్విట్స్, లేసర్ విస్లిలింగ్ డక్, లిటిల్ స్టిల్స్, పెయింటెడ్ స్టార్క్, ఎగ్రెటస, గ్రేహెడెడ్, ల్యాపింగ్, షెల్ డక్, ఎరోషియన్ క్యూట్ గూళ్లు కట్టుకుని ఆహారాన్ని సేకరిస్తూ సంతానోత్పత్తి చేసుకుంటున్నాయి.

**పరిరక్షణకు పటిష్ఠ చర్యలు..**

పక్షులను సంరక్షిస్తే భవిష్యత్తు తరాలు బాగుంటాయి. వాటి పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నాం. గణనలో గుర్తించిన సమాచారాన్ని జాతీయ, రాష్ట్ర వన్యప్రాణి అధికారులకు తెలియజేస్తాం. దీంతో వీటి సంరక్షణకు అవలంబించాల్సిన విధానాలు, ఆవాసాల ఏర్పాటు, ఆక్రమణలు, కాలుష్య నివారణకు దోహదపడతాయి.

బీఎన్ఎన్ మూర్తి, సీసీఎఫ్

# దొరికితే మహాప్రసాదం

ఆత్మకూరు : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకొని లడ్డూ ప్రసాదం కోసం వచ్చే భక్తులకు దేవస్థానం సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల నుంచి టికెట్ల రూపంలో డబ్బులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో చూపలేదు. కౌంటర్ నంబరు కనిపించక, ఎక్కడ ఇస్తున్నారో తెలియక, అడిగినా చెప్పేవారు లేక భక్తులు అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో పవిత్ర క్షేత్రానికి అపవాదు తీసుకువస్తున్నారు.

**ఇవీ సమస్యలు**

రూ.500, రూ.300 టికెట్లపై దర్శనం చేసుకున్న భక్తులకు ఉచిత లడ్డూలు ప్రసాద విక్రయ కేంద్రంలో 9, 10 కౌంటర్ల వద్ద ఇస్తున్నట్లు ఫ్లెక్సీలో రాశారు. ప్రసాద విక్రయ కేంద్రాల వద్ద కౌంటర్ నంబర్లు లేవు. భక్తులు ఒక కౌంటర్ వద్ద అడిగితే పక్క కౌంటర్‌కు వెళ్లమంటున్నారు. అక్కడ అడిగితే మరో కౌంటర్‌కు వెళ్లమంటున్నారు. అన్ని కౌంటర్లలో ఇదే సమాధానం వస్తుండటంతో భక్తులు అటూఇటూ తిరిగి విసిగిపోయి చివరికి వాగ్వాదానికి దిగుతున్నారు.

కేంద్రాల వద్ద నోటీస్, డిస్‌ప్లే బోర్డులు లేవు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు భాష అర్థంకాక ఇబ్బంది పడుతున్నారు.

క్యూలైన్ల వద్ద ఉన్న స్వచ్ఛంద వాలంటీర్లకు ఇతర భాషలు రాకపోవడంతో చెప్పలేకపోతున్నారు.

బ్రహ్మోత్సవాలకు ముందు రూ.500 టికెట్‌కు రెండు, రూ.300 టికెట్‌కు ఒక లడ్డూ ఉచితంగా ఇచ్చేవారు. బ్రహ్మోత్సవాల్లో వాటిని ఇస్తున్నారా? లేదా తెలియడంలేదని, సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మధ్యాహ్నం భోజన కోసం డ్యూటీ సిబ్బంది వెళ్లగా.. షిఫ్టు సిబ్బంది



ఆలస్యంగా రావడంతో క్యూలైన్లు పెరిగిపోతున్నాయి.

స్త్రీ, పురుషులకు ఒకే క్యూలైన్లు ఉండటంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు.

**ఇస్తారో.. ఇవ్వరో చెప్పాలి**– రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల

ప్రసాదాల కౌంటర్ల వద్ద 9, 10 నంబరు కౌంటర్లు లేవు. రూ.500 టికెట్‌కు లడ్డూ ఇస్తారో? ఇవ్వరో? నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. క్యూలైన్లలో గంటల కొద్ది నిలబడి వెళ్తే మరో కౌంటర్ వద్దకు వెళ్లమన్నారు. అక్కడ మరో పక్కకు వెళ్లమన్నారు. భక్తులను అటూఇటూ తిప్పే బదులు.. ఇవ్వమని చెబితే డబ్బులు పెట్టి కొనుక్కుంటాం. దేవస్థానం వారు ఇదో రకమైన దోపిడీ చేస్తున్నారు.

**కౌంటర్ల చుట్టూ తిరిగినా ఇవ్వలేదు**– చంద్రిక, గుంటూరు

రూ.500 టికెట్ తీసుకుని దర్శనం చేసుకున్నాం. ప్రసాదాల కౌంటర్ వద్ద నంబర్లు లేవు. లడ్డూ ఎక్కడ ఇస్తారని అడిగినా చెప్పేవారు కరవయ్యారు. డిజిటల్ పేమెంట్‌లు లేవు. నాన్న, నేను వేర్వేరు కౌంటర్‌లో నిలబడి అడిగినా మరో కౌంటర్‌కు వెళ్లమన్నారు. సరైన ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పర్యవేక్షణ అధ్వానంగా ఉంది.

# రాయల రాజసం.. సాంకేతిక దర్పణం



శ్రీకాళహస్తి : గోపురాలు.. భగవన్నిలయాలైన ఆలయాలకు మార్గంగా నిలుస్తాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం చారిత్రాత్మక మహాకట్టడంగా ఎంతో గుర్తింపు పొందింది. విజయనగర రాజుల కాలంలో నిర్మించినప్పటికీ అప్పుడు.. ఇప్పుడూ ఎప్పుడూ తనదైన రాజసంతో భక్తకోటికి స్వాగతిస్తోంది.

**సిమెంటు, స్టీలు వాడకుండా..**

ప్రస్తుత రోజుల్లో.. చిన్నపాటి కట్టడమైనా సిమెంటు, స్టీలు లేకుండా నిర్మించడం కష్టమే. శ్రీకృష్ణదేవరాయలు హయాంలో నిర్మించినట్లుగానే ప్రస్తుతమున్న నూతన కట్టడాన్ని నిర్మించడం నేటి సాంకేతికతకు అద్దం పడుతోంది. కుప్పకూలిన రాజగోపురాన్ని సందర్శించిన ఐఐటీ నిపుణులు, గోపుర అధ్యయనాల బృందం పాత పద్ధతులతోనే తిరిగి గోపురాన్ని నిర్మించాలని సంకల్పించింది. ఈ నిర్మాణాన్ని ఉచితంగా కట్టించేందుకు నవయుగ నిర్మాణ సంస్థ ముందుకొచ్చింది. ఇంతటి మహాకట్టడం నిర్మాణంలో సిమెంటు, స్టీలు వాడకుండా గోపురాన్ని పునర్నిర్మించారు. ప్రధానంగా సున్నంపొడికి కరగబెట్టిన బెల్లం, కరక్కాయల చూర్ణాన్ని కలిపి మిశ్రమంగా తయారు చేసుకుని తద్వారా నిర్మాణ పనులు చేపట్టారు. వాటి ద్వారా.. రాతిబండలు, ఇటుకలను ఎంచక్కా అమర్చుకుంటూ నిర్మాణం పూర్తి చేశారు. ఇక గోపురంపై నిర్మించిన బొమ్మలకు అరటిపండు గుజ్జుతో పాటు సున్నం, బెల్లం, కరక్కాయ మిశ్రమంతో తీర్చిదిద్దారు. 2017 ఫిబ్రవరి 1వ తేదీన నూతన గోపురానికి కుంభాభిషేకం నిర్వహించారు. సిమెంటు కట్టడాలైతే.. మహా అంటే.. వందేళ్లు.. ఇంకా అంటే 150 ఏళ్లు ఉంటే గగనమే. అదే పాత పద్ధతులతో నిర్మిస్తున్న ఈ గోపురం వెయ్యేళ్ల వరకు ఢోకా లేదని సాంకేతిక నిపుణుల బృందం స్పష్టం చేయడం విశేషం.

**ఏళ్లనాటి కట్టడాలు..**

1509 నుంచి 1529 దాదాపు ఇరవై ఏళ్లపాటు రాజ్యపాలన చేసిన విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణదేవరాయలు 1516న శ్రీకాళహస్తిలో రాజగోపురాన్ని నిర్మించినట్లు చారిత్రాత్మక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శత్రురాజైన గజపతులను ఓడించి తన విజయ ప్రస్థాన ప్రతీకగా 136 అడుగుల ఎత్తుతో ఏడు అంతస్థులతో ఈ మహాకట్టడాన్ని నిర్మించినట్లు ఆధారాలు విశదపరుస్తున్నాయి. అంతటి మహా కట్టడం.. 2010 మే 26వ తేదీన పేకముక్కలా కుప్పకూలింది.

# ఆక్ర'మించేసి'.. నిండా ముంచేసి..



కడియం : అధికారుల పర్యవేక్షణ లోపం, అక్రమార్కుల ఇష్టారాజ్యంతో ప్రకృతి సహజ వనరులు ఆక్రమణలకు గురవుతున్నాయి. కొండలు, గుట్టలు, మట్టి, ఇసుక ఒక ఎత్తు అయితే ప్రజల నీటి అవసరాలను తీర్చే చెరువులు సైతం కబ్జా అవుతున్నాయి. రాజమహేంద్రవరం, ఆ చుట్టుపక్కల చిక్కిపోతున్న ప్రధాన చెరువులపై పరిశీలన కథనం.

**రెండెకరాలు కబ్జా..**

బొమ్మూరు చెరువు గతంలో 8.40 ఎకరాలు ఉండేది. గ్రామీణ నియోజకవర్గంలోని పదుల గ్రామాలకు నీటి అవసరాలు తీర్చేది. కొన్నేళ్లుగా దీని చుట్టూ తాత్కాలిక నిర్మాణాలు కడుతూ, ఆ తర్వాత ఏకంగా ఇళ్లు కట్టారు. ప్రస్తుతం దీని చుట్టూ 143 ఇళ్లు ఉండగా దాదాపు 2 ఎకరాల చెరువు ఆక్రమణలకు గురైంది. కొందరు ఇక్కడే నివాసం ఉంటుండగా, మరికొందరు వీటిని అద్దెకు ఇచ్చుకుని వేరే చోటు ఉంటున్నారు. కొంతకాలం వీరి నుంచి పన్నులు వసూలు చేసి, ఆ తర్వాత వదిలేశారు. నిర్వహణ లేకపోవడంతో అదంతా అపరిశుభ్రంగా మారింది. చెరువును పునరుద్ధరించి, దాని చుట్టు వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని నాయకులు చెబుతున్నా ఆచరణలోకి రావట్లేదు. పుష్కరాలకు అయినా అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

**9 ఎకరాలు పూర్తిగా కనుమరుగు..**

కోరుకొండ నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలో సత్తెమ్మతల్లి ఆలయం సమీపంలో సుమారు 10 ఏళ్ల క్రితం పేరయ్య గండి పేరుతో చెరువు ఉండేది. 9 ఎకరాల విస్తీర్ణంలో ఉండి, సుమారు 80 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేంది. రానురాను ఆ చెరువును మట్టితో పూడ్చి తమ పూర్వీకులదని కొందరు స్వాధీనం చేసుకుని విక్రయించేశారు. ఆ తర్వాత పలువురి చేతులు మారింది. చెరువు ఉండే ప్రాంతం ఇప్పుడు భూమిగా మారిపోయింది. అదికాస్తా రియల్‌ఎస్టేట్‌గా రూపాంతరం చెందింది. ఈ చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలని స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం మాత్రం ఉండట్లేదు.

**సుందరీకరణ చేస్తేనే..**

కడియంలోని సుమారు 4.5 ఏకరాల విస్తీర్ణంలోని రంగాల చెరువు ఆక్రమణలకు నెలవుగా మారింది. గత తెదేపా హయాంలో ఆధునికీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి రూ.అయిదు లక్షలు మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా సర్కారు పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి సర్కారు సుందరీకరణ పనులపై దృష్టి పెట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేదంటే మరింత కుచించుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు.

# వస్తున్నాయ్.. వస్తున్నాయ్.. చైతన్య రథచక్రాలు



బొమ్మూరు : సాంకేతికత పరుగులు పెడుతున్నా.. యువతలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా.. నేటికీ ఎక్కడోచోట బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని అవగాహన కార్యక్రమాలు పెడుతున్నా, చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నా ఇప్పటికీ జరుగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ట్రస్ట్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్తి రథాన్ని తీసుకొచ్చింది. అన్నమయ్య జిల్లా పుంగనూరులో 14 ఏళ్ల బాలికను 54 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి వివాహం చేయించడం అందర్నీ నివ్వెరపోయేలా చేసింది. జిల్లాలోనూ ఇప్పటికీ ఏదో చోట బాల్యవివాహాలు జరుగుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

**ఇదీ సర్కారు లక్ష్యం..**

చిన్నవయసులో పెళ్లి చేయడం అనేక అనర్థాలకు దారి తీస్తుంది. దీనిపై క్షుణ్నంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనం రూపొందించారు. ఇది పల్లెల్లో రోజంతా తిరుగుతూ చైతన్యం కల్పిస్తుంది.

**జిల్లాలో ఈ ప్రాంతాల్లో ప్రచారం..**

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం అనే నినాదంతో కొన్ని అంశాలను పొందుపరిచారు. వాటిని ఆడియో రూపంలో ఇందులో ఉంచారు. ఇది ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు తిరుగుతూ ప్రచారం చేస్తుంది. బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరిస్తుంది. అలాంటి సందర్భం ఎదురైతే ఎవరికి ఫిర్యాదు చేయాలో చెప్తారు. చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112 గురించి చెబుతుంది. ఫిబ్రవరి 2న అందుబాటులోకి తీసుకురాగా జిల్లాలో రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం, కడియం, కొవ్వూరు మండలాల్లో ప్రచారం చేసింది.

**నిబంధనలు పాటించాలి..: శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ, పీడీ** అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండాకే పెళ్లి చేయాలి. అతిక్రమిస్తే చర్యలు తప్పవు. దీనికోసమే ఈ వాహనం. ఇందులో డ్రైవర్, క్రాఫ్ ఎన్‌జీవో ఉంటారు. అవసరమైన చోట అవగాహన కల్పిస్తారు.

# దిగువన నాణ్యత వెక్కిరింత

ఆలూరు : బాపురం వద్ద 155 కి.మీ. నుంచి 156 కి.మీ. వరకు కాల్వ వెడల్పు చిన్నగా, లోతు ఎక్కువగా ఉండేది. దీంతో అక్కడ కాల్వను విస్తరించి లైనింగ్ పనులు చేపట్టారు. లైనింగ్‌కు.. గట్టుకు మధ్య దూరం ఏర్పడింది. మధ్యలో రాళ్లు నింపి పైన మట్టి పోశారు. వరద వస్తే లైనింగ్ కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది.

తుంగభద్ర దిగువ కాల్వలో చేపట్టిన ఆధునికీకరణ పనుల్లో నాణ్యత తేలింది. నీళ్లు నిలిచిన సందర్భంలో పనులు చేయకుండా.. విడుదల చేసే సమయంలో చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. రూ.కోట్లు నీటిలో కరిగాయి. పనులపై బోర్డు అధికారుల పర్యవేక్షణ కొరవడటం, చుట్టపుచూపుగా వచ్చిపోవడంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా చేపట్టారు.

**రూ.448 కోట్లు వెచ్చించి**

తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ) కింద ఖరీఫ్, రబీ సీజన్‌లలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. 32 మంచినీటి పథకాలకు ఎల్లెల్సీ నీరే దిక్కు. చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో తుంగభద్ర బోర్డు పరిధిలోని 0 నుంచి 250 కి.మీ. వరకు ఆధునికీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. 2022లో మొదలైన పనులు గతేడాది జులై వరకు చేపట్టారు. ఇందుకు రూ.448 కోట్లు వెచ్చించారు. తొమ్మిది ప్యాకేజీలుగా విభజించి పనులు మొదలు పెట్టారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు 2022 జూన్‌లో పనులు ప్రారంభించారు. 2024–2025లో జిల్లా సరిహద్దులో 136 కి.మీ.



నుంచి 138 కి.మీ. వరకు, 155 కి.మీ. నుంచి 156 కి.మీ. వరకు, 220 కి.మీ. నుంచి 222 కి.మీ. వరకు చేపట్టారు.

**పనుల తీరిది**

202 కి.మీ నుంచి 222 కి.మీ. పరిధిలో గతేడాది జూన్ నెలాఖరులో పనులు చేపట్టారు. ఇటీవల నీటి సరఫరా ఆపేయడంతో డొల్లతనం బయటపడింది. సిమెంటు కొట్టుకుపోవడంతో నాణ్యత తేలిపోయింది. పనులు చేసి ఏడు నెలలు గడవక ముందే పరిస్థితి ఇలా కావడమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. గుత్తేదారుల జేబులు నింపేందుకే ఆయా పనులు చేశారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. 155 కి.మీ.– 156 కి.మీ. పరిధిలో కాల్వలో మెట్లు ఏర్పాటు చేశారు. అక్కడ నిర్మించిన రక్షణ గోడకు పగుళ్లు ఏర్పడ్డాయి. లైనింగ్ చేసే సమయంలో సరైన ప్రమాణాలు పాటించకపోవడంతో అక్కడక్కడా కడ్డీలు బయటకు తేలాయి. కాల్వ గట్టుపైనే రాకపోకలు సాగించేందుకు దారిని చదును చేయాల్సి ఉండగా.. అలాగే వదిలేశారు. దీంతో గుంతలు పడి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. రెండేళ్ల కిందట ఏర్పాటు చేసిన లైనింగ్ పనుల్లో చాలాచోట్ల దెబ్బతిని పగుళ్లిచ్చింది.

# గంగలో కలిసిన నాణ్యత

ఆళ్లగడ్డ: ఆధునికీకరణ పేరుతో గత వైకాపా సర్కారు హయాంలో రూ.కోట్లు తెలుగు'గంగ'లో పోశారు.. పనులన్నీ నాసిరకంగా చేయడంతో ఎక్కడికక్కడ ప్రధాన కాల్వకు గండి పడింది.. ప్రస్తుత 'కూటమి' ప్రభుత్వం ప్రధాన కాల్వ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించింది.. ప్రస్తుతం కాల్వలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.. దాన్ని 8 వేల క్యూసెక్కులకు పెంచనున్నారు. ఇందుకు రూ.393.09 కోట్లతో అంచనాతో అధికారులు ప్రతిపాదించారు.

**గండ్లు పడి.. పంటలు ఎండి**

తెలుగుగంగ ప్రధాన కాల్వ పరిధిలో 0 నుంచి 20 కి.మీ. వరకు లైనింగ్ చేపట్టేందుకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్లు మంజూరయ్యాయి. 0 కి.మీ నుంచి 18.20 కి.మీ వరకు, 18 కి.మీ నుంచి 42.566 కి.మీ వరకు లైనింగ్ పనులను రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దీనిని చేపట్టింది. నత్తనడకన చేస్తూ కేవలం రూ.120 కోట్ల మేర పనులు చేపట్టారు. చేసిన పనుల్లో నాణ్యత లేకపోవడంతో ప్రధాన కాల్వకు గండ్లు పడుతున్నాయి. 6 నుంచి 9వ బ్లాక్ మధ్యలో పనులు అధ్వానంగా చేశారు. దీంతో కాల్వకు నీటి విడుదల 2 వేల క్యూసెక్కులకే పరిమితం చేశారు.

**ఎక్కడికక్కడ చెదిరిపోయాయి**

ఆళ్లగడ్డ పరిధిలో పంట కాల్వలు మరమ్మతులు చేసేందుకు 2023లో రూ.18 కోట్లు మంజూరయ్యాయి. చాగలమర్రి పరిధిలోని చింతల చెరువు వద్ద 35, 36 బ్లాక్‌లలో చేసిన లైనింగ్ పనుల్లో నాణ్యత కరవైంది. ఒక బస్తా సిమెంట్‌కు ఆరు బస్తాల కంకర, 8 బస్తాల ఇసుక వినియోగించడంతో నెలల వ్యవధిలోనే లైనింగ్ దెబ్బతింది.

రుద్రవరం పరిధిలోని 21వ బ్లాక్ వద్ద చేపట్టిన పనుల్లో మంచి మెటీరియల్ వినియోగించలేదు. సమీప వాగుల్లోని నాసిరకమైన ఇసుక వాడారు. కాల్వ గట్టు పటిష్ఠతకు పాత రాళ్లే ఉపయోగించడం గమనార్హం. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయలేదు.

2005లో తెలుగుగంగ ప్రధాన కాల్వ నుంచి నీటిని పంట పొలాలకు తరలించేందుకు పనులు ప్రారంభమయ్యాయి. బ్లాక్ ఛానళ్లు, మేజరు, మైనర్, సబ్ మైనర్, ఫీల్డు ఛానళ్ల పనులు చేపట్టారు. 2009 నుంచీ పనులు ముందుకు కదలడం లేదు.

**చివరికి అందని నీరు**

తెలుగుగంగ ప్రాజెక్టు కింద జిల్లాలో 1,24,459 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. ఒక్క ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోనే 78 వేల ఎకరాలు సాగవుతున్నాయి. నీళ్లు సమృద్ధిగా ఉండే ఖరీఫ్ సీజన్‌లోనే 1,04,476 ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. ఇందుకు 22 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు. రబీ సీజనులో కేవలం 84 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది నీటి వనరులు అందుబాటులో ఉన్నా లైనింగ్ పూర్తికాకపోవడంతో కాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయలేకపోయారు.

## విధుల రద్దు.. ఇక కుదరదంతే

చిత్తూరు : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చేనెల 16 నుంచి జరగనున్న నేపథ్యంలో ఇన్విజిలేటర్ల నియామకాల్లో నూతన విధానాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పరీక్షలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టీచర్స్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్(టిస్)లో నమోదు చేసిన ఉపాధ్యాయుల వివరాల ప్రకారం పరీక్షల ఇన్విజిలేషన్ విధులు కేటాయిస్తారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులే ఇన్విజిలేటర్లును నియమించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలోనే డీఈవో, డీవైఈవోలు ఇన్విజిలేటర్లను నియమించేవారు. గతంలో పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లుగా నియమితలయ్యే ఉపాధ్యాయుల్లో కొందరు సాకులు చెబుతూ విధులు రద్దు చేయించుకునేవారు. ఇప్పుడు ఈ విధానానికి స్వస్తి పలికారు.



**కొందరికే మినహాయింపు**

విధులకు 60 ఏళ్లు నిండిన ఉపాధ్యాయులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మినహాయింపు ఇస్తారు. తెలుగు, ఇంగ్లిషు, హిందీ భాషా సబ్జెక్టులకు నాన్ భాషా సబ్జెక్టులైన గణితం, సైన్స్, సోషియల్ ఉపాధ్యాయులను నియమించగా.. భాషేతర సబ్జెక్టులైన గణితం, సైన్స్, సోషియల్ పరీక్షలకు భాషోపాధ్యాయులకు విధులు కేటాయిస్తారు. దీంతో పరీక్షలు మరింత పకడ్బందీగా నిర్వహించనున్నారు. గతంలో పరీక్ష జరిగే సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఆ రోజు మినహాయింపు ఇచ్చేవారు. ఇప్పుడా పద్ధతిలో మార్పు కనిపించనుంది.

## నాణ్యత లోపమా.. పర్యవేక్షణ శాపమా?

పెనుమూరు : ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డు చిత్తూ రు జిల్లా యాదమరి మండలం జోడిచింతల సమీపం తమిళనాడు సరిహద్దు కన్నికాపురం రోడ్డు. దూరం 8 కి.మీ. ఈ రోడ్డు వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురై దుస్థితికి చేరుకుంది. కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది. రూ.7.20 కోట్లు మంజూరు చేయగా 6 నెలల కిందటే పనులు పూర్తి చేశారు. నాణ్యతా లోపమో లేక పర్యవేక్షణ శాపమో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి.

కూటమి ప్రభుత్వం రాగానే రహదారులపై శ్రద్ధ చూపుతోంది. అయితే పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యత లోపించి పనులు చేసిన కొద్దికాలానికే మళ్లీ యథాప్రకారం దుస్థితికి చేరుకుంటున్నాయి. దీంతో రూ.కోట్లు రోడ్ల పాలవుతున్నాయి తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఇందుకు నిదర్శనమే చిత్తూరు జిల్లాలోని రోడ్ల దుస్థితి.



పెనుమూరు నుంచి నేంద్రగుంట వరకు 11 కి.మీ. ఉంది. ఇందులో పాకాల మండలం వడ్డేపల్లె ఉన్నత పాఠశాల వరకు సుమారు 6 కి.మీ. చిత్తూరు ర.భ. పరిధిలోకి వస్తుంది. గత ఏడాది వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. జనవరి మొదటి వారంలో మరమ్మతులు చేపట్టారు. పనులు పూర్తయిన పది రోజులకే మళ్లీ గుంతలు పడ్డాయంటే నాణ్యత ఏమాత్రం ఉందనే విషయం తేటతెల్లమవుతోంది. గుడిపాల మండలం చిత్తూరు–వేలూరు మార్గం నుంచి గొల్లమడుగు మీదుగా తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న ర.భ.రోడ్డును ఏడాది కిందట మరమ్మతులు చేశారు. ఇందుకోసం ఉపాధి నిధులు రూ.2.30 కోట్లు వ్యయం చేశారు. అప్పుడే రోడ్డు దెబ్బతిని గుంతలు పడింది. మరమ్మతులు ఇంకా పూర్తికాలేదని, నాణ్యతగా చేపడతామని ర.భ.శాఖ ఈఈ శ్రీనివాసులు తెలిపారు.

## దూరమవుతున్న అధ్యయన కేంద్రం

రాజమహేంద్రవరం : పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తున్న దూర విద్య క్రమంగా వారికి దూరమవుతోంది. ప్రస్తుతం సార్వత్రిక ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిస్థితులు గందరగోళంగా మారాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఏయూ అధ్యయన కేంద్రంలో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బందిని బదిలీ చేసి విశాఖపట్నంలోని యూనివర్సిటీలో రిపోర్టు చేయమన్నారు. దీంతో దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ చదుతున్న విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. అధ్యయన కేంద్రాన్ని కొనసాగించాలని ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు.

**వారికి తీవ్ర నష్టమే..**

ఈ కేంద్రం ఉభయ గోదావరి జిల్లాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కళాశాలలో రెగ్యులర్ ఫీజుల కంటే తక్కువగా ఉండటంతో పేద విద్యార్థులు, మధ్యలో చదువు ఆపేసిన వారు, చిరు ఉద్యోగులు, గృహిణులు సద్వినియోగం చేసుకుంటున్నారు. దీనిని మూసేస్తే ప్రతీదానికి విశాఖపట్నం వెళ్లాల్సి ఉంటుంది. వారాంతపు తరగతులు, ప్రయోగాలు, పరీక్షల షెడ్యూల్, ఫీజులు చెల్లింపు, అసైన్‌మెంట్ సబ్‌మిట్ చేయడం వంటి కీలక విషయాలు చెప్పేందుకు అందుబాటులో ఎవరూ ఉండరు. ధ్రువపత్రాలు తీసుకోవాలన్నా విశాఖపట్నం వెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలో పలువురు ఏయూ దూరవిద్యకు దూరమయ్యే అవకాశం ఉంది.

**400 మంది విద్యార్థులు..**

1975లో ఇక్కడ స్టడీ సెంటర్ ఏర్పాటుచేశారు. గత వైకాపా హయాంలో రెండేళ్ల పాటు మూసేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 నవంబరులో పునరుద్ధరించారు. ప్రస్తుతం ఇక్కడ ముగ్గురు సిబ్బంది ఉండగా సుమారు 400 మంది చదువుతున్నారు. వీరిలో 150 మంది పీజీ, 250 మంది యూజీలో ప్రవేశాలు పొందారు. దీంతో విశ్వవిద్యాలయానికి రూ.36 లక్షల ఆదాయం లభించడం విశేషం.

# సొంతింటి సాంత్వన



అనంతపురం : పేదలకు సొంతిళ్లు అన్నది జీవితంలో ఓ గొప్ప అనుభూతి. గత తెదేపా హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా కొన్ని ప్రాంతాల్లో తుది దశకు చేరే సమయంలో అప్పట్లో ప్రభుత్వం మారిపోయింది. సొంతింట్లోకి చేరాలన్న ఆశ అడియాశలు అయ్యాయి. గోడలకు వైకాపా రంగులు వేసి ఇళ్లలో కిచెన్, బండలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఇతర సౌకర్యాలు కల్పించకుండా వదిలేశారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్తు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లుగా పట్టించుకోకుండా ఉండటంతో పేదలు ఇళ్లలోకి చేరడానికి అవకాశం లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు ఇవ్వడంతో గుత్తేదారులు సౌకర్యాలను ఇళ్లలో ఏర్పాటు చేసి పనులను చక్కదిద్దారు.

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో కొన్నింటిని ఉగాది సందర్భంగా.. తాడిపత్రిలో 2,304 ఇళ్లు ప్రారంభించాలని, మరికొన్ని ప్రాంతాల్లో జూన్, జులైలో ప్రారంభించాలని చకచకా పనులు చేస్తున్నారు.

**పెరిగిన అంచనాలు..**

గతంలో మౌలిక సదుపాయాలకు టెండర్లు పిలిచి వదిలేశారు. ప్రస్తుతం మళ్లీ అంచనాలు సిద్ధం చేసి పంపారు. ఇప్పటికే ఏడేళ్లు కావడంతో అంచనాలు పెరిగి ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అనంతపురం జిల్లాలో రూ.327.61 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లాలో రూ.101.25 కోట్లు వెచ్చిస్తే వందశాతం పనులు పూర్తవుతాయని అంచనాలు సిద్ధం చేశారు.. పలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణాలు, విద్యుత్తు, తాగునీరు ఇతరత్రా సౌకర్యాలన్నీ కల్పిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అన్నీ కల్పించి వాటిని ప్రారంభిస్తారు.

## ఖాద్రీశా.. కోనేరు కొలిక్కిరాదేమి?



కదిరి : పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు కోనేటి స్నానానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. పుష్కరస్నానం పాపవినాశమని విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా దేవాదాయశాఖ దృష్టి సారించింది. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. రెండు విడతల్లో నిధులు విడుదల చేసింది. ఈమేరకు 2019లోనే పనులను ప్రారంభించారు. ఆరేళ్లు దాటిపోతున్నా ఇప్పటికీ పనులు కొలిక్కి రాకపోవడం గమనార్హం. అసంపూర్తిగా దర్శనమిస్తున్న భృగుతీర్థంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 27న బ్రహ్మోత్సవాలు మొదలవనున్నాయి. ఆప్పటికైనా పూర్తయితే కోనేటి స్నానంతో దైవదర్శనం పొందాలని భక్తులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

**చక్రస్నానంతో సరి..**

తొలి విడత కింద రూ.2.17 కోట్లు, మలి విడతలో రూ.4 కోట్లు విడుదలైనా పనులు ఆగుతూ, సాగుతూ..పూర్తవకుండా ఉన్నాయి. దీంతో ఏటా ఉత్సవాల సమయంలో శ్రీవారికి చక్రస్నానానికి మాత్రమే నీటిని నింపుతున్నారు. ఉత్సవం తరువాత నీటిని వదిలేస్తుండటంతో భక్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజుల్లో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఇప్పటికీ ప్రహరీ నిర్మాణం జరుగుతూనే ఉంది. సుందరీకరణ పనులు చేయాల్సి ఉంది. పనులు పూర్తయి ముక్తి మునక కోరిక తీరితే భాగ్యమేనన్న ఆశాభావాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

**ఉత్సవాల నాటికి సిద్ధం చేస్తాం: శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈవో**

ఆలయ కోనేరు పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. ఇంకా ప్రహరీ, సుందరీకరణ వంటి పనులు మిగిలాయి. వాటిని ఉత్సవాల నాటికల్లా పూర్తి చేస్తాం. ఈసారి కోనేరులో నీటిని నింపుతాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పిస్తాం.

## నౌకా నిర్మాణం.. ఇంకెంత దూరం!



కాకినాడ: కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి పలు కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. రూ.వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తున్నాయి. ఎటొచ్చీ అవి కార్యరూపంలోకి వచ్చే అంశంలో జాప్యం చోటుచేసుకుంటోంది. అవసరమైన భూముల కొరత, మౌలిక వసతుల సమస్యతో ప్రాజెక్టులను పట్టాలెక్కించలేని పరిస్థితి

జిల్లాలో ప్రస్తుతం ప్రైవేటు రంగంలో శాన్ మెరైన్ కంపెనీ కొన్నేళ్లుగా నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపడుతోంది. ఎలక్ట్రిక్ నౌకల నిర్మాణానికీ ముందుకొచ్చింది. ఇటీవల మ్యాట్ మెరైన్ సంస్థ రూ.100 కోట్లతో ఓడల మరమ్మతులు, టగ్‌ల నిర్మాణ పనులు మొదలెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని కంపెనీలు కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి వస్తున్నాయని చెబుతున్నారు. కావాల్సిన భూములు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు వెల్లడిస్తున్నారు. తాజాగా సీఎం నిర్వహించిన మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శుల సమావేశ నివేదికలోను వీటిని పొందుపర్చారు. అయితే ఆయా ప్రాజెక్టులు కాకినాడకు వచ్చే అవకాశం కనిపించడంలేదని అధికారులు వెల్లడిస్తున్నారు.

**డ్రై డాక్‌ను పట్టించుకోరా..**

ప్రభుత్వ రంగంలోని పోర్టు పరిధిలో చిన్న నౌకలు, బార్జీల మరమ్మతులు చేపట్టే డ్రై డాక్‌ను నిరుపయోగంగా వదిలేశారు. కొద్దిపాటి నిధులతో పునరుద్ధరిస్తే నిర్వహణ పనులు జరిగేందుకు అవకాశముంటుంది. దీనివల్ల పోర్టుకు ఆదాయం, స్థానికులకు ఉపాధి లభిస్తుంది. యాంకరేజ్ పోర్టు అధికారి ధర్మశాస్త్ర వద్ద ప్రస్తావించగా డ్రై డాక్ పునరుద్ధరణకు గతంలో టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదని, మరోసారి పిలుస్తామన్నారు. నౌకా నిర్మాణ కేంద్రాల ప్రతిపాదనల సమాచారం తమ దగ్గర లేదన్నారు.

**ప్రకటించినా.. ఖరారు కాక** హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ కాకినాడ, శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల్లో ఒక చోట శాటిలైట్ షిప్‌యార్డు ఏర్పాటుచేస్తుందని గతంలో ప్రకటించారు. కాకినాడ సీ పోర్టు సమీపంలో భూములు పరిశీలించారు. తర్వాత వేరే జిల్లాలో ఆసక్తి చూపినట్లు తెలిసింది. అధికారులు ఇప్పటికీ కాకినాడకు ఈ ప్రాజెక్టు వస్తుందని ఊరిస్తున్నారు. ఎస్‌హెచ్‌ఎం షిప్ కేర్ లిమిటెడ్ సంస్థను ఇటీవల విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సంస్థకు ఆహ్వానించారు. రూ.వెయ్యి కోట్లతో కాకినాడలో నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపట్టనుందని పేర్కొన్నారు. ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని ఇప్పుడు ఓ అధికారి చెబుతున్నారు. రెకట్రాన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మూడు ప్రాంతాల్లో నౌకా నిర్మాణం చేపట్టనుందని ప్రతిపాదనల్లో చూపించారు. కాకినాడ, గంగవరం, విశాఖపట్నం పోర్టు సమీపంలో రూ.4500 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎక్కడ కార్యకలాపాలు సాగించేది స్పష్టత రాలేదు.

## వ్యవసాయం జిల్లా.. అభివృద్ధిలో డీలా!

అమలాపురం : వ్యవసాయాధారిత జిల్లాగా పేరుగాంచిన కోనసీమ ప్రాంతం.. వాటి ఉత్పత్తుల తయారీ విభాగంలో మాత్రం వెనుకబడి ఉంది. వ్యవసాయాధారిత రంగాల అభివృద్ధిలో బాలారిష్టాలు దాటలేక పోతోంది. ఫలితంగా జిల్లా వాసుల తలసరి ఆదాయం, ఇతర రంగాల అభివృద్ధి అంతంత మాత్రంగానే నమోదవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి జిల్లాల వారీగా నిర్వహించిన సమావేశంలో వెల్లడించిన గణాంకాలు దీనికి నిదర్శనం. వరి, కొబ్బరి, ఆక్వా సాగుపైనే జిల్లా వాసుల జీవనాధారం ఆధారపడి ఉంది. ఈ మూడు రంగాలపైనే ప్రత్యేక దృష్టి సారించాలి.

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి 3.25 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ధాన్యాన్ని ప్రాసెసింగ్ చేసి బియ్యంగా మార్పు చేసే బాయిలర్, రైస్ మిల్లులు జిల్లాలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. మండపేట పరిధిలోని రైస్ మిల్లులు అందుబాటులో ఉండేవి. ఇటీవల ఆ నియోజకవర్గం తూర్పుగోదావరిలో కలిసిపోయింది.

**ఆక్వా పార్కులు ఏవీ..?**



48వేల ఎకరాలల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఈ రంగం ఆధారంగానే జీడీపీ రేటు కొంత మెరుగ్గా ఉంటుంది. రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు స్థానికంగా లేక పోవడంతో ఆక్వా రైతులు ముడి సరకునే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వారు కాకినాడ, విశాఖలకు తరలించి అక్కడ ప్రాసెసింగ్ చేసి విదేశాలకు తరలిస్తున్నారు. వీటి ఏర్పాటుపైనా దృష్టి సారించాల్సి ఉంది.

**నెలల గడుస్తున్నా..**

జిల్లాలో సుమారు 95వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు ఉన్నాయి. పీచు ఉత్పత్తి, తాళ్ల తయారీలో చిన్నతరహా పరిశ్రమలు తప్ప మిగిలినవి ఏర్పాటు కాలేదు. అమలాపురం కేంద్రంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏర్పాటై సుమారు నాలుగేళ్లు కావస్తోంది. ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క పరిశ్రమా ఏర్పాటు చేయలేదు. దీనిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. ఉప్పలగుప్తం, మామిడికుదురు మండలాలల్లో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు పెట్టినా కార్యరూపం దాల్చలేదు.

## దారిలో నిల్చొని చూస్తోంది!

భీమవరం : భీమవరం – తాడేపల్లిగూడెం జిల్లాలోనే అత్యంత కీలకమైన రహదారి. ప్రభుత్వాలు మారుతున్నా దీని తలరాత దశాబ్దాలుగా మారక ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. కూటమి పాలనలో అయినా మారుతుందని ఆశగా ఎదురు చూశారు. అనుకున్నట్లే కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో 2024 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం కేంద్ర రహదారులు నిధులు (సీఎస్ఆర్) రూ.99 కోట్లు మంజూరు చేసింది. ఆ తర్వాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు. నిధులున్నా.. పనులెందుకు జరగడం లేదో అసలేం జరుగుతుందో అర్థం కావడం లేదు.

భీమవరం–పిప్పర వరకు 16 కి.మీ దూరం. లోసరి వద్ద తీర ప్రాంత జాతీయ రహదారి నుంచి భీమవరం పట్టణం వరకు 15 కి.మీ. ఈ మొత్తం దూరాన్ని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి అభివృద్ధి చేయాలి. గ్రామాలున్న చోట్ల సీసీ, మిగిలిన చోట్ల బీటీ రహదారులు నిర్మించాలి. పిప్పర నుంచి భీమవరం వైపు కొంత మేర పంట కాలువకు పటిష్టమైన రిటైనింగ్ గోడ నిర్మించాలి. దీని కోసం కొంత భూసేకరణ కూడా చేయాల్సి వస్తుంది.

**ప్రస్తుతం ఇలా..**

గరగపర్రు వద్ద పంట కాలువపై శిథిల వంతెన ప్రమాదకరంగా ఉండటంతో కొన్ని నెలల కిందట భారీ వాహనాల రాకపోకలను



నిషేధించారు. ద్విచక్ర, తేలికపాటి వాహనాలు, ఆర్టీసీ బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి.

గొల్లలకోడేరు వద్ద మలుపు ప్రమాదకరంగా ఉండగా యండగండి, ఉణుదుర్రు, అప్పనవీడు తదితర చోట్ల రోడ్డు ఇరుకుగా ఉంది.

లోసరి వైపు పట్టణ పరిధిలో దారి అధ్వానంగా తయారైంది. కొంత మేర తాజాగా ఆక్రమణలు తొలగించారు.

రామలక్ష్మణ్‌నగర్ వద్ద మలుపు, దశాబ్దాల కిందట నిర్మించిన చిన్న వంతెన ప్రమాదాలకు నిలయంగా మారాయి.

గొల్లవానితిప్ప వద్ద రహదారి విస్తరణ జరగలేదు.

ఏమి చేయాలి?.. జిల్లాలో ప్రజాప్రతినిధులంతా సమస్య తీవ్రతను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించాలి. దీని కోసం అసెంబ్లీ సమావేశాలను వేదికగా చేసుకుని గళమెత్తాలి.

అనుమతి రావాలి.. సీఎస్ఆర్ నిధులు సిద్ధంగా ఉన్న విషయం వాస్తవమే. ఈ రోడ్డు సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉంది. అనుమతి రాగానే టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు శాఖాపరంగా సిద్ధంగా ఉన్నామని ర.భ శాఖ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రతిభకు వేదిక.. అవకాశం మీదిక!

పాలకొల్లు,: విద్యార్థులు, యువతతో మమేకమయ్యేలా.. వారిలో స్ఫూర్తి నింపేలా ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. గతంలో విద్యార్థుల్లో పరీక్షలంటే భయం తొలగించేందుకు, వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా మరోసారి.. నేరుగా లేకుంటే వర్చువల్‌గా ప్రధాని విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇలాంటి అవకాశమే మరోసారి కల్పించారు. 2026 కేంద్ర బడ్జెట్‌పై యువత అభిప్రాయాలను క్విజ్ పోటీల రూపంలో పంచుకునే సదావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

ప్రధానితో మాట్లాడే అవకాశం.. 'మై భారత్' వెబ్‌సైట్‌లో క్విజ్ వివరాలు పొందుపరిచారు. https://mybharat.gov.in/quiz వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి పోటీలో పాల్గొనవచ్చు. 15–29 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. క్విజ్‌లో 30 బహుళైచ్ఛిక ప్రశ్నలుంటాయి. వీటికి 15 నిమిషాల్లో సమాధానాలివ్వాలి. 30కి 10 మార్కులు వస్తే అర్హత పొందినట్లు పరిగణిస్తారు. ఈ నెల 17వ తేదీ లోపు ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ పూర్తిచేయవచ్చు. పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు అందజేస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాని నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు. ఈ పోటీలపై అన్ని కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు 'మై భారత్' ఉమ్మడి జిల్లా బాధ్యుడు రాము తెలిపారు.

# వాట్సప్‌లో ఈ-చలానా!

కలకడ : ప్రభుత్వ సేవలన్నీ ఒక్క క్లిక్?తో చరవాణిలోనే పొందవచ్చు. దీని కోసం వాట్సప్? గవర్నెన్స్? అందుబాటులోకి వచ్చింది. తాజాగా పోలీసు సేవలనూ చేర్చారు. మీ వాహనంపై ఉన్న ఈ-చలాన్ల వివరాలూ తెలుసుకోవచ్చు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనే చెల్లింపులూ చేయవచ్చు. వాట్సప్ సేవల కోసం ప్రభుత్వం 9552300 009 నంబరును అందుబాటులోకి తెచ్చింది. ముందుగా ఈ నంబరు ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. వాట్సాప్‌లో హాయ్ అని మేసేజ్ చేస్తే మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ వస్తుంది. టీఈ అని టైప్? చేస్తే తెలుగు భాషలోకి మారుతుంది. కింద భాగంలో ఉన్న సేవను ఎంచుకోండి ఆప్షన్‌ను క్లిక్ చేసి పోలీసు సేవలు ఎంపిక చేసుకుంటే... అందులో ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలాన్? ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ-చలాన్? ఎంచుకొని వాహనం నంబరు నమోదు చేసి క్లిక్? చేయాలి. మీ



వాహనం రిజిస్ట్రేషన్? నంబరుపై ఉన్న ఈ-చలాన్?లు కనిపిస్తాయి. ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే చెల్లించి రసీదు పొందవచ్చు. ఒకవేళ చలాన్?లు లేకపోతే.. నో చలానాస్ ఫౌండ్ అని వస్తుంది.

**చెల్లింపులు ఇలా..**

నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణా శాఖ కూడా చలాన్‌లు విధిస్తోంది. వీటిని ప్రత్యేకంగా పరివాహన్? సేవ అనే వెబ్‌సైట్‌లో చూడొచ్చు. దీని కోసం http://parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఈ-చలాన్ పేమెంట్‌ను క్లిక్ చేయండి. మీ వాహనం నంబరు నమోదు చేసి, క్లిక్ చేస్తే మీ వాహనంపై ఉన్న ఈ-చలాన్?లు వరుసగా కనిపిస్తాయి. ఇక్కడ రవాణా శాఖ చలాన్లతో పాటు పోలీసు శాఖ నమోదు చేసిన చలాన్లూ కనిపిస్తాయి. అక్కడ పేమెంట్? ఆప్షన్? కూడా ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు.

# బొప్పాయి.. గొప్పోయి

రైల్వేకోడూరు : బొప్పాయి పంట ఇక్కడి రైతులకు కాసులు కురిపిస్తోంది. మొదటి, రెండో, మూడో కోతల అనంతరం తోటల్లో మిగిలిపోయిన పచ్చికాయలను వ్యాపారులు కొనుగోలు చేసి పీలింగ్? (కాయలపై తొక్క తీసేసి, ఒప్పులుగా తరగడం) చేసి ఉప్పు నీటి తొట్టెల్లో వారం నుంచి పది రోజుల పాటు నానబెడతారు. బాగా ఊరిన అనంతరం వాటిని తమిళనాడు, మహారాష్ట్ర, బెంగళూరు, నాగపూర్, జైపూర్, అహ్మదాబాద్, కేరళ, జనగాం వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.



**ఆహార పదార్థాలుగా**

ఉప్పు నీటిలో నానబెట్టిన బొప్పాయి ఒప్పులను పరిశ్రమల్లో చిన్నచిన్న ముక్కలుగా తరిగి రంగులు, చక్కెరతో కలిపి చెర్రీ చిప్స? తయారు చేస్తారు. ఐస్?క్రీంలు, బ్రెడ్డు, కేకులవంటి తినుబండారాలపై వాటిని వినియోగిస్తారు. ఇవి కిలో రూ.100 వరకు పలుకుతోంది. ప్రస్తుతం కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి పచ్చి కాయలను సేకరిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు.

**రోజుకు 30 లారీల ఎగుమతి** మండల పరిధిలోని శాంతినగర్, మైసూరువారిపల్లె, అనంతరాజుపేట ప్రాంతాల్లో బొప్పాయి పీలింగ్? పరిశ్రమలు ఉన్నాయి. ఈ సీజన్? జూన్, జులై నుంచి నాలుగు నెలలపాటు ఉంటుంది. ప్రతి రోజు సుమారు 30 లారీల సరకును ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో లారీలో సరాసరి 30 టన్నుల సరకు నింపుతారు. ప్రస్తుతం టన్ను రూ.7,500 చొప్పున విక్రయిస్తున్నారు. రోజుకు సుమారు రూ.67 లక్షల వ్యాపారం జరుగుతుంది. నెలకు రూ.20 కోట్లకు పైగా వ్యాపారం నమోదవుతోంది.

# రోజూ పాతికవేల పైనే..

నక్కపల్లి : సంక్రాంతి పండగ నేపథ్యంలో చెన్నై-కోల్?కతా 16వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. సాధారణ రోజులను మించి గడిచిన పదకొండు రోజుల్లో రెండున్నర లక్షలకు పైగా కార్లు, బస్సులు, ఇతర భారీ వాహనాలు పరుగులు తీశాయి. పండగ సందర్భంగా దాదాపు పది రోజుల పాటు విశాఖ-విజయవాడ మార్గాల్లో రద్దీ కొనసాగింది. పాఠశాలలకు ముందునుంచే సెలవులు ఇవ్వడంతో ఈనెల తొమ్మిది నుంచే ప్రయాణాలు మొదలయ్యాయి. చాలామంది సొంత కార్లలో వెళ్లగా మిగిలిన వారు ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో రాకపోకలు సాగించారు. ఈనెల 9 నుంచి 19 వరకు 11 రోజుల్లో దాదాపు



2.75 లక్షలకుపైగా వాహనాలు పరుగులు తీశాయి. తద్వారా రోజుకు సగటున 25వేల వాహనాలు రెండు మార్గాల్లోనూ వెళ్లాయి. దీనికి ఆటోలు, ద్విచక్ర వాహనాలు అదనం. వీటి సంఖ్య మరో నాలుగైదు వేల వరకు ఉంటుందని అంచనా. సాధారణ రోజుల్లో జాతీయ రహదారిపై రోజుకు సగటున 20 వేల వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ముఖ్యంగా 10, 11, 12, 13, 17, 18, 19 తేదీల్లో భారీ ఎత్తున రాకపోకలు జరిగాయి. ముందు జాగ్రత్తగా పోలీసులు తగు చర్యలు చేపట్టడంతో ట్రాఫిక్? ఇబ్బందులు, రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. గతేడాది పండగ పది రోజుల్లో 2.3 లక్షలు వెళ్లగా, ఈసారి ఆ సంఖ్య భారీగా పెరిగింది.

# మృత్యు కూడళ్లు!



అనంతపురం: అతివేగం, చోదకుల నిర్లక్ష్యం, కొరవడిన అధికారుల పర్యవేక్షణ వెరసి జిల్లాలోని జాతీయ రహదారులపై మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. ఉమ్మడి అనంత ప్రగతిలో ముఖ్య భూమిక పోషిస్తున్న రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఎన్‌హెచ్-44, 67, 42, 544డీ మార్గాల్లో నిత్యం ఎక్కడో ఒక చోట దుర్ఘటనలు సంభవిస్తూనే ఉన్నాయి. ఈ మార్గాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరిగే 34 బ్లాక్‌స్పాట్‌లను అధికారులు గుర్తించారు. బ్లాక్ స్పాట్లలో ప్రమాదాల నివారణకు అధికారుల ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు.

**నగర పరిధిలో అధికం..**

హైదరాబాద్?-బెంగళూరు జాతీయ రహదారిపై 14 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించారు. అనంత నగర పరిధిలోని ఆయా ప్రాంతాల్లో గడిచిన మూడేళ్లలో 20 ప్రమాదాలు జరగ్గా 12 మంది మృత్యువాత పడ్డారు. కూడళ్ల వద్ద కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సర్వీసు రోడ్ల నుంచి జాతీయ రహదారి పైకి వచ్చే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తపోవనం, గార్లదిన్నె, రాప్తాడు కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాలనే డిమాండ్? చాలాకాలంగా ఉంది.

**ఇష్టారాజ్యంగా పార్కింగ్?**

గుంతకల్లు-తాడిపత్రి మార్గం (ఎన్‌హెచ్-67)లో సరకు రవాణా వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. గుత్తి నుంచి తాడిపత్రి మధ్యలో కూడళ్ల వద్ద లారీలను రోడ్డు పక్కనే నిలిపేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సరైన సిగ్నల్ వ్యవస్థ, సూచిక బోర్డులు లేకపోవడంతో మూడేళ్లలో 24 ప్రమాదాలు జరగ్గా, 12 మంది చనిపోయారు. చాలాచోట్ల సర్వీస్ రోడ్లు లేకపోవడంతో స్థానిక వాహనదారులు వ్యతిరేక దిశలో ప్రయాణం సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని.. నియంత్రించలేక ప్రమాదాలకు కారణమవుతున్నారు. పోలీసులు జాతీయ రహదారిపై నిబంధనలను అతిక్రమించినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులతోపాటు పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్?స్పాట్?లు**

ఎన్‌హెచ్ 44 (హైదరాబాద్ - బెంగళూరు): డీమార్ట్, తపోవనం, శిల్పారామం, సోమలదొడ్డి, వడియంపేట, రాప్తాడు జంక్షన్, రామినేపల్లి, హంపాపురం, వన్నెదొడ్డి, పామిడి, రామరాజుపల్లి

ఎన్‌హెచ్ 42 (బళ్లారి-కదిరి): పాల్తూరు, ఉరవకొండ, చిన్నముష్టూరు, పంగల్‌రోడ్డు, ముదిగుబ్బ, పట్నం

ఎన్‌హెచ్ 67 (బళ్లారి-తాడిపత్రి): కొత్తపేట, టి.కొత్తపల్లి క్రాస్, వంగనూరు, అర్జాస్ స్టీల్‌ప్లాంట్, చుక్కలూరు, రాయలచెరువు

ఎన్‌హెచ్ 544డీ (అనంతపురం-తాడిపత్రి): ఎర్రగుంటపల్లి, వెంకటరెడ్డిపల్లి

# బకెట్ వేడినీళ్లు.. రూ.30



తిరుపతి : రుయా, ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రి, చిన్న పిల్లల విభాగాలలో వేడినీళ్ల సరఫరా లేక బాలింతలు, చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. చలి వణికిస్తుండటంతో వేడినీళ్లు తప్పనిసరి. కొన్నిచోట్ల పరికరాలు ఉన్నా నిర్వహణ లేక పని చేయడం లేదు. దీంతో బయట దుకాణాల వద్ద కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. పాల ధరకు సమానంగా వేడినీళ్లను విక్రయిస్తున్నారు.

**రోగుల నరకయాతన**

రోగులు చలికి నరకయాతన అనుభవిస్తున్నారు. రుయా పడకల సామర్థ్యం 1100. ఇక్కడ కేవలం 80 పడకల సామర్థ్యం ఉన్న పోస్ట్? ఆపరేటివ్? వార్డు, ఏ క్లాస్? గదుల వార్డుల్లోనే వేడినీళ్లు వస్తున్నాయి. చిన్నారులు, నవజాత శిశువులు, వృద్ధులు ఉండే వార్డుల్లో ఈ పరిస్థితి లేదు. మేల్? సర్జరీ వార్డులోని రెండు వాష్?రూమ్?లో గీజర్లు పనిచేయడం లేదు. క్షయ రోగులకు వేడినీళ్లు తప్పనిసరి.. అయినా అందడం లేదు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో లేబర్ రూమ్ మినహా మిగిలిన వార్డులో ఇదే పరిస్థితి.

**ఉన్నా నిరుపయోగం**

కరోనా సమయంలో రోగుల కోసం సుమారు 500 గీజర్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ లేకపోవడంతో ప్రస్తుతం 100 మాత్రమే ఉన్నాయి. ఇందులోనూ కొన్ని పని చేయడం లేదు. మరికొన్ని పని చేస్తున్నా సకాలంలో ఆన్‌చేసి నీటిని పట్టుకోమని రోగులకు చెప్పే దిక్కులేదు. దీంతో పనిచేసేవీ నిరుపయోగంగా మారాయి. దీంతో బయట చిన్న బకెట్?కు రూ.30ల చొప్పున చెల్లించి వేడినీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇదూ అదనుగా దుకాణదారులూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. బాటిల్ అయితే రూ.10లు తీసుకుంటున్నారు.

**బాధ్యులను నియమిస్తాం..-డాక్టర్ రాధ, సూపరింటెండెంట్, రుయా**

ఇటీవల పాడైన గీజర్లు, ఎలక్ట్రికల్ పరికరాలకు మరమ్మతులు చేయించాం. గీజర్ల ఆపరేటింగ్? వ్యవస్థ సరిలేనందున ఇబ్బందులు వస్తున్నాయి. త్వరలో బాధ్యులను నియమించి పర్యవేక్షిస్తాం.

# ప్రణాళికాబద్ధంగా.. ఎల్ఆర్ఎస్ పక్కదారి



తిరుపతి : నగరపాలికల్లో ప్రభుత్వ పథకాలు బుట్ట దాఖలవుతున్నాయి. తెరవెనుక కొందరు అధికారులు, సిబ్బంది ఇచ్చే అభయం అక్రమార్కులకు వరంగా మారుతుండగా ప్రభుత్వానికి పెద్దఎత్తున గండిపడుతోంది. తాజా ఎల్ఆర్ఎస్ అమలులో ఇదే జరుగుతోంది. మరో రెండురోజుల్లో గడువు ముగుస్తున్నా.. పెద్దగా స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా), నగరపాలిక పరిధిలో అనధికారిక లేఅవుట్లు కుప్పలుతెప్పలుగా ఉన్నాయి. ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరణకు సిద్ధంగా ఉన్నా.. తుడా ప్రణాళిక విభాగం సిబ్బంది నిబంధనల పేరుతో ఎల్ఆర్ఎస్ ఊసెత్తనీయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విభాగం దిగువస్థాయి సిబ్బందిని సంప్రదించి మామూళ్ల గురించి స్పష్టత వచ్చాకే దరఖాస్తు సమర్పించాలనే షరతు విధిస్తున్నారు.

**ప్రచార ఊసేదీ?**ఎల్ఆర్ఎస్‌పై విస్తృత అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశించినా.. ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో తుడా విఫలమైంది. తిరుపతి, శివారు మండలాలతోపాటు రేణిగుంట, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట, పుత్తూరు, వడమాలపేట, వెంకటగిరి ప్రాంతాలు జాతీయ రహదారులను ఆనుకుని ఉండడం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో అనధికారిక లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రెవెన్యూ, తుడా, స్థానిక సంస్థలు ఏదశలోనూ వాటిని అడ్డుకున్న దాఖలాలు లేవు.

**అనేక లాభాలు ఉన్నా..**

ఎల్ఆర్ఎస్ తాజా నిబంధనల మేరకు 2025 జూన్? 30కి ముందు అనధికారిక లేఅవుట్లలో కొనుగోలు చేసి రిజిస్టర్? అయిన ప్లాట్లను ఈ పథకంలో క్రమబద్ధీకరించుకోవచ్చు. గతంలో ఉన్న 14 శాతం ఓపెన్? స్పేస్? ఛార్జీల్లో ఇప్పుడు 50 శాతం రాయితీ ఉంది. తద్వారా చట్టబద్ధమైన భవన నిర్మాణానికి అనుమతులు సులువుగా పొందొచ్చు. క్రయవిక్రయాలు, యాజమాన్య హక్కులకు సంబంధించి సమస్యలే ఉత్పన్నం కావు.

# కదిరి కథ.. వేమన చెబుతారు!

కదిరి : కదిరి, పరిసర ప్రాంతాలు అధ్యాత్మిక, పర్యాటక, సందర్శన స్థలాల గురించి వేమన చెబితే ఎలా ఉంటుంది.. ఇదెలా సాధ్యం అనిపిస్తోందా? ఏఐతో సాధ్యమే మరి. కదిరి పర్యాటక ప్రాంతమని తెలియజెప్పేందుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్? కృషి చేస్తున్నారు. ఇందుకు అమెరికాలోని మిత్రుడు విశ్వనాథరెడ్డి ద్వారా ఏఐ యాప్?ను రూపొందింప జేశారు. దీని సాయంతో వేమన సాహిత్యంతోపాటు ఆధ్యాత్మిక కేంద్రమైన కదిరి, పరిసర యోగివేమన స్మారక కేంద్రం, తిమ్మమ్మమర్రిమానులపై ప్రచారానికి ఓ వాహనాన్ని ఎంచుకున్నారు. దీన్ని తిప్పేందుకు షెడ్యూల్? ప్రకటించాల్సి ఉంది. వాహనం 90 రోజులపాటు పాఠశాలలకు వెళ్తుంది. ఒకసారి 20మంది విద్యార్థులు 20 నిమిషాల నిడివితో కూడిన ఏఐ యోగివేమన చెప్పే కథను వినేలా రూపకల్పన చేశారు. ఇందులో ఏవైనా సందేహాలు వస్తే ఏఐ వేమన నివృత్తి చేస్తారు. త్వరలోనే వాహనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురానున్నారు. తిరుపతి దర్శనంతో వెనక్కు వెళ్లే తమిళనాడు ప్రజలను కదిరి వైపు తీసుకొచ్చేలా ప్రయోగాత్మకంగా చేయనున్నారు.

# పోయింది ప్రాభవం.. తేవాలి వైభవం

చిత్తూరు : గంగాధరనెల్లూరు మండలం మహదేవమంగళంలో 1962లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 306 ఎకరాల్లో ఏర్పాటు చేసిన విత్తనాభివృద్ధి క్షేత్రం మూడు దశాబ్దాల క్రితం వచ్చిన కరవుతో తన ప్రాభావాన్ని కోల్పోయింది. ఒకప్పుడు లక్షలాది మందికి విత్తనాలు సరఫరా చేసిన ఈ కేంద్రం ప్రస్తుతం మూతపడింది. దీనికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**20 రకాలకుపైగా విత్తనాలు**

ఇక్కడ ప్రధానంగా నాణ్యమైన విత్తనాల అభివృద్ధిపై పరిశోధనలు చేసేవారు. వరి, రాగి, కంది, పెసలు, జొన్నలు, సజ్జలు, వేరుసెనగ.. ఇలా 20 రకాలకుపైగా పంటలను క్షేత్రంలో పండించేవారు. కోతకు వచ్చిన తర్వాత ఎండబెట్టి గోదాములో నిల్వ చేసి సంచుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలకు పంపిణీ చేసేవారు. తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు లభిస్తుండటంతో అన్నదాతల నుంచి ఆదరణ లభించేది.

**కరవు వచ్చిందని బదిలీ చేసి**

ఈ క్షేత్రంలో మామిడి, టేకు, కొబ్బరి మొక్కలకు సంబంధించి నూతన వంగడాలను కూడా సృష్టించారు. 1990వ దశకంలో కరవు విలయ తాండవం చేసింది. దాంతో భూగర్భ జలమట్టం పడిపోయింది. 300 అడుగులకుపైగా బోర్లు వేసినా నీరు రాలేదు. దీన్ని సాకుగా చూపి ఉద్యోగులు, సిబ్బందిని వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. అనంతరం పరిస్థితులు మెరుగుపడినా విత్తనాభివృద్ధి క్షేత్రంలో పరిశోధనల గురించి మరచిపోయారు. ఈ స్థలం నిరుపయోగంగా ఉందని 400 కేవీ విద్యుత్తు



ఉప కేంద్రానికి 60 ఎకరాలు కేటాయించారు. కొంతకాలం క్రితం పోలీసుల నివాస గృహాలకు మరికొంత స్థలం బదిలీ చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం క్షేత్రంలో వాచ్‌మెన్ ఒక్కరే ఉన్నారు. **తలమానికంగా ఇండో- ఇజ్రాయెల్ ప్రాజెక్టు**

మహదేవమంగళం తరహాలోనే కుప్పం మండలం పెద్దబంగారునత్తంలో ఉద్యాన రైతుల ఆదాయాన్ని పెంపొందించాలని ఇండో- ఇజ్రాయెల్? సాంకేతికతతో సెంటర్ ఆఫ్ఎక్సలెన్స్ (సీవోఈ) స్థాపించారు. 2019 జనవరిలో ప్రారంభమైన ఈ కేంద్రంలో పూలు, కూరగాయల మొక్కలకు అంటుకట్టి నాణ్యమైన మొక్కలను మన రాష్ట్రంతోపాటు తమిళనాడు, కర్ణాటకకు సరఫరా చేస్తున్నారు. వీటి ద్వారా అధిక దిగుబడులు వస్తున్నాయి. రాయితీపై మొక్కల పంపిణీ చేపడుతున్నా సీవోఈ లాభాల్లోనే నడుస్తోంది. మహదేవమంగళం క్షేత్రానికి పూర్వ వైభవం తీసుకువస్తే లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

# సులువుగా.. సొంతంగా.. లోతుగా

ఉరవకొండ : కృత్రిమ మేధ (ఏఐ)కు సంబంధించిన కోర్సులపై యువత ప్రత్యేక దృష్టి సారిస్తోంది. సాధారణ చదువుల తోపాటు ఏఐపై శిక్షణ పొందడానికి ఆసక్తి చూపుతోంది. ప్రధాన మంత్రి ఉషా కార్యక్రమం కింద ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయా విభాగాల్లో చదువుతున్న 164 మంది యువతులకు ఏఐ మీద గత నెలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మహిళా సాధికారిత నేపథ్యంలో అమ్మాయిలకు ఈ శిక్షణ నిర్వహించారు. గుంతకల్లులోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారం అందించింది. ఇది ప్రిన్సిపల్? పర్యవేక్షణలో..కార్యక్రమ సమన్వయకర్తగా అధ్యాపకుడు డాక్టర్? అయ్యన్న, బృంద సమన్వయకర్తలుగా అధ్యాపకులు సుధాకర్, నాగేంద్ర, సీతారాంగుప్తా వ్యవహరించారు.

శిక్షణలో యువతులకు ఎక్స్ఎల్ఆర్ కంపెనీ ప్రతినిధులు జనరేటివ్ ఏఐ టూల్స్, ప్రాంప్ట్? ఇంజినీరింగ్?-హ్యాండ్స్?పై తర్ఫీదు ఇచ్చారు. వారు వెబ్?సైటు డిజైనింగ్, కాన్సెప్ట్స్, యాడింగు టు ప్రొఫైల్?తోపాటు తమకిష్టమైన సబ్జెక్టుల్లో లోతుగా అధ్యయనం చేయడం ఎలా అన్న అంశాలను నేర్పారు. పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఏఐతో మాదిరి ప్రశ్నలను తయారు చేసుకోవడం, ప్రాజెక్టులను సిద్ధం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. వారిలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందడానికి, భవిష్యత్తు ఉపాధి అవకాశాలకు సిద్ధం కావడానికి దోహద పడింది. శిక్షణను సద్వినియోగం చేసుకున్న వారు సొంతంగా ఏఐను ఉపయోగించుకుంటున్నారు.

**వెబ్‌సైట్ డిజైనింగ్‌పై అవగాహన**



నేను ఏఐ శిక్షణలో భాగంగా వెబ్‌సైటు డిజైనింగ్?తోపాటు ప్రాజెక్టును రూపొందించుకోవడంపై అవగాహన పొందాను. ఏఐను ఉపయోగించి, ఏ అంశంలోనైనా తగిన కృత్రిమ జ్ఞానాన్ని అప్పటికప్పుడు పొందడానికి అవకాశం ఉందని తెలిసింది.

**బల్కిస్‌భాను, బీఎసీస కెమిస్ట్రీ**

కచ్చితమైన అంశంతోఏఐలో మనం రాణించాలంటే కచ్చితమైన భాషలో సముచితమైన ఇన్‌ఫుట్‌ను అందిస్తే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాబట్టుకోవడానికి అవకాశం ఉంది. అది శిక్షణలో నేర్చుకున్నాను. ఏఐలోని అంశాలన్నీ ప్రాంప్ట్ ఇంజినీరింగు ద్వారా తెలిశాయి. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ మీద స్పష్టత వచ్చింది.

సాయిజోత్స్న, బీకాం

# తేలిన గుంతలు.. తొలగాలి గంతలు!

విశాఖ : విశాఖ నగరంలో రహదార్లు మళ్లీ యథాస్థితికి చేరుకున్నాయి. వైకాపా హయాంలో వాటిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం గతేడాది మరమ్మతులు చేపట్టింది. ఏడాది తిరక్కముందే అవి మళ్లీ అధ్వానంగా మారాయి. ఇటీవల భాగస్వామ్య సదస్సు సమయంలో ప్రధాన రహదారులను అధికారులు సుందరంగా తీర్చిదిద్దారు. నడక మార్గాలను పునరుద్ధరించి రంగులు వేశారు. త్వరలో జరగనున్న ఐఎఫ్?ఆర్? (ఇంటర్నేషనల్? ఫ్లీట రివ్యూ) కోసం మళ్లీ రహదారులకు మెరుగులు దిద్దనున్నారు. ఇంత వరకు బాగున్నా అంతర్గత దారులను పట్టించుకోకపోవడంపై విమర్శలొస్తున్నాయి.

**ఏళ్ల తరబడి సాగుతున్న ప్రాజెక్టులు:** నగరంలో 24 గంటల నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, భూగర్భ విద్యుత్తు కేబుళ్ల ప్రాజెక్టు పనులు ఐదారేళ్లుగా కొనసాగుతున్నాయి. ఎప్పుడు ఎక్కడ గోతులు తీస్తారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. పనులు పూర్తయిన తర్వాత రహదారిని పునరుద్ధరించాల్సి ఉన్నా గుత్తేదారులు నెలల తరబడి అలాగే వదిలేస్తున్నారు. ఇంజినీరింగ్? అధికారులు దృష్టి సారించకపోవడంతో ఎవరికి నచ్చినట్లు వారు తవ్వుకుంటూ వెళ్లిపోతున్నారు.

**ఎవరికీ పట్టని చోదకుల పాట్లు:** పెందుర్తి నుంచి గోపాలపట్నం వరకు



తాటిపూడి పైపులైనుతోపాటు, 24 గంటల నీటి సరఫరా పనుల కోసం తవ్వేయడంతో రహదారులు దారుణంగా మారాయి. సీతమ్మధార, హెచ్?బీకాలనీ, మాధవధార, మురళీనగర్ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. ఆరిలోవ ప్రధాన రహదారిలో యూజీడీ కనెక్షన్ల కోసం ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. మల్కాపురం, గాజువాక, మధురవాడ, కొమ్మాది, మారికవలసలో అంతర్గత దారులు గోతులమయంగా మారాయి. తగరపువలస, భీమిలిలోనూ ఇదే దుస్థితి నెలకొంది. ఈ కారణంగా వాహనాలు మరమ్మతులకు గురవడంతోపాటు వెన్ను నొప్పులతో బాధపడుతున్నామని చోదకులు వాపోతున్నారు. 'ఈ ఏడాది రహదారుల పునరుద్ధరణకు అధిక ప్రాధాన్యమిస్తామ'ని ఓ ఇంజినీరింగ్ అధికారి తెలిపారు.

**బీఆర్టీఎస్ సర్వీస్ రోడ్లు ఛిద్రం**నగరంలో బీఆర్టీఎస్ నుంచి వీధులు, ప్రధాన రహదారిని అనుసం ధానించే రహదారులు ఛిద్రమై ఉన్నాయి. గతేడాది పూడ్చిన గుంతల నుంచి రాళ్లు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. మధ్య దారి కొంత బాగున్నా..సర్వీసు రోడ్లు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. దీంతో ద్విచక్రవాహన చోదకులు రాత్రుళ్లు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

# గట్టు జారుతోంది.. గుండె అదురుతోంది!

పాయకరావుపేట : కడలి అలల ఉద్ధృతికి తీరం కరిగిపోతుంది. పాయరావుపేట మండలం తీర గ్రామాల్లోని రాజవరం, గజపతినగరంలో భూమి కోత అధికంగా ఉంది. అన్నవరం నుంచి వస్తున్న పంపా నది ఇక్కడే బంగాళాఖాతంలో ఏటిమొగ వద్ద కలుస్తుంది. దీంతో ఈ ప్రాంతం చిన్నసైజు ద్వీపాన్ని తలపిస్తుంది. చుట్టూ నీరు ఉండగా మధ్యలో ఇసుక తిన్నెలతో భూమి ఉంటుంది. ఈ ప్రాంతంలో అలల తీవ్రత ఎక్కువే. తరచూ పంపాలోకి సముద్రపు నీరు వస్తుంది. నీటి ఒరవడితో ఈ ప్రాంతంలోని షెల్టర్ భూములు ఏటిలో కలిసిపోతు



న్నాయి. ఇసుకతో కూడిన భూమి కావడంతో కెరటాల తాకిడికి కొట్టుకుపోతోంది. ఇక్కడ పెంచిన సరుగుడు తోటలు.. కోత కారణంగా సముద్రంలోకి చేరుతున్నాయి.

వెంకటనగరం, రాజానగరం ప్రాంతాల్లోనూ తీరం కోత బారిన పడుతోంది. జీడితోటలు నేలకొరుగుతున్నాయి. గతంతో పోలిస్తే ఈ ప్రాంతంలో సముద్రం బాగా ముందుకు చొచ్చుకువచ్చింది.

గజపతినగరం నుంచి తీరానికి వెళ్లే గ్రావెల్రోడ్డు అలల తాకిడికి కోతకు గురయింది. ఈ సమస్యను దక్కన్? పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్డు కోతకు గురికాకుండా సిమెంట్? స్తంభాలు వేశారు. కోత కారణంగా పడవలు వేటకు వెళ్లేందుకు వీలుండటం లేదని మత్స్యకారులు చెబుతున్నారు.

# కొరమీను.. రుచికి మించి లాభం

కలిదిండి: వేగంగా లాభాలు తెచ్చిపెట్టి.. అంతకంటే వేగంగా నష్టాల్లో ముంచేసే రొయ్యల సాగు కంటే అధిక లాభాలు తెచ్చే చేపల పెంపకంపైనే రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే తెల్ల చేపలకు ప్రత్యామ్నాయ రకాల సాగుపై ఇప్పుడిప్పుడే ఉమ్మడి జిల్లాల రైతులు దృష్టి సారిస్తున్నారు.తెలంగాణలో అత్యధికంగా సాగవుతున్న కొరమీను పెంపకాన్ని ఉమ్మడి జిల్లాలో విస్తరించేందుకు మత్స్యశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం రెండు జిల్లాల్లో 1.10 లక్షల ఎకరాల్లో తెల్ల చేపలు సాగవుతున్నాయి. దీనితో పోల్చితే కొరమీను మరింత లాభం తెచ్చి పెడుతుందని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. తెల్ల చేపలు వాతావరణంలోని మార్పులను తట్టుకోలేవు. తగినంత ఆక్సిజన్? అందకపోతే.. మృత్యువాత పడతాయి. నీరు కలుషితమైనా.. వాతావరణంలో ఎలాంటి మార్పులనైనా.. ఆక్సిజన్? సమస్య తలెత్తినా.. తట్టుకునే శక్తి కొరమీనుకు ఉంటుంది. మేతలో ఎలాంటి నిబంధనలు ఉండవు. ఎలాంటి ఆహారాన్నైనా తింటుంది. దీనికి స్థానిక మార్కెట్లో చాలా డిమాండ్? ఉండటంతో కిలో ధర రూ.250- రూ.300 వరకు పలుకుతోంది. తెల్ల చేప పిల్లలు ఎకరాకు గరిష్ఠంగా 3 వేలు మాత్రమే వేయాలి. కొరమీను సాగులో తక్కువ సాంద్రతలో 10-20 వేలు, ఎక్కువ సాంద్రతలో 20-30 వేలు వరకు వేయొచ్చు. నాటు రకం కొరమీను పిల్లలు 40 శాతం, వియత్నాం రకం 80 శాతం వరకు బతుకుతాయి.సరైన ప్రత్యామ్నాయం కొరమీను తెల్ల చేపలకు సరైన ప్రత్యామ్నాయంగా చెప్పొచ్చు.

# రాచపల్లి భూములపై అక్రమార్కుల కన్ను



మాకవరపాలెం : భూముల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లకు సమీపంలోని భూములకు వాణిజ్య విలువ అధికంగా ఉంటోంది. దీంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలపై అక్రమార్కుల కన్నుపడుతోంది. మాకవరపాలెం మండలం తామరం రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 118లో సుమారు 4.10 ఎకరాల భూమి ఉంది. ఇందులో మూడు ఎకరాలకు గతంలో రెవెన్యూ అధికారులు బీసీలకు 'డీ' పట్టాలిచ్చారు. ఈ భూములను అనుభవించడమే తప్ప విక్రయించేందుకు లబ్ధిదారులకు హక్కులేదు. పట్టాలు తీసుకున్న వారు ఇవేమీ పట్టించుకోకుండా భూములను విక్రయించారు. వాటిని కొనుగోలు చేసిన వారూ వేరొకరికి అమ్మేశారు. ఇలా మూడుసార్లు చేతులు మారాయి. మిగిలిన 1.1 ఎకరాలు చాలా రోజులుగా ఖాళీగా ఉండటంతో కొందరు తోటలు పెంచుతున్నారు. రాచపల్లి కూడలికి సమీపంలో నర్సీపట్నం - అనకాపల్లి రహదారిని ఆనుకుని ఈ భూమి ఉంది. ఇక్కడ ప్రస్తుతం ఎకరా రూ. 5 కోట్లకు పైగా ధర పలుకుతోంది. దీంతో ఏదో రకంగా ఇక్కడి ప్రభుత్వ భూమికి పట్టాలు పుట్టించాలని అక్రమార్కులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇంతలో దళారులు రంగప్రవేశం చేసి తాము పట్టా ఇప్పిస్తామంటూ రూ. 50 లక్షలకు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా స్థానిక రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకునేందుకు భారీగానే ప్రలోభాలు చూపించారు. పలు కారణాలతో వారి నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో కొద్దిరోజులు మిన్నకుండిపోయారు. దీంతో అటువైపు నుంచి నరుక్కురావాలని భావించి నేరుగా ఉన్నతాధికారుల ద్వారా స్థానిక రెవెన్యూ అధికారులపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

తామరం భూ ఆక్రమణ యత్నాలపై తహసీల్దారు వెంకటరమణను సంప్రదించగా.. సర్వే నంబరు 118లో 1.10 ఎకరాల భూమికి పట్టా ఇవ్వాలంటూ ఓ వ్యక్తి తనను సంప్రదించాడని తెలిపారు. అది ప్రభుత్వ భూమి కావడంతో తాను తిరస్కరించినట్లు చెప్పారు. ఆ ప్రాంతంలో డీ పట్టా భూమి కొనుగోలు చేస్తే పట్టా రద్దు చేయడంతో పాటు భూమి స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

# అదివో.. అల్లదివో!



నక్కపల్లి : కలియుగ దైవం ఉపమాక వెంకన్న ఆలయంలో నిత్యాన్నదానం ఏర్పాటుకు ముహూర్తం కుదిరినట్టే కనిపిస్తోంది. అనుబంధ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుపై తితిదే ఈఓ స్పష్టత ఇవ్వడంతో త్వరలోనే భక్తులకు వెంకన్న అన్నప్రసాదం భాగ్యం దక్కనుంది.సుమారు 1600ఏళ్ల చరిత్ర కలిగిన ఉపమాక స్వామివారిని ఉత్తరాంధ్ర వాసులు తమ ఇలవేల్పుగా భావిస్తారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వంగలపూడి అనిత ఈ ఆలయాన్ని సీఎం చంద్రబాబు ద్వారా తితిదేలోకి విలీనం చేయించారు. అప్పటి నుంచి ఆలయానికి ప్రాభవం పెరిగినా, అయిదేళ్ల పాలనలో సరైన అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రిగా అనిత ఆలయంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గతంలో చేసిన వినతిమేరకు ఇటీవల ఉపమాక ఆలయ అభివృద్ధికి తితిదే భారీగా నిధులు కేటాయించింది. గతేడాది తిరుమలలో జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తితిదే అనుబంధ ఆలయాలన్నింటిలోనూ అన్నదానం అమలు చేయాలని ఆదేశించారు. అప్పటినుంచి దీనిపై కసరత్తు జరుగుతోంది. ఈ క్రమంలో తితిదే ఛైర్మన్? బి.ఆర్?. నాయుడు, కార్యనిర్వహణాధికారి అనిల్?కుమార్? సింఘాల్? పలు సమావేశాల్లో వీటికి తుది రూపు తెచ్చే ప్రయత్నం చేశారు. తాజాగా మార్చి నెలాఖరు నుంచి అనుబంధ ఆలయాల్లో రెండు పూటలా అన్నదానం అమలు చేస్తామని ఈఓ ప్రకటించడంతో ఈ ప్రాంత భక్తులకు ఆనందాన్నిచ్చింది. అన్నదానం అమలుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా సంబంధిత త్వరలోనే ఇక్కడకు అధికారుల బృందం రానున్నట్లు సమాచారం. ప్రస్తుతం స్వామివారి దర్శనార్థం అనేక జిల్లాలనుంచి శని, ఆదివారాల్లో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు. నిత్యాన్నదానం అమలులోకి వస్తే నిత్యం భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు ఆలయం వద్ద డార్మిటరీ, వసతి ఇతర సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆలయం వద్ద తిరుమల లడ్డూ ప్రసాదాలను కనీసం వారాంతాల్లోనైనా విక్రయించే ఏర్పాట్లు చేస్తే ని ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరుగుతుంది.

# అక్కడే.. మృత్యువు మాటేసింది!

అనకాపల్లి : గత మూడేళ్లలో ప్రమాదాలు ఇలా.

బ్లాక్ స్పాట్లు : 26

జరిగిన ప్రమాదాలు: 340

మృతి చెందిన వారు : 171

క్షతగాత్రులు: 312

ఒకసారి, రెండుసార్లు కాదు.. పదేపదే అదేచోట ప్రమాదం జరుగుతోంది అంటే అక్కడ మృత్యువు మాటేసిందని అర్థం. అక్కడ రక్షణ చర్యలు తీసుకోవడం తక్షణ అవసరం. జిల్లా పరిధిలో జాతీయ రహదారిపై కొన్నిచోట్ల తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని బ్లాక్స్పాట్లుగా గుర్తించారు తప్ప కనీస చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా 16వ నంబరు జాతీయ రహదారి రక్తమోడుతూనే ఉంది. విలువైన నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతూనే ఉన్నాయి.

**ఆయా మండలాల్లో ప్రమాదకర కూడళ్లు**

పాయకరావుపేట : నామవరం, తాండవ, సిరిపురం

ఎలమంచిలి : పోతురెడ్డిపాలెం, పాలపర్తి, రేగిపాలెం, కొక్కిరాపల్లి

నక్కపల్లి : ఉద్దండపురం, గొడిచర్ల, ఒడ్డిమెట్ట, నక్కపల్లి ఓల్డ్? బంక్?

ఎస్.రాయవరం : అడ్డురోడ్డు, ధర్మవరం, పెనుగొల్లు బస్టాప్?

కశింకోట : తాళ్లపాలెం, బయ్యవరం, కశింకోట, ఉగ్గినిపాలెం, గొబ్బూరు, పిసినికాడ కూడలి

పరవాడ : లంకెలపాలెం

సబ్బవరం : ఇరువాడ, చెన్నయ్యపాలెం

ఇవీ ప్రమాదాలకు ప్రధాన కారణాలు

జాతీయ రహదారి కూడళ్లు, బ్లాక్ స్పాట్ల దగ్గర లైటింగ్? లేకపోవడం

కూడళ్లలో బ్లింకర్లు పెట్టకపోవడం, రహదారి విస్తరించకపోవడం

జాతీయ రహదారి దాటే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహన వేగాన్ని అంచనా వేయకపోవడం.

మలుపులు తిరిగిన దగ్గర రోడ్డు గుంతలు మరమ్మతులు చేయకపోవడంతో బైక్లు అదుపుతప్పి పడిపోవడం

హోటళ్లు, రెస్టారెంట్లు జాతీయ రహదారి అంచువరకు ఉండటం

రహదారిపైనే వాహనాలు నిలపడం



ఏమీ మారలేదు... అనకాపల్లి ఎస్పీగా గౌతమి సాలి ఉన్నప్పుడు జాతీయ రహదారి పొడవునా.. ఎక్కడెక్కడ బ్లాక్?స్పాట్లు ఉన్నాయో గుర్తించారు. ఆయా ప్రదేశాల్లోనే ఎందుకు అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయో అని రవాణాశాఖ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. బ్లాక్ స్పాట్లలో లోపాలను గుర్తించి.. వీటిని సవరించాలని జాతీయ రహదారి (ఎన్హెచ్ఏఐ) అధికారులకు సూచించారు. కానీ.. ఒక్క దగ్గర కూడా ఆయా లోపాలను ఇప్పటికీ సవరించలేదు.

**భద్రత చర్యలు చేపడతాం..** - తుహిన్ సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

జిల్లా పరిధిలోని గ్రామీణ ప్రాంతాలను ఆనుకొని జాతీయ రహదారి వెళ్తోంది. ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రోడ్డు వెంట ప్రమాదకర మలుపులు, లైట్లు లేకపోవడం, బ్లాక్? స్పాట్లు గుర్తిస్తున్నాం. హెచ్చరిక బోర్డులు, బ్లింకర్లు ఏర్పాటు చేస్తున్నాం. మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నాం. తెల్లవారు జామున వెళ్లేవారితో ముఖం కడిగిస్తున్నాం. హైవే మొబైల్స్? ద్వారా ట్రాఫిక్ని పర్యవేక్షిస్తున్నాం.

# రైతు మెచ్చేలా రీసర్వే

కర్నూలు : గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా చేసిన రీసర్వే కారణంగా భూ యజమానులు నేటికీ అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం మారినా.. వైకాపా పాపాలు నేటికీ అన్నదాతలను వెంటాడుతూనే ఉన్నాయి. భూమి విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, సర్వే నంబర్లు గల్లంతవడం, పట్టా పొలాలు ప్రభుత్వ భూములుగా నమోదవడం, రైతుల పేర్లు, ఫొటోల్లో తప్పులు.. ఎక్కువమంది రైతులకు ఉమ్మడి ఎల్పీఎం నంబర్లు ఇవ్వడంతో.. తప్పులను సరిదిద్దాలని బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇకపై చేయబోయే రీసర్వేలో కూటమి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇక నుంచి రీసర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని దశల్లోనూ రైతులదే కీలక పాత్ర. రైతు అభిప్రాయానికి పెద్దపీట వేసింది. ఈమేరకు విధివిధానాల్లో మార్పులు చేస్తూ రెవెన్యూశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.

**ఇకపై ఇలా చేస్తారు**

గ్రామస్థాయిలో వెబ్ల్యాండ్లో పేర్కొన్న డేటా ఆధారంగా రైతుల ఫోన్ నంబర్లకు రీసర్వే మెసేజ్లు పంపిస్తారు. నోటీసుల జారీ నుంచి భూముల కొలతలు వేయడం, రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించడానికి 90 రోజుల కాల వ్యవధిని నిర్దేశించారు.

**94 గ్రామాల్లో నాలుగో విడత**



కర్నూలు జిల్లాలోని 41 గ్రామాల్లో, నంద్యాల జిల్లాలోని 53 గ్రామాల్లో ప్రస్తుతం నాలుగో విడత రీసర్వే సాగుతోంది.గ్రామస్థాయిలో సర్వే అనంతరం భూములకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్లు, వాటికి నంబర్లు కేటాయించడం, మ్యాప్లలో భూ విస్తీర్ణంలో చోటుచేసుకునే తప్పులను సరిచేసే బాధ్యతను విలేజ్ సర్వేయర్, వీఆర్వోలకు అప్పగించారు. భూముల కొలతలు వేసిన తర్వాత సర్వేయర్లు రూపొందించిన డేటా పరిశీలన, నిర్ధారణ, గ్రామ సభ నిర్వహణకు 12 రోజుల కాలవ్యవధిని నిర్దేశించారు. భూముల సర్వే అనంతరం పట్టా భూముల రికార్డును ఆర్డీవో స్థాయిలో ఆమోదించాలని ఆదేశించారు. ఆఖరున జాయింట్? కలెక్టర్? ఆమోదం కోసం దస్త్రాలను పంపాల్సిన అవసరం లేదని రెవెన్యూ శాఖ స్పష్టత ఇచ్చింది. ప్రభుత్వ భూముల రికార్డులను ఆమోదించే బాధ్యతను మాత్రమే జాయింట్? కలెక్టర్?కు అప్పగించారు.

సర్వే పూర్తయిన తర్వాత సర్వే- సరిహద్దుల చట్టం ప్రకారం 13 నోటిఫికేషన్? జారీచేసే బాధ్యతను జేసీకి అప్పగించారు. ముసాయిదా రికార్డును గ్రామసభలో చర్చించి ఆమోదించేందుకు 15 రోజుల వ్యవధి ఇచ్చారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి. ఆ తర్వాతే భూమి హక్కుల (ఆర్?వోఆర్?) తుది రికార్డును జిల్లా గెజిట్లోని ఫారం-4లో ప్రచురిస్తారు.

**వీఆర్వో, విలేజ్ సర్వేయర్లకు లాగిన్లు**

రీ-సర్వే నూతన విధివిధానాలు, మార్గదర్శకాల అమలు కోసం వెబ్?ల్యాండ్? 1.0లో ఆన్లైన్ లాగిన్లు వీఆర్వో, సర్వేయర్లకు ఇచ్చారు. గ్రామ సర్వేయర్కు ఇచ్చిన లాగిన్లో కొత్తగా రిమార్క్స్ అనే అంశాన్ని చేర్చారు. దీంతో పాటు మ్యుటేషన్? అవసరం, మ్యుటేషన్ అవసరం లేదు, సాదా బైనామా అవసరం అనే కాలమ్లను కూడా చేర్చారు. ఆయా అంశాలను వారు ప్రస్తావించే అవకాశం కల్పించారు.వీఆర్వోకు ఇచ్చిన లాగిన్ ద్వారా మ్యుటేషన్, కరెక్షన్? (భూమి రకం, స్వభావం), అక్షర దోషాల అంశాలను నివేదించే అవకాశం కల్పించారు.పట్టా భూమిని శ్మశానంగా మార్చారు

- అంజనయ్య, ఆలూరు

ఆలూరు మండల కేంద్రంలో సర్వే నంబరు 535లో మాకు 2 ఎకరాల పట్టా భూవి మా పూర్వీకుల నుంచి సంక్రమించింది. శ్మశానవాటిక స్థలమని ఆన్లైన్లో నమోదు చేశారు.

# పట్టణాలకు అమృత్ ఘడియలు

నంద్యాల : పట్టణాల్లో ఒక మనిషికి నిత్యం 135 లీటర్ల మేరకు ఇవ్వాలి.. వంద లీటర్లు ఇవ్వడం లేదు.. అది కూడా 60 శాతం మందికే అందుతోంది. ప్రస్తుత కొరత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇచ్చేలా 'కూటమి' ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. 'అమృత?' 2.0 కింద ఉమ్మడి జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో పనులు చేపట్టేందుకు గత నెలలో పిలిచిన టెండర్లకు ఆమోదముద్ర పడింది. మరికొద్ది రోజుల్లో ప్రారంభించేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. 2028లోగా పనులు పూర్తి చేసేలా గడువు విధించారు.

**వదిలేసిన గత వైకాపా ప్రభుత్వం**

వాస్తవానికి 2014-19లోనే ఆయా పనులు కొలిక్కి వచ్చాయి. ఏఐఐబీ నిధులకు రాష్ట్ర ప్రభుత్వం విధిగా తన వాటా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పనులకు ఏదో ఒక కొర్రీ పెడుతూ వచ్చింది. ఇదే సమయంలో మ్యాచింగ్? గ్రాంట్? ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం చేసింది.

గత వైకాపా సర్కారు తన వాటా నిధులు ఇవ్వకపోవడంతో ఆరేళ్లుగా పనులు ఆగిపోయాయి. ఫలితంగా అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంచనాలు సవరించడంతోపాటు కొత్తగా ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటి ధరలను పరిగణనలోకి తీసుకుని అంచనాలు సిద్ధం చేసింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 30 శాతం వరకు అంచనాలు పెరగడం గమనార్హం.

**రూ.683.76 కోట్లతో..**

కర్నూలు నగరపాలక సంస్థ, ఆదోని, నంద్యాల, డోన్, బేతంచెర్ల మున్సిపాలిటీల్లో మంచినీటి పనులకు రూ.683.76 కోట్లు కేటాయించారు. ఏఐఐబీ (ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ఇన్వెస్ట్?మెంటు బ్యాంకు) నిధులు సమకూర్చనుంది. నిధులతో ఆయా మున్సిపాలిటీల్లో తాగునీటి పైపులైన్లు, ట్యాంకులు, నీటి నిల్వ, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు వంటి పనులు చేపట్టనున్నారు. ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయి.

**కాల్వల నుంచి తరలించేలా**అమృత్? 2.0 కింద ఎంపిక చేసిన పట్టణాలకు సమీపంలోని సాగునీటి కాల్వల నుంచి తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించారు. కర్నూలు నగరపాలక సంస్థకు హెచ్?ఎన్?ఎస్?ఎస్? (హంద్రీ) నుంచి, ఆదోని పట్టణానికి ఎల్లెల్సీ (తుంగభద్ర) నుంచి నీటిని తీసుకోనున్నారు. నంద్యాల పురపాలక సంఘానికి అవసరమైన నీటిని వెలుగోడు రిజర్వాయరు నుంచి, డోన్, బేతంచెర్ల మున్సిపాలిటీలకు గోరుకల్లు రిజర్వాయరు నుంచి తీసుకోనున్నారు. పైపులైన్ల ద్వారా నీటి నిల్వ కేంద్రాలకు తరలిస్తారు.

చురకలు



## అక్కడా మీనాక్షి పాదం మోపుతోందా?

హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. చిన్న సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టిన అమ్మడు అనతి కాలంలో స్టార్ హీరోలకు ప్రమోట్ అయినా? ఇంకా ఆస్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. సెకెండ్ లీడ్స్ లోనే కంటున్యూ అవుతోంది. వెనుక వంద కోట్ల క్లబ్ లో చేరిన చిత్రం ఉన్నా? ఛాన్సులు అందుకోవడంలో వెనుకబడిందంటే? అదృష్టం కలిసి రాకనే అనాలి. ఇటీవలే విడుదలైన -అనగనగా ఒక రాజు-తోనూ మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి రిలీజ్ అయిన సినిమా విమర్శకుల ప్రశంస లందుకుంది. మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. కానీ అమ్మడి తాజా లైనప్ చూస్తే మాత్రం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం చేతిలో ఉంది -వృషకర్మ- ఒక్కటే. ఇందులో యువ సామ్రాట్ నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రం మినహా కొత్త ప్రాజెక్టే ఏది చేతిలో లేదు. ఈ సినిమా విజయం సాధించినా? వెంటనే మరో సినిమాకు సైన్ చేసే గ్యారెంటీ కూడా కనిపిం చడం లేదు. ఇవన్నీ అమ్మడు ముందుగానే గెస్ చేసిందో ఏమోగానీ తాజాగా మీనాక్షి చౌదరి ఫోకస్ శాండిల్ వుడ్ పై మళ్లించినట్లు కనిపిస్తోంది. కన్నడ



స్టార్ రక్షిత్ హీరోగా నటించనున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ అందుకుందని వార్తలొస్తున్నాయి. కిరణ్. రాజ్. కె ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన -777చార్లీ- భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కన్నడలో మరో 100 కోట్లు రాబట్టిన చిత్రాల జాబితాలో చార్లీ నిలిచింది. ఈ నేపథ్యంలోనే రక్షిత్ తో మరోప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా తొలుత కన్నడ నటినే తీసుకో వాలనుకున్నారు. కానీ మీనాక్షి చౌదరి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో ఆమెని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. మీనాక్షికి సరైన సమయంలో వస్తోన్న అవకాశం ఇది. ఇప్పటికే తెలుగు సహా తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. కానీ కోలీవుడ్ లో కూడా బిజీ అవ్వలేదు. బాలీవుడ్ లో అదృష్టాన్ని ఆరంభంలోనే నిరూపించుకునే ప్రయత్నం చేసింది. -అప్ స్టేర్స్- అనే చిత్రంతోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అటుపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో టాలీవుడ్ పై దృష్టి పెట్టింది. ఇప్పుడిక్కాడా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ టంతో? కన్నడ మార్కెట్ లోకి ఎంటర్ అవుతుంది. మరి అక్కడైనా కలిసొస్తుందా? లేదో చూడాలి. ప్రస్తుతం అన్ని చోట్ల హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడికి జంప్ అవుతున్నారు. మడి కట్టుకుని కూర్చోకుండా పని చేస్తున్నారు. కానీ మీనాక్షి చౌదరి మాత్రం గ్లామర్ ఎలివేషన్లకు దూరంగా ఉంటుంది. అదే అమ్మడికి టాలీవుడ్ లో ప్రతికూలంగా మారింది.

## ఐకాన్ స్టార్ సక్సెస్ ను బాలీవుడ్ జీర్ణించుకోవడం లేదా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్న టాప్ హీరోల్లో ఒకరని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. పుష్ప సిరీస్ చిత్రాలతో నేషనల్ వైడ్ గా ఓ రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్న బన్నీ.. ముఖ్యంగా హిందీ మార్కెట్ లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. పుష్ప 2 విజయంతో ఆయన రేంజ్ మరింత పెరిగింది. అయితే ఇదే సమయంలో సోషల్ మీడియాలో అల్లు అర్జున్ పై నెగెటివ్ ప్రచారం జరుగుతోందన్న చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. బాలీవుడ్ వర్గాలు కావాలనే బన్నీ ఇమేజ్ ను దెబ్బతీయాలని చూస్తున్నాయన్న టాక్ వినిపిస్తోంది. ఫేక్ రూమర్స్, కలెక్షన్లపై అనుమానాలు, పర్సనల్ కామెంట్స్.. ఇలా సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెరుగుతున్నాయని అభిమానులు ఆరోపిస్తున్నారు. దీంతో ఐకాన్ స్టార్ సక్సెస్ ను బాలీవుడ్ జీర్ణించుకోలేకపోతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గతంలో ప్రభాస్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపించిందని ఆయన ఫ్యాన్స్



గుర్తు చేస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన తర్వాత డార్లింగ్ పై కూడా నెగిటివ్ ప్రచారం జరిగిందని చెబుతున్నారు. ముఖ్యంగా రీసెంట్ గా ది రాజా సాబ్ విడుదల తర్వాత సోషల్ మీడియాలో అనవసరమైన ట్రోలింగ్ జరిగిందని అభిమానులు అంటున్నారు. ఇప్పుడు అదే తరహాలో అల్లు అర్జున్ టార్గెట్ అవుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. అయితే పుష్ప 2 విజయంతో బాలీవుడ్ హీరోలకు సమానంగా బన్నీ మార్కెట్ పెరగడం కొందరు జీర్ణించుకోవడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది. నార్త్ లో తెలుగు హీరో సినిమాకు ఇంతటి కలెక్షన్లు రావడం అక్కడ ఆశ్చర్యానికి గురి చేసిందని అభిమానులు చెబుతున్నారు. దీంతో కావాలనే నెగిటివ్ స్టోరీలు క్రియేట్ చేస్తున్నారన్న అనుమానిస్తున్నారు. అయితే ఆ ఆరోపణల్లో ఎంతవరకు నిజం ఉందనేది చెప్పలేం. స్టార్ డమ్ పెరిగేకొద్దీ విమర్శలు రావడం సహజమేనని కొందరు సినీ ప్రియులు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియా జనరేషన్ లో ఫేక్ న్యూస్, ట్రోల్స్ స్పీడ్ గా వైరల్ అవుతుంటాయి. కాబట్టి ప్రతి విషయాన్ని తప్పుగా చూడటం కూడా సరైనది కాదని అంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ మాత్రం తన పనిపై ఫోకస్ పెట్టి ముందుకు సాగుతున్నారు. సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ పాన్ ఇండియా మార్కెట్ ను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆడియన్స్ సపోర్ట్ ఉన్నంత కాలం ఎలాంటి నెగిటివిటీ ఆయన ఇమేజ్ ను దెబ్బతీయలేదని అభిమానులు చెబుతున్నారు. మొత్తానికి, అల్లు అర్జున్ పై జరుగుతున్న నెగిటివ్ క్యాంపెయిన్ లో నిజంగా బాలీవుడ్ యాంగిల్ ఉందా? లేక సోషల్ మీడియా హడావుడా? అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. కానీ ఒక విషయం మాత్రం ఖాయం.. ఐకాన్ స్టార్ క్రేజ్ మాత్రం అలాగే కొనసాగుతోంది.





## జై హనుమాన్.. రెండేళ్ల ఎదురు చూపులకు తెర



రెండేళ్ల ముందు సంక్రాంతికి విడుదలై సెన్సేషన్ క్రియేట్ చేసిన చిత్రం.. హనుమాన్. రిలీజ్ ముంగిట దీనిపై మరీ ఎక్కువ అంచనాలేమీ లేవు. తెలుగులో అయితే అందరూ 'గుంటూరు కారం' మీదే దృష్టిపెట్టారు. కానీ సూపర్ స్టార్ సినిమాను వెనక్కి నెట్టి బాక్సాఫీస్ దగ్గర తిరుగులేని ఆధిపత్యం చలాయించింది

'హనుమాన్'. తెలుగులోనే కాక ఇతర భాషల్లోనూ ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఏకంగా రూ.300 కోట్ల వసూళ్ల క్లబ్బులోకి కూడా అడుగు పెట్టింది. దీంతో చివర్లో లీడ్ ఇచ్చిన 'జై హనుమాన్' మీద భారీగా అంచనాలు పెరిగిపోయాయి. కానీ 'హనుమాన్' తర్వాత ఏవేవో ప్రాజెక్టులను లైన్లో పెట్టి.. ఏదీ ముందుకు కదలక రెండేళ్ల సమయాన్ని వృథా చేసుకున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఐతే ఈ మధ్యే అన్నీ పక్కన పెట్టి 'జై హనుమాన్'ను పట్టాలెక్కించడానికి అతను సన్నాహాలు మొదలుపెట్టాడు. అవి ఒక కొలిక్కి వచ్చాయి. ఎట్టకేలకు సినిమా సెట్స్ మీదికి వెళ్లబోతోంది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం కూడా కుదిరిందన్నది తాజా సమాచారం. మార్చి 22న పుణ్యక్షేత్రం అయిన హంపిలో 'జై హనుమాన్' లాంచ్ ఘనంగా చేయబోతున్నారట. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రను కన్నడ స్టార్ రిషబ్ శెట్టి పోషించనున్న సంగతి తెలిసిందే. హంపి రిషబ్ సొంత రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం. అది తెలుగు వారికి కూడా ప్రత్యేకమే. అలాంటి చోట ఈ భారీ పాన్ ఇండియా మూవీకి ప్రారంభోత్సవం చేయడం ద్వారా దేశం దృష్టిని ఆకర్షించాలని టీం భావిస్తోంది. 'హనుమాన్'ను ప్రైమ్ షో సంస్థ ప్రొడ్యూస్ చేయగా.. 'జై హనుమాన్' మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ చేతికి వచ్చింది. సరిగ్గా తీయాలే కానీ 'జై హనుమాన్' వెయ్యి కోట్ల సినిమా అయ్యే అవకాశముంది. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేసే ఆలోచనతో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది.

## రామాయణకు తెలుగు రాష్ట్రాల్లో నో బజ్?




వాల్మీకి రాసిన సుందర కావ్యం -రామాయణం-. ఇందులో మొత్తం ఏడు కాండాలున్నాయి. బాల కాండ, అయోధ్య కాండ, అరణ్య కాండ, కిష్కిందకాండ, సుందర కాండ, యుద్ధ కాండ, ఉత్తరకాండ. కొంత మంది మేకర్స్ ఒక్కొ కాండని తీసుకుని రామయణం మీద సినిమాలు చేశారు. కొంత మంది సంపూర్ణ రామయణం చేస్తే కొంత మంది అరణ్య కాండ, యుద్ధ కాండని తీసుకుని మూవీస్ చేశారు. అరణ్య కాండ, యుద్ధ కాండల నేపథ్యంలో ఇటీవల ప్రభాస్ నటించిన -ఆదిపురుష్- రూపొందడం తెలిసిందే. అయితే ఇప్పడు బాలీవుడ్‌లో సంపూర్ణ రామాయణ కావ్యాన్ని భారీ కాన్వాస్‌పై అత్యంత భారీ స్థాయిలో నమిత్ మల్హోత్రా, హీరో యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రెండు భాగాలు రూపొందుతున్న ఈ సినిమాని దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తుండగా ఇతర పాత్రల్లో సన్నీ డియోల్, లారా దత్తా, అరుణ్ గోవిల్, రకుల్ ప్రీత్ సింగ్, రవి దూబే, కాజల్, ఇందిరా కృష్ణన్, వివేక్ ఓబెరాయ్, శోభన తదితరులు నటిస్తున్నారు. చాశ్రీంశీ =ఝు - రణ్ వీర్ (శ) హృతిక్ రోషన్.. ఎవరు బెస్ట్ డాన్? హాలీవుడ్ టెక్నీషియన్ హన్స్ జిమ్మర్, ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ విషయంలో తెలుగు ఆడియన్స్ చాలా అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. కారణం తెలుగు నటీనటులకు, స్టార్లకు, క్యారెక్టర్ ఆర్టిస్టలకు ఈ సినిమాలో చోటు దక్కలేదు. రన్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా, విజయ్ సేతుపతి విభీషణుడిగా నటిస్తున్నారని కాజల్ అగర్వాల్, శోభనలకు ప్రియారిటీ లేని పాత్రలిచ్చారని, సినిమా రెండు భాగాల్లోనూ హిందీ, తమిళ, కన్నడ స్టార్లకే ప్రాధాన్యత ఇచ్చి తెలుగు వారిని పక్కన పెట్టడమే తెలుగు ప్రేక్షకులకు నచ్చడం లేదట. పాన్ ఇండియా సినిమాల ప్రవాహం మొదలైన తరువాత అత్యధిక శాతం కలెక్షన్‌లు తెలుగు రాష్టాల నుంచే వస్తున్నాయి. ఇంత పెద్ద మార్కెట్‌ని మర్చిపోయి బాలీవుడ్ మేకర్స్ కేవలం తమిళ, కన్నడ యాక్టర్స్‌ని మాత్రమే రామాయణ కోసం తీసుకుని తెలుగు వాళ్లని ఎలా మర్చిపోయారనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఇది తెలుగు రాష్ట్రాల్లో -రామాయణ-పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని, వసూళ్ల పరంగా ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్. ఇదిలా ఉంటే అత్యంత ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి హాలీవుడ్ టెక్నిషయిన్‌లతో పాటు భారతీయ సాంకేతిక నిపుణుల సారథ్యంలో ఈ వెండితెర దృశ్య కావ్యాన్ని తెరకెక్కిస్తున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రిలీజ్‌కానున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ఈ ఏడాది నవంబర్ 7న దీపావళి సందర్భంగా భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. రెండవ భాగం 2027 దీపావళికి రానుంది.

## బెడ్డింగ్ టైమ్.. నైటీలో అందాలు ఆరబోస్తున్న శాన్వీ!

పాపులారిటీని సంపాదించుకోవడానికి సెలబ్రిటీలు ఇన్స్టాగ్రామ్ ను వేదికగా చేసుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే..కొంతమంది ప్రత్యేకంగా రెడీ అయ్యి ఫోటోషూట్ నిర్వహిస్తుంటే.. మరి కొంతమంది తమ అందంతో ఆకట్టుకునేందుకు గ్లామర్ వలకబోస్తే చాలు ప్రదేశంతో పనిలేదు అని నిరూపిస్తున్నారు. ఇటీవల ఒక హీరోయిన్ ఏకంగా బాత్రూం నుండి కొన్ని ఫోటోలు షేర్ చేస్తే.. ఇప్పుడు మరో హీరోయిన్ ఏకంగా బెడ్ నుండి ఫోటోలు పంచుకోవడం వైరల్ గా మారింది. అందులోనూ నైటీ ధరించి మరీ అందాలు ఆరబోయడంతో ఇది చూసిన నెటిజన్స్ ఇదో ట్రెండీ ఫోటో షూట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఆమె ఎవరో కాదు అందాల తార శాన్వీ శ్రీ వాస్తవ. 1992 డిసెంబర్ 8న ఉత్తరప్రదేశ్ వారణాసిలో జన్మించిన శాన్వి అసలు పేరు శాంభవి శ్రీ వాత్సవ. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత తన పేరును మార్చుకుంది. ఈమెకు ఒక అన్నయ్య, అక్క కూడా ఉన్నారు. అక్క విదిషా శ్రీ వాత్సవ. ఈమె కూడా ఒక నటే . శాన్వి ముంబైలోని ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన ఈమె.. ముంబైలో ఎంబీఏ పూర్తి చేసింది. 2012లో సాయికుమార్ వారసుడు ఆది సాయికుమార్ హీరోగా నటించిన లవ్లీ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది.



మొదటి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె తన రెండవ తెలుగు చిత్రం అడ్డా సినిమాలో ఒక ఫ్యాషన్ డిజైనింగ్ స్టూడెంట్ గా కనిపించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక తర్వాత హారర్ కామెడీ బ్యాక్ గ్రౌండ్ లో వచ్చిన చంద్రలేఖ సినిమాతో కన్నడలో అరంగేట్రం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇక తర్వాత తెలుగులో రౌడీ , ప్యార్ మే పడిపోయానే వంటి చిత్రాలలో నటించింది. ఆ తర్వాత కన్నడ ,మలయాళం, మరాఠీ చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇప్పుడు సడన్గా సోషల్ మీడియాలో దర్శనమిచ్చి అభిమానులను ఆకట్టుకుంది. ఇట్స్ బెడ్డింగ్ టైం అంటూ బెడ్ మీద నుంచే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. దుప్పటిని హత్తుకొని శాన్వి షేర్ చేసిన ఫోటోలకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఇదో ట్రెండీ ఫోటోషూట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే శాన్వి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. అమ్మడిలో ఏ మాత్రం మార్పు రాలేదు. మళ్లీ హీరోయిన్గా అవకాశాలు అందుకోవాలి అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం కన్నడ, మరాఠీ భాషలలో ఫోకస్ పెట్టిన ఈమె త్వరలోనే తెలుగులో మంచి అవకాశం అందుకొని రీఎంట్రీ ఇవ్వాలని కూడా అభిమానులు కోరుకుంటున్నారు. మరి ఫ్యాన్స్ కోరిక మేరకు శాన్వీ పాత్రకు తగ్గట్టుగా బలమైన క్యారెక్టర్ ఎవరు ఇస్తారో చూడాలి.

## మిల్క్ బ్యూటీ వివాదం ముగిసిపోయిందా?

సినీ స్టార్లు, సెలబ్రిటీలు సినిమాల్లో నటిస్తూనే సైడ్ బిజినెస్ కూడా చేస్తుండటం తెలిసిందే. మూవీస్ పరంగా కోట్లల్లో పారితోషికాలు తీసుకుంటున్న స్టార్స్ దానికి మించి కమర్షియల్ యాడ్‌లకు దక్కించుకుంటున్నారు. ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ తద్వారా ఆయా కంపనీల సేల్స్ తమ క్రేజ్‌తో పెంచేస్తున్నారు. టాలీవుడ్ టు బాలీవుడ్ వరకు స్టార్ హీరోలు, హీరోయిన్‌లు, ప్రకాష్ రాజ్, సోనూసూద్ లాంటి క్యారెక్టర్ ఆర్టిస్టలు కూడా బ్రాండ్‌లలో దూసుకుపోతున్నారు. క్రేజీ బ్రాండ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా పని చేస్తున్నారు. తెలుగులో రామ్‌చరణ్ నుంచి నాని వరకు పూజా హెగ్డే నుంచి అనుపమ పరమేశ్వరన్ వరకు ఇప్పటికే వివిధ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో కొంత మంది వివాదాలని ఎదుర్కొంటుంటే మరి కొంత మంది మాత్రం వివాదాలకు దూరంగా ఉంటూ తమ పని తాము చేసుకుపోతున్నారు. ఇదిలా ఉంటే మిల్క్ బ్యూటీ తమన్నా కూడా ఈ



జాబితాలో చేరింది. జపనీస్ కాస్మెటిక్స్ నుంచి ఫాంటా వరకు పదికి పైనే ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తగా వ్యవహరిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఖాతాలోకి మరో ప్రతిష్టాత్మకమైన బ్రాండ్ వచ్చి చేరింది. అదే -మైసూర్ సాండల్ సోప్-. గత కొన్ని దశాబ్దాలుగా ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటిగా పాపులారిటీని, ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకుని ఇప్పటికీ అదే క్రేజ్‌ని సొంతం చేసుకుని రికార్డు స్థాయిలో సేల్స్ జరుగుతున్న -మైసూర్ సాండల్ సోప్-కు మిల్క్ బ్యూటీ తమన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా ఖరారైంది. కర్ణాటక ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే -మైసూర్ సాండల్ సోప్- ఉత్పత్తిని ప్రభుత్వమే కొన్ని దశాబ్దాలుగా చూసుకుంటోంది. అలాంటి ఈ ప్రోడక్ట్‌కు తమన్నా అయితే బాగుంటుందని కర్ణాటక ప్రభుత్వం తనని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. దీనిపై గత కొంత కాలంగా కర్ణాటకలో నిరసనలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమ ప్రాంతానికి చెందని వ్యక్తిని ఎలా బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తారని, ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పలువురు ప్రభుత్వానికి సూచించారు. అయినా సరే ప్రభుత్వం ఎనక్కి తగ్గలేదు.

తమన్నానే బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ తాజాగా ఆమెతో కాంట్రాక్ట్‌ని కుదుర్చుకోవడం విశేషం. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌ల లో నటిస్తూ బిజీగా ఉంది. షాహీద్ కాపూర్ -ఓ రోమియో-తో పాటు మరియా ఐపీఎస్, వి శాంతారామ్ బయోపిక్, సిద్దార్థ్ మల్హోత్రా -వీవాన్-, రేంజర్ సినిమాల్లో నటిస్తోంది. ఇందులో షాహీద్ కపూర్ హీరోగా విశాల్ భరద్వాజ్ రూపొందిస్తున్న రొమాంటిక్ యాక్షన్ డ్రామా -ఓ రోమియో-లో ఎలాంటి పారితోషికం తీసుకోకుండా తమన్నా నటించిన విషయం తెలిసిందే.

PRINTED, PUBLISHED AND OWNED BY MOHAMMED IMRAN, PRINTED AT RIMSHA PRINTERS & WEB OFFSET PRINTING PRESS, Alugunur (V), Timmapur(M),DIST. KARIMNAGAR. TELANGANA.
PUBLISHED FROM H.NO. 10-2-324/B, VIDHYANAGAR, KARIMNAGAR - 505001. EDITOR : MOHAMMED IMRAN, RNI. NO. TELTEL/2006/16536